ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారము, నవంబరు 13, 2007

12 వ శా. స. XII స. వాల్యూం -- IX నంబరు --5

శక సంవత్సరము - 1929, కార్తీకం - 22

## TUESDAY, THE 13th NOVEMBER, 2007

## 12 L.A. XII S. VOL-- IX No. - 5

22 - Kartik, 1929 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి.రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె. బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పన్నెండవ సమావేశము : ఐదవ రోజు)
మంగళవారము, నవంబరు **13, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము (వాయిదా తీర్మానముల గురించి)
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము –1)
3. సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు
4. సభా కార్యక్రమము (వాయిదా తీర్మానముల గురించి)
5. లఘు చర్చ

   వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర గురిం చి (కొనసాగింపు)
6. ప్రకటన

   (14.11.07 తేదీ నాడు పరిశీలనలోనికి తీసుకునే బిల్స్ గురించి)
7. లఘు చర్చ

   వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర గురిం చి (కొనసాగింపు)
8. హోం శాఖా మాత్యుల వివరణ

   ఆంధ్రజ్యోతి మరియు ఆంధ్రభూమి పత్రికా విలేరుల అరెస్టు గురించి

**&&&&&&&&&&&**

## సభా కార్యక్రమము
## (వాయిదా తీర్మానములను గురించి)

MR.SPEAKER : 1) Adjournment Motion given notice of by Sri Errabelli Dayakar Rao Garu and others regarding failure of the Government in providing financial assistance to the gulf returnees leading to suicides.

...is disallowed.

2)Adjournment motion given notice of by Dr.G.Vijaya Rama Rao garu and others regarding the inclusion of backward primitive tribes of valmiki boyas in Telangana region in scheduled tribes list on par with the Andhra Region

...is disallowed

3)Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah garu and others regarding the illegal arrests of press reporters in Kurnool district and to protect the freedom of press

... is disallowed.

4) Adjournment motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding illegal attacks and arrests of press reporters of Andhra Bhoomi and Andhra Jyothi in Kodumuru, Kurnool District

...is disallowed

5) Adjournment motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding unauthorised illegal constructions on notified wakf land of IAshoorkhana ali saadh, Mamidipalli village, Saroornagar Mandal,Ranga Reddt district

...is disallowed.

6) Adjournment motion given notice of by Sri G.Kishan Reddy garu regarding various problems being faced by gulf returnees belonging to Telangana Region

...is disallowed

7) Adjournment motion given notice of by Sri Komireddi Ramlu garu regarding conversion of Metpalli as Revenue Division and to sanction Government Degree College

.. is disallowed

As far as the Gulf returnees are concerned, you may kindly use other options and come back to this House.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు మరియు తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించారు )

SRI AKBARUDDIN OWAISI (Chandrayangutta): All wakf properties.

మిస్టర్ స్పీకర్ః పత్రికా విలేకరుల ఇష్యూపై నిన్ననే మినిస్టర్ గారు ఈ రోజు స్టేట్మెంట్ చేస్తామన్నారు.They will make a statement on that.

డా. జి.విజయరామారావు(ఘనాపూర్)ః సార్, తెలంగాణాలోని వాల్మీకి, బోయ కులస్తులను కూడా ఆంధ్రాలో మాదిరిగానే ఎస్టీలుగా పరిగణించాలి…

మిస్టర్ స్పీకర్ః వాళ్లను ఎస్టీలలో ఇన్క్లూడ్ చేసే విషయమై You can give a notice . Mr. Owaisi , I have already spoken with the Revenue Minister .He is on his way. He will be in touch with you and a meeting will be fixed shortly.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్)ః సార్, పత్రికా విలేకరుల హక్కులను హరిస్తున్నారు......

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి)ః పత్రికా విలేకరుల మీద జరిగే దౌర్జన్యాలను అరికట్టాలి సార్.....

మిస్టర్ స్పీకర్ః నర్సింహయ్య గారూ, వెంకట రెడ్డి గారూ, పత్రికా విలేకరుల ఇష్యూపైన మినిస్టర్ గారు ఈ రోజు స్టేట్మెంట్ చేస్తారు.

డా. జి.విజయరామారావుః కోస్తాంధ్రలో మాదిరిగానే తెలంగాణాలోని వాల్మీకి, బోయలను ఎస్టీలలో చేర్చాలి......

మిస్టర్ స్పీకర్ః విజయరామారావు గారూ,Under different rule and under different provision దానికి వేరే నోటీసు ఇవ్వండి. I will find a way out. Please sit down.

డా.జి.విజయరామారావుః సార్, దాని మీద ప్రభుత్వం ఇప్పటికైనా రెస్పాండ్ కావాలి......

మిస్టర్ స్పీకర్ః ప్రభుత్వం రెస్పాండ్కావాలంటే నాకు సరియైన పద్ధతిలో నోటీసు ఇస్తే రెస్పాండ్ అవుతారు. I have already spoken with the Revenue Minister . He will be coming around 11.00 a.m. He will discuss with you and your party people.

MR. AKBARUDDIN OWAISI: Gachibowli also.

MR.SPEAKER On both the matters you can talk with him and sort it out.

డా. జి.విజయరామారావుః సార్, ఎన్నో అంశాలు డిఫరెంట్ రూల్ కింద నోటీసులిచ్చినా సభ దృష్టికి రాకుండా దాట వేస్తున్నవి చాలా వున్నాయి.

మిస్టర్ స్పీకర్ః నేను మీకు మార్గం చూపించాను. సభలో ఏమీ రావటం లేదని ఈ విధంగా అల్లరి చేస్తే ఏమీ రావు. Solution can be found for that. You meet me in my chambers. టీ బ్రేక్లో నన్ను కలవండి. We can find out a way . Let us continue with the agenda.

(Interruptions)

శ్రీ ఇ.దయాకర్ రావు(వర్ధన్నపేట) ః సార్ గల్ఫ్ బాధితులకు సంబంధించిన ఇష్యూ మీ నియోజకవర్గానికి సంబంధించినదే.....

మిస్టర్స్పీకర్ః నా కాన్స్టిట్యుయన్సీ ఒక్కటే కాదు మొత్తం రాష్ట్రానికి సంబంధించిన ఇష్యూ. దానిపై ఒక పరిష్కారం చేద్దాం. Government is willing and you are also willing.

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)ః సార్ పత్రికా విలేకరుల మీద దాడులు జరుగుతున్నాయి ……..

మిస్టర్ స్పీకర్ః సభ ప్రారంభమైనప్పుడు ప్రతి రోజూ 15 నిమిషాలు అల్లరి వుండాలని ఏమీ నియమం లేదు కదా! నేను ప్రతి రోజూ ఉదయం ఎనిమి నుండి ఎనిమిదిన్నర వరకు నా ఛేంబర్‌లోనే వుంటాను. ఆ టైంలో మీరు నా దగ్గరకొచ్చి మాట్లాడితే ఈ అల్లరి లేకుండా సమస్యలు పరిష్కారవుతాయి. దయచేసి అందరూ కూర్చోండి. I will take up the Question Hour. Please sit down.

Question No. 41 ( 8561 ) is postponed at the request of the Minister.

ఉ. 8.40

మిస్టర్ స్పీకర్ ః ఒక సొల్యూషన్ కనుక్కొన్న తర్వాత కూడా ఈ విధంగా insist చేయడం ఎందుకు? మార్గం లేకుంటే insist చేసినా ఫర్వాలేదు. మీరు, వాళ్లు సిద్ధంగా వున్నపుడు ఏ పద్ధతిలో టేకప్ చేయాలో నేను చెబుతాను, they are ready, you are ready, I will fix up the time..

DR. G. VIJAYARAMARAO : Let the government react first Sir.

MR. SPEAKER... This is not good. If you don't want to run the House, it is fine..మీరు ఇక్కడ ఈ విధంగా చేస్తూ, బయటకు పోయి సభ నడవడం లేదని చెబితే ఏవిధంగా నడుస్తుంది? this is.totally unfair....మీరు ఒకసారి నా ఛేంబర్‌కు వచ్చి కలవండి, మీకు మార్గం చెబుతానన్నాను కదా .

(ఈ దశలో టిఆర్‌యస్ పార్టీ సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ పోడియం వద్దకు వచ్చారు. )

మిస్టర్ స్పీకర్ ః I have already told you. ప్రభుత్వంతో కూడా చెప్పాను. ఒక మార్గం చెబుతా నని చెప్పాను కదా . even the. Government will react when there is a proper way..ఈ సబ్జెక్టు మీద ఏవిధంగా హౌస్‌లో రియాక్ట్ కావాలన్నది దానికి ఒక పద్ధతి ఉంటుంది. You meet..me in my Chambers, we will find a solution. మీరు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చదివి వినిపించాను. ..

(Interrutions)

You have raised the matter. Whether you want discussion on the issue or whether you want a statement or a short discussion . All these matters will be discussed when you meet me in the Chambers.

డాక్టర్ జి. విజయరామారావు ః సీరియస్ ఇష్యూల పట్ల అనేకసార్లు ప్రభుత్వం స్పందించింది సార్.

మిస్టర్ స్పీకర్ ః ఈ వాల్మీకి బోయలనే వారు ఒక ప్రాంతంలో యస్‌టి లుగా పరిగణించబడ్డారు, మరొక ప్రాంతంలో అలా జరగలేదు. ఈ వ్యత్యాసాన్ని దూరం చేయడానికి వచ్చి నా ఛేంబర్‌లో కలవమని మీకు ఆల్ రెడీ చెప్పాను . we will.sort out ప్రభుత్వాన్ని కూడా పిలుస్తాను . మీరు, వాళ్లు కూర్చుని చర్చిస్తే చర్చించండి. లేకుంటే మీ ఇష్టం . I will find.out a way. మీరు వినడానికి సిద్ధంగా వుంటే నేను ఏదైనా పరిష్కారం చేయవచ్చు . మీరు చెప్పేది చెప్పండి, మేము చేసేది చేస్తామంటే దానికి పరిష్కార మార్గాలుండవు . You are not serious...

శ్రీ ఇ. దయాకర్‌రావు ః సార్, గ్యాలరీలో విలేకరులు లేరు, విలేకరులు లేకుండా సభ నడుపుకోవడం భావ్యం కాదు.

మిస్టర్ స్పీకర్ ః మీరు ఇచ్చిన అన్ని వాయిదా తీర్మానాలకు సొల్యూషన్ చెప్పాను. ఒకవేళ అక్కడ పరిష్కారం కాకపోతే హౌసుకు రండి. వెంటనే మీ లీడర్‌ను తీసుకుని నా ఛేంబర్‌కు రండి, మినిష్టర్‌గారు కూడా వస్తారు, if you are not .happy you come back to the House.

.......

శ్రీ నోముల నర్సింహయ్య ః ప్రెస్ గ్యాలరీలో విలేకరులు లేరు సార్ .

మిస్టర్ స్పీకర్ ః ప్రెస్ గ్యాలరీ ఖాళీగా ఉందనే విషయాన్ని నేను గ్రహించాను. గవర్నమెంటు తరఫున స్టేటుమెంటు చేయిస్తున్నాను. అదే విధంగా నా తరఫున టీ బ్రేక్‌లో మీడియా అడ్వయిజరీ కమిటీ మీటింగును ఏర్పాటు చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య ః అవినీతి అధికారులను బయటపెడితే కేసుల పెడతారా సార్?

మిస్టర్ స్పీకర్ ః ప్రెస్ వాళ్లు ఇక్కడకు రాలేదంటే .... యస్, వారి ఆవేదన, నిరసన తెలుపుతున్నారు. Yesterday, the matter has been very clearly mentioned in the House. The Minister said. that he is having a meeting at 5.00 pm.ఆ మీటింగు అయిపోయిన తర్వాత మీటింగులో ఏమైందో స్టేటుమెంటు ఇస్తామని చెప్పారు. అదే విధంగా టీ బ్రేక్‌లో మీడియా అడ్వయిజరీ కమిటీ మీటింగును ఏర్పాటు చేస్తున్నాను.

డాక్టర్ జి. విజయరామారావు ః పత్రికలు లేకుండా సభను నడుపుకోవడం ఎంతవరకు సబబు సార్? విలేకరులు లేకుండా, పత్రికలు లేకుండా సభ నడుపుకోవడంలో ఆంతర్యమేమిటి?

శ్రీ చాడ వెంకటరెడ్డి ః అవినీతిని ఎండగడితే అరెస్టులు చేయిస్తారా సార్?

మిస్టర్ స్పీకర్ ః నర్సింహయ్యగారూ, వెంకటరెడ్డిగారూ, ఈ అంశంపై నన్ను ఉదయం 8.00 – 8.30 గంటల మధ్య కలవవచ్చు కదా. నిన్న కూడా చెప్పాను కదా మీకు . ఈ హౌస్‌లో ఎజెండా కంప్లీట్ కావాలంటే, మీకు ఇబ్బందులు ఏవైనా వుంటే నన్ను ఉదయం 8.00 – 8.30 గంటల మధ్య కలవమని చెప్పాను కదా . ప్రతి ఒక్కటీ ఈ హౌస్‌లో రెయిజ్ చేస్తామంటే ఎలా? Solution. can be found without wasting the time. Government will make a statement. I have also called .the Media Advisory Committee from my side. Hon'ble Minister for Legislative Affairs will make a statement on this...

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, జర్నలిస్టులపై కర్నూలు జిల్లాలో జరిగిన సంఘటన పట్ల ఎవ్వరూ కూడా సంతోషపడడం గానీ, బాగానే ఉందని గానీ అనుకోవడం లేదు. అందరికీ ఒకటే కన్‌సర్న్ వుంది.

(అంతరాయం)

ప్రభుత్వానివి crocodile tears అవునో కాదో గానీ మీకు ఏవో tears మీకు చాలా ఎక్కువగా వున్నాయి. మీరు మాట్లాడుతున్నది రాయడానికి వారు లేరు. అధ్యక్షా, ఈ అంశంపై గవర్నమెంటు కొంత చర్చ చేస్తోంది. తమరు కూడా ఒక మీటింగు పిలుస్తామన్నారు. గవర్నమెంటు వైపు నుంచి ఒక స్టేటుమెంటు ఇస్తారు, క్వశ్చన్ అవకర్ కాకుండానే వచ్చీ రాగానే స్టేటుమెంటు చేయడం పద్ధతి కాదు. తమరి పర్మిషన్‌తో స్టేటుమెంటు చేస్తారు.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): ఇప్పటికే పది స్టేటుమెంట్లన్నారు, ఒక్కటి కూడా ఇవ్వ లేదు ఇప్పటివరకు. ఎన్ని అబద్ధాలు మాట్లాడారు సార్ వీళ్లు .

శ్రీ కె.రోశయ్య : ఏమి జరిగిందన్నది ఆ స్టేటుమెంటులో చెబుతారు, హౌస్‌లో చదివి వినిపిస్తారు.

మిస్టర్ స్పీకర్ : కిషన్‌రెడ్డిగారూ, గఫూర్ గారూ, గవర్నమెంట్ స్టేటుమెంటు చేస్తామన్నారు, స్టేటు మెంటు చేయడమే గాకుండా నేను కూడా మీడియా అడ్వయిజరీ కమిటీ మీటింగు ఏర్పాటు చేయిస్తానని చెప్పాను. let the House continue. Question Hour పూర్తి కాగానే government will come and make a statement క్వశ్చన్ అవర్‌ను పక్కన బెట్టి ఎప్పుడు కూడా స్టేటుమెంటు చేయరు. మీరు అడిగిన దానికి వాళ్లు అంగీకరించారు. నిన్ననే ఆ విషయం చెప్పారు, ఈరోజు స్టేటుమెంటు చేస్తామన్నారు. ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది విన్న తర్వాత మీ రియాక్షన్ చెప్పండి.

శ్రీ చాడ వెంకటరెడ్డి : ప్రెస్ లేకుండా సభలో ప్రశ్నోత్తరాలు జరుపుకోవడం సమంజసం కాదు.

SRI NAGAM JANARDHANA REDDY(Nagarkurnool) ; This is a black day. for the Assembly.

మిస్టర్ స్పీకర్ : లేట్ రియాక్షన్ ఎందుకండీ ? వాయిదా తీర్మానాల మీద పది నిముషాలు సభ నడిచింది కదా, మిగతాది ఎందుకు కంటిన్యూ కాకూడదు? మీరంతా పది నిముషాల పాటు వాయిదా తీర్మానాల మీద సభను నడిపించారు కదా .

ఉ. 8.50

మిగతాది ఎందుకు కంటిన్యూ కావద్దు? అడ్జర్న్‌మెంట్ మోషన్ నడిపించారు కదా. అది బ్లాక్ డే కాదా? You should have understood. I am sorry.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

నాకు ఇష్టం ఉంటే నడవాలి లేకపోతే లేదంటే ఎలా? We will sort it out.

The House is adjourned for twenty minutes.

(The House adjourned at 8.51 a.m. for twenty minutes)

(The House was re-assembled at 09.55 AM with the Hon'ble Speaker in the Chair)

డా.యస్. జనార్ధన రెడ్డి ః సార్, నమస్కారం. ఇట్లా అయితే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ ః అవునండీ, హౌస్ అడ్జర్న్ కాకముందు ఈ క్వొశ్చన్ అవర్ వద్దు, ఆ ఇస్యూ సెటిల్ కావాలని మీరు అన్నారు. I went inside and had a meeting with the Government. Government wants to make a statement. స్టేట్‌మెంట్ అయినాక మీరు చెప్పండి.

శ్రీ నోముల నర్సింహయ్య ః నోడల్ ఏజెన్సీ స్టేట్‌మెంట్ అట్లాగే వుంది, క్వొశ్చన్ అవర్ పోయింది సార్.

MR. SPEAKER: On Nodal Agency Government is making a statement.

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు (అనుబంధము –1)

Except the postponed questions, the rest of the questions are deemed to have been answered. All the papers are deemed to have been placed on the Table of the House.

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

1. A copy of the 32nd Annual Report of Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 2004-2005 in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

2. A copy of the 23rd Annual Report of the Andhra Pradesh State Housing Corporation Limited for the year 2001-2002 in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః మీరు దయచేసి వినండి. I have already announced saying that except the postponed questions, the rest of the questions are deemed to have been answered. నేను మాట్లాడే సమయంలో దయచేసి మీరు వినండి. నేను ఏమి చెబుతున్నాను ఇప్పుడు. ఎవరెవరు అయితే పోస్ట్‌పోన్‌మెంట్ అడిగారో, ఆ క్వొశ్చన్ పోస్ట్‌పోన్ అయింది. మిగతా క్వొశ్చన్స్ deemed to have been answered - అని స్పష్టంగా చెప్పాను. దయచేసి మీరు వినండి.

( అంతరాయం )

ఉ. 10.00

## సభా కార్యక్రమము
## (వాయిదా తీర్మానములను గురించి)

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్య గారు ఇప్పుడు రెండు ఇష్యూస్ ఉన్నాయి.

(అంతరాయం)

మీరు వినండి. Please sit down. ........ ఒకటి, నోడల్ ఏజెన్సీ పైన రెండవది, ప్రెస్ విషయం పైన మొత్తం రెండు స్టేట్‌మెంట్స్ ఉంటాయి. Please sit down.

(అంతరాయం)

శ్రీ చాడా వెంకట్‌రెడ్డి: స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత షార్ట్ డిస్కషన్ స్టార్ట్ చెయ్యండి.

MR. SPEAKER: I will call the .... ఈరోజే స్టేట్‌మెంట్ ఉంటుంది. Please sit down ......

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య: మేము ఎందుకు సార్ ఇక్కడ?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: నోముల నర్సింహయ్య గారు, దేవేందర్ గౌడ్ గారు మీరు వినాలి. After the meeting..... ఆ మ్యాటర్ రిజాల్వ్ అయిన తరువాత .. I made it very clear that the matter will be reported to the House. ఈ ఇష్యూ ప్రెస్‌కి సంబంధించినది. ప్రభుత్వం వారిని పిలిపించి ఆ మ్యాటర్ రిజాల్వ్ చేసాను.

(అంతరాయం)

గఫూర్ గారు, when the matter came up in the House, దానికి నేను చెప్పాను స్టేట్‌మెంట్ చేస్తారని. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ పై ప్రభుత్వం స్టేట్‌మెంట్ చేస్తారని చెప్పాను. మీరు కూర్చున్నారు. తరువాత ప్రెస్ వారు లేరు, సభ ఎట్లా జరుగుతుంది, క్వశ్చన్ అవర్ వాయిదా వెయ్యాలని అన్నారు. That demand came, then the House was adjourned, the Press people were called and the Government was also called and the issue was resolved. అక్కడ జరిగిన విషయం పై స్టేట్‌మెంట్ రూపంలో ఈరోజు హౌస్‌లోకి వస్తుంది. స్టేట్‌మెంట్ చేస్తున్నారని చెప్పాను. ఇప్పుడు కొన్ని ఫ్రెష్ డిమాండ్స్ వచ్చాయి. అవన్నీ ఇన్‌కార్పొరేట్ చేసి చెయ్యాలి కదా, ఒక గంట సమయం పడుతుంది. ఆ స్టేట్‌మెంట్ ప్రిపేర్ చెయ్యడానికి ఒక గంట సమయం అయినా ప్రభుత్వానికి ఇవ్వాలి కదా! I am assuring that the statement will be made today.

(అంతరాయం)

విజయరామారావు గారు! ...........

(అంతరాయం)

Now, we will go for short discussion.

(అంతరాయం)

విజయరామారావు గారు! ఈరోజే నేను డిప్యూటి స్పీకర్ గారిని ఇక్కడ కూర్చోపెట్టి నేను మాట్లాడతాను. O.K. Now, please sit down.

(అంతరాయం)

ప్రతిఒక్కరూ లేచి ఎవరికి తోచింది వారు మాట్లాడితే నేను సమాధానం ఇవ్వలేను. You come in the right way. పది నిమిషాలకొకసారి ఆలోచించి మొన్న ఇది జరిగింది, నిన్న ఇది జరిగింది అది ఏమయ్యిందంటే దానికి సమాధానం లేదు.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం) సార్, SNQs ఏమయ్యాయి?

Mr. SPEAKER: SNQS stand postponed.

## లఘుచర్చ
## వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరపై (కొనసాగింపు)

రామకృష్ణారెడ్డి గారు పదినిమిషాలలో మీరు పూర్తి చెయ్యండి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల): సార్, సభాసమయం వారు వృధా చేస్తే మాకు పనిష్మెంట్ ఇవ్వడం ఏమిటి? నాకు ముప్పై నిమిషాలు ఇవ్వండి.

Mr. SPEAKER: You please continue.

(INTERRUPTIONS)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: సార్ ,

MR. SPEAKER: You please address the Chair. మీ చేతులు, మీ చెవులు, మీ చూపులు అన్ని నా వైపే చూసి చెప్పండి. నన్ను అడ్రెస్ చెయ్యండి. ఎవరు ఎటు చూసినా మీరు కేవలం నన్నే చూడండి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అంటే అప్పుడు ఇదంతా చీకటై మీరు మాత్రమే నాకు కనిపించాలి.

సార్, సూర్యుడు ఉదయించేది ఏ దిక్కు అంటే చెప్పేవాళ్లు ఉండొచ్చు, ఉండకపోవచ్చు. అలాగే, నిండు చంద్రుడు ఎప్పుడు కనిపిస్తాడు అంటే చెప్పేవాళ్లు ఉండొచ్చు, ఉండకపోవచ్చు. కాని, వ్యవసాయం దండగ అని చెప్పింది ఎవరంటే తొమ్మిది కోట్ల ఆంధ్రులు బాబు అని చెబుతారు సార్.

(INTERRUPTIONS)

MR. SPEAKER: On MSP Please. రామకృష్ణారెడ్డి గారు మీకు వ్యవసాయం పై బాగా అవగాహన ఉంది. కేవలం ఒక పంట గురించి కాక అనేక పంటలకు ఏ విధంగా గిట్టుబాటుధర బాగుంటుందనే దాని పైన చెప్పండి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: సార్, ఇది డిబేట్.

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి: టోల్ గేట్స్ గురించి మాట్లాడుతున్నాం సార్.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: ఆయనకి ఏం వచ్చింది సార్?

MR. SPEAKER: Only on the MSP please.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఇ. దయాకర్‌రావుచే అంతరాయం)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: ఎర్రబెల్లీ! నీకు అంత సీన్ లేదమ్మా!

MR. SPEAKER: Only on the MSP please.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి : అధ్యక్షా, నేను హైస్కూల్‌లో చదివేటప్పుడు ఒక పాఠం కంటిన్యూగా వచ్చేది. i.e., Non-living things and living things. అది ఏమిటంటే, నాకు ఇప్పుడు గుర్తుకువస్తుంది. బాబు తొమ్మిదేళ్ల పాలనలో ....

(INTERRUPTIONS)

బాబు తొమ్మిదేళ్ల పాలనలో రిజర్వాయర్లు, కాలువలు ఎండిపోయాయి. వరి మాగాణిలో మెట్ట పైర్లు వేస్తే ఒక్క పంటకు కూడా దిగుబడి సరిగ్గా రాలేదు. ఇట్లా అన్నీ బీటలుబారి, మొక్కలన్నీ ఎండిపోతే అప్పుడు నాన్ లివింగ్ థింగ్స్‌ని నేను చూసాను. మా రాజశేఖర రెడ్డి గారు April,14, 2004 న ప్రమాణస్వీకారం చేసిన తరువాత మా కోయిలకుంట్ల నియోజకవర్గమే సార్. మీకు ఫోటోలు పంపిస్తాను. ఒక పూట టిఫెన్ చెయ్యకపోయినా, ఒక పూట భోజనం చెయ్యకపోయినా ఈ ఫోటోలు చూస్తే ఆకలి తీరుతుంది సార్. ఇది, This is living thing. మా రాజశేఖర రెడ్డి గారి పాలన, రైతు బాంధవుడి పాలన, ఒక అభినవ కాటన్ దొర ........ఇది living things.

(INTERRUPTIONS)

వారు ఎట్లా అంటే అట్లా మాట్లాడొచ్చు. మేము మాట్లాడకూడదా?

MR. SPEAKER: You will have the final word.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు(కుప్పం) : అధ్యక్షా, ఇక్కడ ముఖ్యమంత్రి గారు అందరూ ఉన్నారు. ఇది నా రిపోర్ట్ కాదు. Statistical Abstract of Andhra Pradesh 2007. ఏదో కావాలని చెప్పి ఈరోజే పెట్టారు హౌస్‌లో.

ఇక్కడ ముఖ్యమంత్రి గారు, మిగిలిన వారందరూ ఉన్నారు. ఈ రిపోర్ట్ నాది కాదు. స్టాటిస్టికల్ ఆబ్‌స్ట్రాక్ట్ ఆంధ్రప్రదేశ్, 2007. కావాలని ఈరోజే పెట్టారు. ఇది 2000-01లో వరి ధాన్యం పంట 42,42, 726 హెక్టార్లు అధ్యక్షా. టోటల్ ప్రొడక్షన్ వచ్చి 12,45,514 హెక్టార్లు. అంటే మరల ఒకసారి ప్రజల దగ్గరకు వెళ్లాలి. 2000-01 గవర్నమెంట్ రికార్డ్స్ ప్రకారం 42,42,726 హెక్టార్లలో వరి వేశారు. అదే మాదిరిగా ఈరోజు చూస్తే ఒకటి గుర్తు పెట్టుకోవాలి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: వారు పార్టీ తరపున చెబుతున్నారు. ఫైనల్ రిప్లై ప్రభుత్వం తరపున వస్తుంది. గవర్నమెంట్ తరపున రిప్లై ఇచ్చిన తరువాత let there be only one clarification.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అసెంబ్లీ లో సభ్యత ఉండాలి. నిన్న మాట్లాడిన కాంగ్రెస్ సభ్యులు గాని, ఇక్కడున్న వారు గాని, మద్దతు ధర గురించి మాట్లాడుతుంటే, తెలుగుదేశం పార్టీని, పర్సనల్‌గా నన్ను క్రిటిసైజ్ చేయడానికి ఉపయోగించుకున్నారు. కాని నేను ఎవ్వరినీ క్రిటిసైజ్ చెయ్యడం లేదు. నేను ఈ సభ ద్వారా ప్రజలకు వాస్తవాలను చెబుతున్నాను. మంత్రులు గాని, ముఖ్యమంత్రి గారు కాని సమాధానం చెప్పేటప్పుడు దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. 2000-02లో ...

(INTERRUPTIONS FROM TREASURY BENCHES)

ఏమిటండి ? వాళ్లకు ఎందుకు అంత కంపరం? నేను ఎవ్వరిని తిట్టాను?

మిస్టర్ స్పీకర్: రిప్లై వచ్చిన తరువాత మాట్లాడండి. Please wait for the Government's reply. He is speaking from his party. However, the final reply will come from the Government side. The figure given by the Government will become official. కాంట్రడిక్షన్ ఉంటే డెఫినెట్‌గా you can raise it. ఇప్పుడు నేను చెప్పేది ఏమిటంటే, జనార్ధన్‌రెడ్డి గారు మీరు వినండి. మీరు ఒక్క నిమిషం ఆగండి. If there is any contradiction then you can definitely seek clarification. Please wait for the Government's reply.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను ఈరోజు కోట్ చేసిన ఫిగర్స్ వారు ఇచ్చినవే. నేను ఎవ్వరినీ కామెంట్ చెయ్యడం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2003-04లో అప్పుడు కూడా మీరే ఉన్నారు. అప్పుడు యాభై శాతం మాది ఉంటుంది. 2004-05లో 30,86,202 హెక్టార్లలో వరి వేశారు. నేను ఒకటే చెబుతున్నాను. ఈరోజు ఈ ముఖ్యమంత్రి గారు నవ్వుతున్నారు. 30 వేల కోట్ల రూపాయలు ఇప్పటికే జలయజ్ఞం పై ఖర్చు పెట్టారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోయింది. అది చెప్పకుండా ఈరోజు ఏదో వక్రీకరించి చెబుతున్నారు. నేను ఫిగర్స్ చెబుతున్నాను. ఒక్క నిమిషం సమయం ఇస్తే నేను చెబుతాను. Otherwise, నేను ఏమి మాట్లాడను?

(INTERRUPTIONS)

MR. SPEAKER: My advice to the Leader of Opposition is to confine to specific clarification.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: స్పీకర్ గారు హౌస్‌ను కంట్రోల్ చెయ్యండి. మమ్మల్ని మాత్రం కంట్రోల్ చేస్తున్నారు. What is this? గౌరవం లేకుండా, బుద్ధి లేకుండా ముఖ్యమంత్రి గారు నవ్వుతున్నారు. 2000-01లో 42,42,726 హెక్టార్లలో వరి పంట వేస్తే 12,45,514 హెక్టార్ల రైస్ ప్రొడక్షన్ వచ్చింది. అదే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత హయ్యస్ట్ చూస్తే 2005-06లో 39,86,751 హెక్టార్లలో వరి పంట వేస్తే 11,73,624 యం.టి ల పంట వచ్చింది. నేను ఈ రోజున ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ఆరోజున హయ్యస్ట్ రికార్డ్ చూస్తే కేవలం 30 వేల కోట్ల రూపాయలు జలయజ్ఞం కోసం ఖర్చు చేశారు. అడిషనల్ ఆయకట్టు తెచ్చామని చెప్పిన మీరు కనీసం మీరు ఇచ్చిన ఫిగర్స్‌లో ఆయకట్టు లేదు. ఆహారధాన్యాల ఉత్పత్తి పెరగలేదు. జల యజ్ఞం ధన యజ్ఞంగా మారింది తప్ప మీరు ఒరగబెట్టింది ఏమి లేదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

డా. యన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా .. .. ..

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, I have got point of clarification from you. నిన్న ప్రధాన ప్రతి పక్షనాయకులు మాట్లాడారు. వారి తరువాత, ఒకరిద్దరు ఈ సమస్య పైన వారి వారి పార్టీల నుండి మాట్లాడారు.

(అంతరాయం)

ఈ సభలో ఈయన (డా. యన్. జనార్దన రెడ్డిని ఉద్దేశించి )ఉన్నంతవరకూ ఈ సభ సజావుగా సాగదండి.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు కంప్లీట్ చెయ్యండి.

శ్రీ కె. రోశయ్య : ఈ ర న్నింగ్ కామెంట్రీ ఏమిటి? సార్, నేను ఒకటే అడుగుతున్నాను. చంద్రబాబునాయుడు గారు ఇంకా మాట్లాడడానికి వారికి హక్కు ఉంది. నెక్స్ట్ లీడర్ అఫ్ ది హౌస్‌గా వారికి ప్రాధాన్యత ఉంటుంది. దానిని తక్కువ చెయ్యడం లేదు. రామకృష్ణారెడ్డి గారు తమ అనుమతితో ప్రారంభించిన తరువాత ఆయన ఏదైనా మిస్ కోట్ చేస్తే,, ఆయన చెప్పిన డాటా ప్రకారం ఏదైనా అసత్యం చెబితే మీరు ఇంటర్వీన్ అవ్వాలి. ఆయన ఆ మాటకు సంబంధం లేకుండా ఏదో ఒక పుస్తకం పట్టుకు వచ్చి, సార్ మై పాయింట్ అఫ్ క్లారిఫికేషన్ ఈజ్ ఒక గౌరవసభ్యుడు మాట్లాడే సమయంలో ఎవరైనా ఇంటర్వీన్ అవ్వొచ్చా? దీనిపై క్లారిఫికేషన్ ఇవ్వండి. లేకపోతే, ఆల్ టు గెదర్ లేదా కొత్త ప్రసంగం చెయ్యవచ్చా?

MR. SPEAKER: Legislative Affairs Minister గారు! I am setting the records straight. దీనిపై ఒక గౌరవసభ్యుడు మాట్లాడే సమయంలో .... షార్ట్ డిస్కషన్ చర్చలో ఆల్ పొలిటికల్ పార్టీస్ మీ మీ అభిప్రాయాలు తెలుపుతారు. దాని తరువాత గవర్నమెంట్ ఈ అంశం పై నిర్ణయం ఏమిటో, స్టాండ్ ఏమిటో వారు తెలుపుతారు. ఆ తర్వాత if you are not happy you will be given an opportunity and you can seek clarification. Now, certain facts have been placed before

the House. ఉదాహరణకు కాంగ్రెస్ పార్టీ కానివ్వండి, బి.జె.పి, టి.ఆర్.ఎస్ నుండి కానివ్వండి, ఏదైనా మాట్లాడే సమయంలో .... if there is any contradiction that will be subject to correction. But the question of dispute will come when the Government gives its figures. Further, if you have anything to substantiate then that would be proper way of doing it.
ఉ.10.20

If you are not happy or if you want to seek further clarification then opportunity will be given. Now that certain facts are being placed - ఉదాహరణకు కాంగ్రెస్ పార్టీ నుంచి కాని టి.డి.పి. నుంచి కాని, బి.జె.పి. నుంచి కాని టిఆర్ఎస్ నుంచి కాని ఏదైనా ఒక గౌరవ సభ్యులు మాట్లాడే సమయంలో ఆయన ఏదైనా చెప్పిన సమయంలో if there is any contradiction that is only subject to correction. But the question of dispute will come when the Government gives its figures. గవర్నమెంటు version వచ్చిన తరువాత దాని పైన if you want to substantiate anything else then that would be an appropriate way of doing it. దీనివల్ల ఏమౌతుంది చర్చ పూర్తి అయిపోతుంది. సభ్యుడు 10 వేల ఎకరాలు, 15 వేల ఎకరాలు 2 వేల ఎకరాలు ఇవి అన్ని కూడా మీ మీ ద్వారా సేకరించే సమాచారం ఇది. The final version will come from the Government. రూల్సు క్లియర్‌గా ఉన్నది. స్పీకర్‌గారు మాట్లాడే సమయంలో nobody is supposed to intervene. ఎందుకంటే నేను ఇంటర్‌వీన్ అయ్యేది హౌస్‌కి ఇబ్బంది లేకుండా నడవడానికి స్పీకర్ ఇంటర్‌వీన్ ఎప్పుడు అవుతాడు? When the House is not in order or when the Speaker feels that his intervention will bring the normalcy in the House then the Speaker will intervene. గౌరవ సభ్యులు మాట్లాడేప్పుడు ఇంకా ఏదన్నా ఒక సభ్యుడుపైన ఆరోపణలు చేయడమో ఆయన చేసేదానికి స్కోప్ వున్నది. ఆ స్కోప్ ఎట్లా అంటే నోటీసు ఇచ్చిన తరువాత ఆ నోటీసు ఆరోపణపడే సభ్యుడుకి కూడా అందుతుంది. ఆ తరువాత the third issue is that మాట్లాడే సమయంలో రిఫరెన్సు వుంటుంది. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఫలానా రోజు, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఫలానా రోజు - ఏ పార్టీ అయినా అయినప్పటికి కూడా రామకృష్ణారెడ్డిగారు మాట్లాడే సమయంలో చంద్రబాబునాయుడుగారి పేరు తీసుకున్నారు. This cannot be termed that the Member has taken his name. You can seek clarification on the Government version. You were allowed to give your explanation and you have given your version. Now we will leave it here. My request to all the Members of the House is that if there is intervention at every stage then the debate will continue like this.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను మీకు చెప్పాను. రోశయ్యగారు ఇక్కడ ఆ సమయంలో లేరు . లేకుండా వారు వచ్చి ఇంటర్‌వీన్ అయి చెబుతున్నారు. అదే మెంబరు మాట్లాడినా ఎందుకు నేను ఇంటర్‌వీన్ అయ్యానంటే నేను క్లారిఫికేషన్ అడిగింది, కావాలని నా మీద వ్యక్తిగతంగా ఆయన ఆరోపణలు చేసినప్పుడు నేను లేచి మిమ్ములను అడిగింది మిమ్ములను క్లారిఫికేషన్ ఇవ్వమని అడిగాను. అదే రికార్డు స్ట్రెంగ్తె న్ చేశాను తప్ప ఇంకా ఏదో ఫిగర్సు చెప్పలేదు. ప్రభుత్వం ఇచ్చిన ఫిగర్సు, రోశయ్యగారు అయితే "Statistical Abstract 2007" ఫిగర్సు చెప్పాను.. మీ డిపార్టుమెంటు అదే - Bureau of Economics published figures. నేను అదే అడిగింది, కావాలని అనవసరంగా ఆరోపణలు చేస్తు న్నారు. మీ ఫిగర్సు ఒకసారి చూసుకోమన్నాను, కాదు రోశయ్యగారు మీరు ఒకసారి పేజి 118 చదువుకొని మీరు మాట్లాడండి. మీరు కూడా అన్‌చారిటబుల్‌గా మాట్లాడుతున్నారు అది కరెక్టు కాదు. మీ పెద్దరికానికి కూడా

మంచిది కాదు. మీరు ఒకసారి రికార్డు చూసి మాట్లాడండి. ఆ సందర్భంలో నేను ఇంటర్‌వీన్ కావాలా? లేదా? అవడం అవసరం లేదా? మీరు చెప్పండి.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను చెప్పినటువంటి మాట దయచేసి ప్రతిపక్షనాయకులు సరిగా విన్నారో రికార్డు చూస్తూ వినలేదో, నేను వారికి ఉన్నటువంటి హక్కు సంపూర్ణంగా బలపరుస్తూ సభానాయకుడు తరువాత వారికి ప్రాధ్యాత వుంటుంది. ఎప్పుడైనా మాట్లాడవచ్చు, నిన్న వారు మాట్లాడారు, వారి ప్రసంగం అయిన తరువాత ఇవాళ మీరు ఒక సభ్యునికి సమయం ఇచ్చారు. వారు మాట్లాడుతున్నప్పుడు మధ్యంలో వారు జోక్యం చేసుకొని కొంత డేటా ఇస్తా వుంటే నేను ఫైనాన్సు మినిష్టర్‌గానే కాదు ప్లానింగ్ మినిష్టర్‌గా కూడా గవర్నమెంటు ఇచ్చినటువంటి లెక్కలు నేను సంతకం చేసి ఇచ్చినటువంటి లెక్కలు తప్ప ఇంకా కాంట్రడిక్టు చేయడంలేదు. ఆ సందర్భంలో చర్చ వస్తే మీ ఫిగర్సు చెబితే నా ఫిగర్సు చెబుతాను అన్ని మాట్లాడుకుందాము కాని మధ్యలో ఇంటర్‌వీన్ అయి మీరు డేటా ఇవ్వడం సబబు కాదు. మళ్లీ టైమ్ తీసుకొని మీ ఇష్టం వచ్చినప్పుడు, నేను ఇవ్వండి అన్నాను. కాని నేను ఏమి తప్పుగా మాట్లాడలేదు.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, తమరిని ఒకటే రిక్వెస్టు చేస్తున్నాను, మీరు అయితే ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చారు. ఆ ఇన్‌స్ట్రక్షన్సుకు కట్టుబడి ప్రతి అక్షరానికి లోబడి నేను మాట్లాడుతున్నాను. మొదటి వాక్యం ఏమి వుంది, వ్యవసాయం శుద్ధ దండుగ అని వారు చెప్పారు. అందులో ఏమి తప్పు లేదే, అది ఆయన అన లేదా, వాళ్లు జలయజ్ఞం, ధనయజ్ఞం అనవచ్చు, మేము ఏమి అనకూడదు. ఇంకా ఏమి మాట్లాడినారు, వ్యవసాయానికి మద్దతు ధర అంటే ఎత్తడం ఎత్తడం ఫస్టు గేర్ వేస్తూ పోయారు.

MR. SPEAKER: My request to the Members is that the Members should confine themselves to the subject and conclude within the time allotted. If you want to name anybody then please give notice. I want to give this clarification to the entire House.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, 1983 మార్చిలో 3 దశాబ్దాల తరువాత తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇప్పుడా మీరు జీవితంలో రాలేరు, రాజశేఖరరెడ్డిగారు బ్రతికి ఉన్నంతకాలం అధికారంలోకి రాలేరు మీరు, మీరు పగటి కలలు కనమాకండి, మీరు 1983 మార్చిలో అధికారంలోకి వచ్చిన తరువాత ఏప్రియల్ 11వ తారీఖున ప్రకాశం జిల్లా టంగుటూరు నేషనల్ హైవే 5 పైన పొగాకు రైతులు తమకు గిట్టుబాటు ధర లేధనే ఉద్దేశ్యంతో వాళ్లుపండిన పంటనంతా నేషనల్ హైవే 5పైన పోసి తగల పెడతావుంటే............

(అంతరాయం)

నేను పల్లెటూళ్లో పుట్టాను, ఆ పల్లెటూరును ప్రపంచ వ్యవసాయ చిత్రపటానికి ఎక్కించాను, వ్యవసాయ రంగంలో భారత రాష్ట్రపతి అవార్డు తీసుకున్నాను, నేషనల్ అవార్డు తీసుకున్నాను, మీరా నాతో మాట్లాడేది. నేషనల్ హైవే 5 పైన పొగాకు తగల పెడతావుంటే అక్కడకి రావలసింది ఎవరు? తెలుగుదేశం పార్టీ నాయకులు వాళ్లను ఓదార్చాలి కాని పోలీసు వ్యాను వచ్చి ఫైర్‌చేస్తే రైతులు బిడ్డలు ముగ్గురు నిలువున కాలిస్తే చచ్చారు. రైతుల చావుతోనే ప్రారంభమైంది తెలుగుదేశం పార్టీ పాలన. వీరి పాలనలో చరమాకంలో, చివరి రోజుల్లో

ఆయన వ్యవసాయం దండుగ అనే వరకు అప్పుడు ప్రస్తానం జరిగింది. ఇప్పుడు మహాప్రస్తానానికి పోయి, వాళ్లకు చరమ గీతం పాడడం జరిగింది.

(అంతరాయం)

ఉ.10.30

అసలు రైతులు జీవితంలో పొగాకు ఎప్పుడూ పండించవద్దని ఆయన చెప్పాడు. ఒకాయనేమో నాకు ఒక్క ఎకరం కూడా లేదని అసెంబ్లీలో ప్రకటించాడు.

మాకు వ్యవసాయ కమతాలున్నాయి. ఉదయం లేస్తూనే పంట పొలాల్లో నడుస్తూ ఉంటాం. పైర్లు నాటిస్తాం. మందులు కొడతాం. ఎరువులు వేస్తాం. కోతలు కోస్తాం. దిగుబడులు సాధిస్తాం. మమ్మల్ని గురించా సార్ వాళ్లు మాట్లాడతారు? సార్, ఎందుకు వాళ్లు ఐవాష్ చేస్తారు? ఎందుకు అలా షో పుటప్ చేస్తారు? ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, గడ్డి మోపులు ఎందుకు సార్ ఈ డ్రామాలు? ఈ డ్రామాలు ఎందుకు?

MR. SPEAKER: Ramakrishna Reddy garu, you speak only on the subject.

( ఈ దశలో తెలుగుదేశం పక్షానికి చెందిన పలువురు గౌ. సభ్యులు స్పీకరు పోడియం వద్దకు చేరుకుని, గట్టిగా అభ్యంతరాలు వ్యక్తం చేసి, కొద్ది సేపటి తర్వాత తమ తమ స్థానాలకు చేరి కూర్చున్నారు.) (అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణా రెడ్డి గారూ, మీరు కంపేరిజన్ చేస్తున్నారు, పోయిన ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి. my advice is that you should confine to the subject.

శ్రీ పై. రామకృష్ణుడు (తుని): టైము పెట్టండి సార్. ఈయన సెకండ్ స్పీకర్.

మిస్టర్ స్పీకర్ : 10 నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : ఐదు నిమిషాలు ఓపిక పట్టమనండి. వరి మద్దతు ధర, ఈ ఎంఎస్‌పి ఎప్పుడు స్టార్ట్ అయిందో అన్నీ చెబుతాను.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చూస్తే గుంటూరు జిల్లా డెల్టా రైతులకు నీళ్లు అందించని ఘనత వారిది. వాళ్లా వరి మద్దతు ధర గురించి మాట్లాడేది? అసెంబ్లీ ఎన్నికల ముందు 1999లో మహబూబునగరు జిల్లాకు పోయారు మీరు. ఏం చెప్పారు? ఒక కల్వకుర్తి, ఒక నెట్టెంపాడు, ఒక బీమా, ఒక అలీసాగర్ అన్నిటికీ పునాది రాళ్లు వేశారు. అవి పునాది రాళ్లా సమాధి రాళ్లా? అర్థం చేసుకోండి. అట్లా చెప్పి రైతులను నమ్మించి, 13 అసెంబ్లీ సీట్లలో 9 తీసుకుని, 4 కాంగ్రెసు పార్టీకి వస్తే, ఆ తర్వాత మీ పాలన వచ్చిందే, ఆ పాలనలో మీరేం చేశారు? ఆ పునాది రాళ్లకు బూజు పట్టిపోతూ వుంటే మా నాయకుడు డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు చెట్లు నాటేడు. ఆ తర్వాత 2004లో 1400 కిలోమీటర్లు పాద యాత్ర చేసి గ్రామ

గ్రామాలు, వాడ వాడలూ తిరిగి కళ్లారా చూసి, నేను రైతును, నా తండ్రి రైతు, పొలం పండించాం, ఇప్పుడు రైతు పరిస్థితులు ఇంత దీనంగా ఉన్నాయే అని, జలయజ్ఞం పేరు పెట్టి, అలీసాగర్‌కు, నెట్టెంపాడుకు, కల్వకుర్తికి, బీమాకు అనేక నిధులు మళ్లించి 8 లక్షల ఎకరాలకు నీటి పారుదలకు ఇప్పటికే శంకుస్థాపన చేయడమే కాదు 50 శాతం వర్క్స్ పూర్తయ్యాయి. 2008 మొదలుకొని 2010 లోపల మొత్తం ప్రాజెక్టులు కంప్లీట్ చేస్తామని చెబుతున్నాను, నాగం జనార్ధన రెడ్డి గారి జిల్లాలో.

మా నాయకుడు ఒక రైతు బాంధవుడు డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు జలయజ్ఞం అంటే అది కాంగ్రెసు పార్టీకి ధన యజ్ఞం అన్నారే? రూ. 40 వేల కోట్లు, 60 లక్షల ఎకరాలు అంటే డబ్బు ఎక్కడిది? నీళ్లు ఎక్కడివి అన్నారే, ఈ రోజు జలయజ్ఞం ఒక కోటి ఎకరాలకు పోయిందని మీకు తెలియదా?

అధ్యక్షా, ఒక నగ్న సత్యం సభ ముందు ఉంచాలి. కావాలంటే వ్యవసాయ శాస్త్రవేత్తలను, వ్యవసాయ అధికారులను అడగండి, 2 పాయింట్సు మాట్లాడేరు. మా వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు తలపెట్టిన జలయజ్ఞానికి డబ్బు లేదని, నీళ్లు లేవని మీరన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు అప్రతిహతంగా ఇటు చేవెళ్ల నుంచి అటు ఇచ్ఛాపురం వరకూ పోతున్నాయి. ఎక్కడైనా బిల్లులు ఆగిపోయాయా? ఇంకొకటి, ఇప్పటికే 12 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాము. 2008లో ఖరీఫ్ సీజన్ అయ్యేనాటికి మరో 16 వేలకు ఇస్తాం. రాసుకోండి, వెరిఫై చేసుకోండి. 2009 ఖరీఫ్ సీజన్‌కు 20 లక్షల ఎకరాలకు ఇస్తాం. 2010 ఖరీఫ్ సీజన్‌కు మరో 20 లక్షలకు ఇస్తాం. 2010 ఆఖరుకు 70 లక్షల ఎకరాలకు మా నాయకుడు వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఈ బీడు పొలాలన్నీ డెల్టా పొలాలుగా మారిపోతాయి. అందుకు వారికి నా ధన్యవాదాలు. ఆ రైతు బాంధవుడికి చేతులెత్తి మొక్కు తున్నాను.

వాళ్లా సార్ వ్యవసాయం గురించి మాట్లాడేది? వాళ్లా సార్ వరి మద్దతు ధర గురించి మాట్లాడతారు?
ఉ.10.40

ఈ జలయజ్ఞానికి డబ్బు గురించి చెప్పాను. నీరు ఎక్కడిదని అన్నారు. అంతా రికార్డ్‌లోకి పోతుంది. సభాపతిగా తమరు కూడా వెరిఫై చేయండి. మేము మాట్లాడేది తప్పా, ఒప్పాఅని చూసే సర్వాధికారాలు మేమందరమూ తమకు కల్పించాము. 2007లో వర్షాలు పడ్డాయి.

( అంతరాయం )

జూలైనాటికి 2,000 టియంసి నీరు సముద్రంలో కలిసిపోయింది. నాగార్జునసాగర్ నుండి రేపు వచ్చే పోలవరం వరకూ 2,000 టియంసి నీరు 2007లో సముద్రం పాలయింది. నీరు ఎక్కడుంది, నీరు ఎక్కడిది, డబ్బు ఎక్కడిదని వారంటున్నారు. రాజశేఖరరెడ్డిగారి పాలనలో నీరు ఉంది. ప్రతినెలా ఐదుసార్లు వర్షాలు వస్తున్నాయి. వారి కాలంలో వర్షా కాలం కూడా ఎండా కాలంలాగా ఉండేది. వారా మా గురించి మాట్లాడేది? వరి మద్ధతు ధర మీద మాట్లాడుతున్నాము. వారు రైతుల మీద బుల్లెట్లతో కొట్టారు. మేము ఇలా ఫ్యాక్ట్స్‌తో కొడతాము. అందుకే ప్రజలు మమ్ములను గెలిపించారు. వరి మద్ధతు ధర గురించి వారు మాట్లాడుతున్నారు. ఫెడరల్ సిస్టంలో రాజశేఖరరెడ్డిగారు ఒక్కరే నిర్ణయం తీసుకోగలరా? వారు ఒక్కరే నిర్ణయం తీసుకోలేరు. ఆయన ధర్మాన్ని ఆయన పాటించారు. కేంద్రానికి లేఖలు వ్రాసారు. స్వయంగా వెళ్లి, ప్రధానమంత్రితో కలిసారు. యుపిఏ., ఛైర్మన్‌తో కలిసారు. కేంద్రంలో వ్యవసాయ శాఖామాత్యులతో కలిసారు.

ఇక్కడ పరిస్థితులన్నీ వివరించారు. అన్నీ చెప్పారు. ఆయన గట్టి మద్దతుతో ఉన్నారు. వారిని కూడా సపోర్ట్ చేయమనండి. ఊరికే ధృతరాష్ట్రుడిలాగా వుంటే ఎలా అంటే పాండురాజు పరిపాలనలో ధృతరాష్ట్రుడు కళ్లుమూసుకొని ఉన్నాడు. అలా కాకుండా, రాజశేఖరరెడ్డిగారి పాలనలో కళ్లు మూసుకొని చూడకుండా, కళ్లు తెరచి వారిని చూడమనండి.

( అంతరాయం )

ఒక్క జలయజ్ఞమే కాదు. రాష్ట్రాన్ని ఒక్కసారి పరిశీలన చేయమనండి. పొలంబడి కార్యక్రమం పెట్టింది రాజశేఖరరెడ్డిగారు, గ్రామ విత్తన పథకం ఏర్పాటు చేసింది రాజశేఖరరెడ్డిగారు. ఆదర్శ రైతులను ఎంపిక చేసింది రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం, రైతు చైతన్య యాత్రలు చేసింది రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం, రైతు సదస్సులు పెడుతున్నది రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం, ఫార్మర్స్ మెకానైజేషన్ చేసింది రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం,ఆయన జీవిత కాలం అంతా 1000 సంవత్సరాల వరకూ, ఆంధ్ర రాష్ట్ర చరిత్రలోనే ఉండిపోతుంది.

( అంతరాయం )

ఈ ఎంఎస్‌పి., సిస్టం దేశంలో 1964లో ప్రారంభమయింది. 1964 నుండి 2007 వరకూ ఎంత కాలం గడిచిందో చూడమనండి. కొన్ని దశాబ్దాలు గడిచింది. సమగ్రంగా, సైంటిఫిక్‌గా ప్రాసెస్‌లో ఈ ఎంఎస్‌పి., సిస్టం లేదని మనవిచేస్తున్నాను. ఇప్పుడు కూడా ఈ జాతీయ సమాఖ్య కమీషన్ ఛైర్మన్ స్వామినాథన్‌గారు మహాగొప్ప శాస్త్రవేత్త. ఒక సమగ్ర నివేదకను వారు ఇచ్చారు. ఒక సంవత్సరం అయింది. These are all my appeal, advice and suggestions to the Government. ఈ స్వామినాథన్ చేసిన సిఫారసులు అమలుచేయడానికి ప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి, అందుకుగాను కృషి చేయాలని ఈ ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఎన్ని చేసినా, వ్యవసాయం లాభసాటిగా లేదు. రైతుకు గతి ఉంది కానీ ప్రగతి లేదు. కష్టపడతాడు, తింటాడు కానీ ముందుకు సాగడు. ఇంతవరకూ రైతుకు గతి ఉంది, ప్రగతి లేదు. ఒకప్పుడు, అగ్రికల్చర్ మీద మా తాతగారు, తండ్రిగారు ఆధారపడిఉండేవారు. ఇప్పుడు అగ్రికల్చర్ బిజినెస్ అయింది. అందుకే, there is no culture in the agriculture now. నేను ప్రభుత్వానికి అప్పీల్ చేసేదేమంటే, ప్రత్యేకంగా సన్నకారు, చిన్నకారు రైతులకు వ్యవసాయ పెట్టుబడుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరుతున్నాను. వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం కూడా రైతు సోదరులందరికి చక్కటి అవగాహన కల్పించేలాగా ఉండాలని మనవిచేస్తున్నాను. వ్యవసాయంలో మార్కెటింగ్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని కూడా మనవిచేస్తున్నాను. ధరల భద్రత మీద ప్రభుత్వం బాధ్యత వహించాలని మనవిచేస్తున్నాను. ఉద్యోగస్తులు జీతభత్యాలను కోరతారు, వ్యాపారస్థులు లాభాన్ని కోరతారు, ప్రజాప్రతినిధులు అధికారాన్ని కోరతారు, రైతులు మాత్రం వ్యవసాయోత్పత్తులకు మంచి ధరలు కోరుకోవడంలో తప్పు లేదని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. It is their right. ఒక మద్దతుగా ఒక మంచి ధర కావాలని కోరడంలో తప్పు లేదు. అది వారి హక్కుగా కూడా భావించాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ధరల మీద ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఇక నేను చెప్పబోయేది కేంద్ర ప్రభుత్వ విషయం.

ఉ.10.50

మొట్ట మొదటి పంచ వర్ష ప్రణాళికలో అగ్రికల్చర్ పై 34 శాతం బడ్జెట్ ఎలకేట్ చేయబడితే ఇక్కడ ఇప్పుడు 10 వ పంచ వర్ష ప్రణాళికలో 10 శాతం బడ్జెట్ ఎలకేషన్ గా వచ్చింది. అయితే ఈ అగ్రికల్చర్ సపోర్టు, డిపార్ట్‌మెంట్ సపోర్ట్ మరియు కాంట్రిబ్యూషన్ 55 శాతం మొదటి పంచ వర్ష ప్రణాళికలో ఉంది. జిడిపి గ్రోత్ మొదటి పంచ వర్ష ప్రణాళికలో 55 శాతం సపోర్టు చేస్తే , 10 వ పంచ వర్ష ప్రణాళికలో అది 18

శాతం మాత్రమే  జిడిపి సపోర్టుద్వారా వస్తున్నది. కాబట్టి,  కీలకమైన  వ్యవసాయ రంగానికి  ప్రభుత్వ కేటాయింపులు పెంచాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఇది  చాలా ముఖ్యమైన విషయం .  దీనిని నిర్లక్ష్యం చేస్తే  దేశం  అబివృద్ధి చెందదు అన్న కఠిన వాస్తవాన్ని  పాలకులందరూ గుర్తించడం మన  తక్షణ  కర్తవ్యం

చివరగా నకిలీ  విత్తనాలు, నకిలీ పురుగు మందులు, నకిలీ ఎరువులు అన్నవి మార్కెటులో చాలా వస్తున్నాయి. అలా  రావడాన్ని మనం సంపూర్ణంగా  అరికట్టాలి.  అందుకోసం  ప్రభుత్వం వాటిని ఉక్కు పాదంతో  అణచి వేయాలి.  దానితో బాటు ప్రకృతి వైపరీత్యాలు  ఇవన్నీ కూడా రైతు జీవితాలను, బ్రతుకులను నాశనం చేయడమే కాకుండా , వారిని చివరకు ఆత్మ హత్యల వైపుకు పురికొల్పుతున్నాయి.  కాబట్టి , ఈ  నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు, నకిలీ ఎరువులు  రావడాన్ని  ప్రభుత్వం ఉక్కు పాదంతో అణచి వేయాల్సి ఉందని  తమరి ద్వారా ప్రభుత్వానికి మరొకసారి  మనవి చేస్తున్నాను.

ఈ సభ ద్వారా, రైతు సోదరులకు నేను ఒక సందేశాన్ని  ఇస్తున్నాను. అది  రైతులందరూ  '' నా పంట, నా దిగుబడి, నా మద్దతు ధర,  నా జీవితం  ''  అనే నానుడితో  వ్యవసాయంలో   ముందుకు నడవాలి.  జై కిసాన్.  మీ అందరికీ నమస్కారం .

جناب اکبرالدین اویسی: محترم اسپیکر صاحب! میں اپنی تقریر کو شروع کرنے سے پہلے ایک شعر آپ کی اور ایوان کی نذر کرنا چاہتا ہوں۔ کسی شاعر نے کیا خوب کہا ہے:

؎ اخلاق کا جلتا ہوا گھر دیکھ رہا ہوں
دیکھا نہیں جاتا مگر دیکھ رہا ہوں

ఉ.11.00

SRI AKBARUDDIN OWAISI :  Sir I would like to bring to your kind notice that whenever any debate on any subject is taken up in this House, rather  than speaking on the subject and sticking on the subject whether it is the Ruling party or the Opposition party they speak more about the achievements in their time in their regime.  Sir, I would say that first let us have discussion on the achievements of the then Government and this Government so that  once and for all the scores are settled, so that the people also would know that who has achieved and who has failed where and how , then we can take up the subject. It is so sad that this discussion was about the farmers and the sad state of paddy farmers in particular but more than discussing on farmers, the House has witnessed discussion about the achievements of the then Government and this Government.  This shows that which political party is serious towards the real issues of the farmers.  Sir,  this House has witnessed a serious discussion on the issue of Minimum Support Price for paddy and a dozen other crops.  Our party equally shares the concern of the State Government as well as all the other political parties to ensure remunerative prices to the farmers for their produce.

Farming no doubt, constitutes the backbone of the State's economy and there are no two opinions that farmers need a better deal.  Having said this, however, I would also like to remind the Government that it also owes it to the people to ensure that

essential commodities are available to the common man and other sections of society at reasonable prices. This is most important Sir. The Government has, thus, to balance its twin tasks of ensuing remunerative prices for produce to the farmers and reasonable prices for these commodities to the consumers. The success of a Government is ultimately measured by whether it is able to satisfy and serve all sections of society equitably. I may recall that during the Budget session of this House, the issue of MSP for farm produce, particularly chillies, cotton, tobacco and maize was debated by way of a short discussion. Cutting across party lines, all the Members had urged the state and central Government to come to the rescue of distressed farmers in the State by ensuring minimum support prices (MSP) for their produce. The Members had made an impassioned plea to the state and central governments to direct their agencies to step up procurement of farm produce through market intervention operations.

(Hon'ble Deputy Speaker in the Chair)

I also would like to recall that the state Government had promised to set up market intervention fund with a corpus of Rs. 500/- crore to take up procurement operations to ensure MSP for farm produce in the State. Madam Deputy Speaker replying to the debate on the fixation and implementation of MSP for agricultural commodities, Agriculture Minister Sri N.Raghuveera Reddy had assured that "the Government is very serious and sincere in taking all steps for the farmers to protect their larger interest." But once again, we are discussing the same issue. The only difference is that we are now discussing about the MSP for paddy, pulses and oilseeds. The Hon'ble Agriculture Minister has enumerated the measures taken by the Congress Government to rejuvenate the farming sector in the State besides providing free power to farmers and taking up Jalayagnam programme to complete ongoing irrigation projects, the Government has ensured a massive increase in the credit flow to the farming sector. There has been interest waiver of Rs. 2,000 crore on agricultural loans.

However, the Agriculture Minister himself admits that even after taking these measures, the Government feels that there should be further increase in the net income of the farmers. Hence, the MSP for various crops has to be increased, as per the recommendations of National Farmers Commission headed by Dr.M.S. Swaminathan. To provide remunerative price to farmers for their produce, the State Government has requested the Central Government for fixing higher MSP for major crops at 50% over and above the cost of production as also recommended by Swaminathan Commission. Madam Deputy Speaker the Agriculture Minister has also recounted the efforts made by the Hon'ble Chief Minister for higher MSP for different crops. When the Hon'ble Prime Minister visited Hyderabad in July this year, the Chief Minister requested him to provide remunerative prices to the farmers for their produce. The Chief Minister addressed two letters to the Prime Minister and also met him in person on November 2 requesting for enhancement of MSP for paddy and other crops. At the same time, the Hon'ble leader of the Opposition had also met the Prime Minister with the same request and the same demand. As I said earlier, there are no two opinions that farmers need remunerative prices for their produce. At the same time, our party feels that it is also the responsibility of the Government to ensure that the consumers get the food grains and other agricultural products at reasonable prices. This can be ensured only when the Government ensures that the middlemen between the farmers and consumers i.e., the rice, oil and dal-millers, wholesalers and retail businessmen do not make unduly huge profits. It is only the middle man who is being benefited but the real farmers are at heavy losses.

I am sorry to point out that the Government is unable to curb hoarding and profiteering by the middlemen. The fair price shops supply rice, sugar and palmolien oil at subsidized rates to poor families who possess white ration cards. However, it is the middle class households, which are affected by the spiraling prices of essential

commodities like rice, sugar and edible oils. Moreover, the prices of pulses, groundnut oil, onions and tamarind are very high and the poor and middle class families alike have to shell out exorbitant prices for these commodities.

In the last couple of years, many retail chain stores have come up in the twin cities of Hyderabad and Secunderabad and other towns and cities in the State. For several years, we had only Trinetra Super Markets and Apna Bazars in the city. But today we have countless number of outlets opened by the retail chains such as Reliance Fresh, Magna, Subhiksha, Trinetra, Food World. All these retail outlets are supposed to sell food grains, pulses, edible oils, sugar, vegetables, fruits, groceries and food products at reasonable prices. However, it is apparent that the retail prices of rice and other commodities are much higher than what the farmers are supposed to be getting by way of minimum support prices.

I quote the rates of rice, dals, sugar and edible oil as per the Diwali offer of a major retail chain. Madam Deputy Speaker , the maximum retail price of Sona Masuri rice is Rs. 21/- per kg. Two different brands of sunflower oil are sold at Rs. 70/- to Rs. 83/- per kg. The prices of pulses include Rs. 62/- per kg for Moong Dal, Rs. 58/- per kg for Urad Dal, Rs. 55/- per kg for Toor Dal, Rs. 49/- per kg for Channa Dal, Sugar is sold at Rs. 18/- per kg and jaggery is sold at Rs. 32/- per kg. Ghee is priced at Rs. 190/- per Kg. Sir, how a poor man and a middle class man is going to survive with such high price rice of the essential commodities which come as a daily use.

Now, you compare the retail prices of commodities with the MSP announced by the Central Government for different crops. .It is very important Madam Deputy Speaker The MSP for A grade paddy which yields 65 kgs of rice is Rs. 725/- per quintal. The MSP of Bajra, Ragi, Jowar and Maize ranges between Rs. 600/- and Rs. 620/- per quintal. The MSP of pulses ranges between Rs. 1590/- and Rs. 1740/- per quintal. Similarly, the MSP of oilseeds ranges between Rs. 1050/- to Rs. 1580/- per quintal. But, sona masuri rice is available at Rs. 21/- per kg and pulses at Rs. 49/- to Rs. 62/- per kg and edible oils at Rs. 70/- to Rs. 83/- per kg. Who is ranking in the huge margin between the MSP that the farmers get and the high end retail price that the consumer pays? Again the farmer is at the losing end.

At the recent District Collectors Conference, the Government claimed that the prices of various essential commodities in the State are less when compared with the prices prevailing in other major cities in the country. It was also claimed that the prices of rice, green gram, black gram, bengal gram, tamarind. chillies and sugar are showing decreasing trend and the prices of red gram, onions and edible oils are showing an increasing trend.

It was further stated that the A.P. Markfed has taken up sale of red gram to the consumers through all the Rythu Bazars at Rs. 31/- per kg. The open market price is stated to be Rs. 35/- per kg. The fact is that the open market price of red gram is Rs. 60/- to Rs. 62/- per kg. Onions are supposed to be sold at Rs. 7/- per kg in all the Rythu bazaars and at Rs. 15/- per kg in the open market. AP Oilfed is supposed to sell palmollien oil at Rs. 2/- less than the open market rate through all Rythu bazaars and fair price shops. The Government also claims that rice millers have come forward to sell common rice at Rs. 10/- per kg at mill premises and Rs. 10.50/- per kg in Rythu bazaars and fine rice at Rs. 15/- per kg in mill premises and Rs. 15.50/- per kg in Rythu bazaars. I can say that this is far from the truth.

The State Government I am told, has set procurement target of 62 lakh tonnes of rice under mill levy and 10 lakh tonnes of custom milled rice for the kharif season 2007-2008. About 32 lakh tonnes out of the total procurement of 72 lakh tonnes during the kharif season will be procured from Telangana districts, mainly from Nalgonda,

Nizamabad, Karimnagar, Warangal and Medak districts. The Government says that all arrangements have been completed for procurement of paddy and other coarse grains. I would like to know whether pending the decision of the Central Government on the demand for higher MSP for paddy, will the State Government ensure the MSP of Rs. 1000 per quintal to the farmers during the current procurement season?

Andhra Pradesh is one of the biggest rice producing States in the country, with production reaching 126.65 lakh tonnes last year. The target for rice production is 122.88 lakh tones this year. Paddy or rice procurement by Food Corporation of India, A.P. Civil Supplies Corporation and rice millers in the State is over one crore tonnes per annum. About 42 lakh tonnes of rice is required for distribution on white and pink ration cards in the State every year.

Offering MSP for paddy on par with wheat at Rs. 1000/- per quintal will thus have a huge financial impact. In fact, raising MSP for paddy by Rs. 300/- per quintal would mean an additional burden of Rs. 4500/- crore on FCI and A.P. State Civil Supplies Corporation since procurement comes to 10 crore quintals of rice per annum (i.e., 15 crore quintals of paddy) in the State. The impact on State finances can be much higher if the Rs. 2/- a kg rice scheme is introduced since the FCI issue price of rice is Rs. 565/- per quintal for distribution to Below Poverty Line families and Rs. 830/- per quintal for Above Poverty Line families. Higher MSP will mean higher issue price of rice.

Madam Deputy Speaker, I would like the Government to balance the demand for higher Minimum Support Price for crops to the farmers with the need for reasonable prices of commodities to the consumers. The Hon'ble Finance Minister is not here in this House, but, I am sure that the Hon'ble minister who is making note would pass on my question to the Hon'ble Finance Minister to tell us what will be the impact of higher MSP for paddy and other crops on the State budget in terms of higher procurement prices and higher subsidy on rice and other commodities for BPL families. I would also like to know how the Finance Minister proposes to raise the extra resources required for this purpose? I thank you very much for giving me this opportunity.

ఉ 11.10

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, అన్నపూర్ణ అనేటటువంటి పదం ఈ ప్రపంచములో ఎక్కడ వినిపించినప్పటికీ కూడా ముందుగా గుర్తుకు వచ్చేది మన ఆంధ్రప్రదేశ్. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా మన రాష్ట్రంలో రైతులు తరతరాలుగా వరిని పండిస్తున్న విషయం మనకందరికీ తెలుసు. అదే విధంగా దక్షిణాది రాష్ట్రాలలో వరి ద్వారా వచ్చినటువంటి అన్నాన్ని ప్రధాన ఆహారంగా మనం తీసుకుంటున్నాం. గతంలో వరి పండించేటటువంటి రైతుకు వుండేటటువంటి గౌరవం క్రమంగా ఈ యొక్క రైతుకు తగ్గిపోతుంది. పూర్వం మన రైతులు గ్రామీణ ప్రాంతాలలో స్వయంగా వరి పండించుకొని వడ్లు అనేవాళ్లు దక్షిణాది జిల్లాలలో. వాటిని పండించుకొని తినే సాంప్రదాయం వుండేది. ప్రతి ఇళ్లల్లో రోళ్లు, రోకళ్లు కూడా వుండేవి. కాని దురదృష్టం మరమిల్లులు రావడంతోటి ఆ యొక్క రోళ్లు,రోకళ్లు కనుమరుగవుతున్నాయి. ఇటీవల సెప్టెంబరు రెండవ వారంలో కేంద్ర వ్యవసాయ ధరల నిర్ణాయక సంఘం గోధుమకు వెయ్యి రూపాయలు మద్దతు ధర ప్రకటించిన తరువాత ఈ దేశంలో వున్నటువంటి వరి రైతులు తీవ్రమైనటువంటి ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయదారులకు తగిన గిట్టుబాటు ధరలు అందించాలని, వారికి గౌరవ ప్రదమైన జీవన ప్రమాణాలను చేకూర్చవలసినటువంటి అవసరం వుందని చెప్పి మనవి చేస్తున్నాను. అనేక రోజులుగా చర్చ జరుగుతున్నటువంటి ఈ పరిస్థితులలో కేంద్ర వ్యవసాయ ధరల నిర్ణాయక సంఘం వరికి మద్దతు ధర ప్రకటించకుండా గోధుమకు మాత్రమే పూర్తి స్థాయిలో మద్దతు ధర ప్రకటించడంతో ఈ రోజు దేశ వ్యాప్తంగా వున్నటువంటి వరి రైతులు తీవ్రమైనటువంటి ఆందోళనకు గురవుతున్నారు. గోధుమ ఉత్పత్తితో పోల్చినట్లయితే

వరి ఉత్పత్తి పట్ల పూర్తిగా వివక్ష చూపినట్లు ఈ రోజు నెలకొన్నది. నాట్లు వేయడం, కలుపు తీయడం, క్రిమి సంహారక మందులు, రసాయన ఎరువులు, కోత ఖర్చులు ఇవన్నీ గోధుమతో పోల్చితే వరి రైతులు తాము వివక్షతకు గురవుతున్నటువంటి భావన ఈ రాష్ట్రంలో, ఈ దేశంలోని రైతులలో ఏర్పడినట్లయితే వరి సేద్యాన్ని విడిచిపెట్టి ఇతర పంటల వైపు మారినట్లయితే ఈ రోజు కేంద్రానికి సంబంధించినటువంటి జాతీయ ఆహార భద్రతా మిషన్ ఏదైతే ఆహార ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుందో అది దెబ్బతినేటటువంటి ప్రమాదం వుంది. రానున్నటువంటి నాలుగు నెలల్లో వరి ఉత్పత్తిని మరో పది మిలియన్ టన్నులను అదనంగా సాధించాలని జాతీయ ఆహార భద్రతా మిషన్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పరిస్థితులలో, ఆ టార్గెట్ పెట్టుకున్నటువంటి ఈ పరిస్థితులలో ఈ రోజు వరికి గిట్టుబాటు ధర రావడం లేదు. ఈ ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయనే భావన వరి ఉత్పత్తి చేస్తున్నటువంటి రైతులలో వచ్చినట్లయితే మరి ఈ రోజు ఆ యొక్క మిషన్ లక్ష్యము కూడా నెరవేరదు. రానున్న రోజులలో మనకు ఆహారానికే భద్రత ఏర్పడే ప్రమాదం ఈ దేశంలో రానున్నది. ఈ విషయాన్ని కూడా మనం ఈ సందర్భంగా దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుందని చెప్పి కూడా నేను మీ ద్వారా కోరుతున్నాను. ప్రధానంగా మనం ఆలోచన చేస్తే ఈ రోజు రైతు ఏడ్చినటువంటి రాజ్యం గానీ, ఎద్దు ఏడ్చినటువంటి వ్యవసాయం గాని, కోడలును కష్టపెట్టినటువంటి సంసారం గానీ ఏదీ బాగుపడదు. ఈ రోజు రైతుల పరిస్థితి అదే రకంగా వుంది. ఈ రోజున అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. అప్పుల పాలయ్యారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కుటుంబాలన్నీ కూడా అనేక రకాలుగా నష్టపోతున్నాయి. ఈ పరిస్థితులలో మనం ఈ రోజు రైతు గురించి అసెంబ్లీలో చర్చిస్తున్నప్పుడు మనకు ఒక ఐకమత్యం వుండవలసిన అవసరం వుంది. రైతు పక్షాన రైతు సమస్యల పరిష్కారం కోసం చూడవలసిన అవసరం వుంది. రాజకీయపరమైన విమర్శలకు ఈ చర్చలలో తావు ఇవ్వకుండా చూడవలసినటువంటి అవసరం వుంది. ఎవరినో ఒకరిని టార్గెట్‌గా చేసుకొని మాట్లాడవలసినటువంటి అవసరం లేదు. నిజంగా రైతుకు జరుగుతున్నటువంటి అన్యాయం ఏమిటి? రైతుకు కావలసినటువంటి ఈ రోజు గిట్టుబాటు ధర ఏమిటి? ఆ విషయాలు ఆలోచన చేయవలసినటువంటి అవసరం వుందని చెప్పి కోరుతున్నాను. ఈ రోజు వ్యవసాయ ఖర్చులు ప్రతి ఏటా ఇరవై నుండి ముప్పయి శాతం పెరుగుతున్నాయి, కాని మద్దతు ధర ఐదు శాతానికి మించి కూడా పెరగడం లేదు. ఇటీవల గోధుమకు పెరిగిందనుకోండి. కానీ మిగతా ఉత్పత్తులకు వేటికీ కూడా ఐదు శాతానికి మించడం లేదు. ప్రతి ఏటా వ్యవసాయ ఖర్చులు ఇరవై నుండి ముప్పయి శాతం పెరుగుతూ వుంటే ఎక్కడ బ్యాలెన్స్ వుందా అని ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఈ రకమైనటువంటి ఇమ్‌బ్యాలన్స్ కారణంగా ఈ రోజు డెబ్బయి శాతం ప్రజలు వ్యవసాయ రంగం మీద, దాని ప్రధానమైనటువంటి వృత్తుల మీద జీవనం కొనసాగిస్తున్నటువంటి మన దేశానికి, మన రాష్ట్రానికి తీవ్రమైన నష్టం కలిగేటటువంటి ప్రమాదం వుందనే ఆలోచన చేసుకోవలసిన అవసరం వుంది. ఈ రోజు ఈ యొక్క రైతుల ఉత్పత్తుల విషయంలో రైతు గిట్టుబాటు ధరల విషయమే కాకుండా ఈ రోజు గిట్టుబాటుధర అరకొరమని కల్పిస్తున్నాము. దానితోబాటు ఈ రోజు మధ్య దళారుల వ్యవస్థ రాజ్యమేలుతుంది. మధ్య దళారులు రైతులను అన్యాయం చేస్తున్నారు. ఒక దిక్కు కన్స్యూమర్స్‌కు, పేద ప్రజలకు లాభం జరుగుతుందా అంటే లాభం జరగడం లేదు. వరి ధాన్యం ధర చాలా తక్కువ ధరకు వుంటుంది. బియ్యం ధర ఎక్కువగా వుంటుంది. పసుపు ధర తక్కువగా వుంటుంది, పసుపు పొడి ధర ఎక్కువగా వుంటుంది. మిర్చి ధర తక్కువగా వుంటుంది, మిర్చి పౌడర్ ధర ఎక్కువగా వుంటుంది. ఈ రోజు ప్రత్తి ధర తక్కువగా వుంటుంది, బట్టల ధర ఎక్కువగా వుంటుంది. ఈ విషయంలో రైతులు పండించేటటువరటి పంటలకు, ఉత్పత్తులకు అన్యాయం జరుగుతుంది. పేద ప్రజలకు దోపిడీ జరుగుతుంది. మరో దిక్కు లాభపడుతుంది మధ్య దళారుల వ్యవస్థ మాత్రమే. ఈ యొక్క మధ్య దళారుల వ్యవస్థ తగ్గించడం కోసం అనేక రకాలుగా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకున్నప్పటికీ కూడా ఈ రోజు మార్కెట్ యార్డ్స్ గానీ, అనేక

రకాలైనటువంటి రైతులను ప్రోత్సహించేటటువంటి ప్రభుత్వ సంస్థలు గానీ ఈ రోజు లేకపోతే పేద ప్రజలకు తిండి పెట్టడం కోసం ఏదైతే ఈ రోజున ఫుడ్ గ్యారంటీ ఇస్తున్నామో ఆ యొక్క జాతీయ ఉత్పత్తులకు సంబంధించినటువంటి సివిల్ సప్లయిస్ డిపార్టుమెంట్ గానీ ఏదీ కూడా రైతులకు గానీ, పేద ప్రజలకు గానీ న్యాయం జరగడం లేదు, మధ్య దళారులు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా మనం ఆలోచన చేయవలసిన అవసరం వుందని చెప్పి నేను కోరుతున్నాను. ఇవాళ ముఖ్యమంత్రి గారు ప్రధాన మంత్రి గారికి రెండు ఉత్తరాలు రాశారు. ఆ కాపీలు కూడా నా దగ్గర వున్నాయి. కాని ఆ ఉత్తరాలలో రైతులకు సంబంధించినటువంటి సమస్య గానీ, రైతులలో వున్నటువంటి పట్టుదల గానీ, రైతులలో వున్నటువంటి ఆందోళన గానీ ఆ ఉత్తరాలలో కనిపించడం లేదు. అధ్యక్షా, మరి ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారిని రెండుసార్లు కలిసారు. ప్రధాన మంత్రి గారు హైదరాబాదు వచ్చినప్పుడు కలిసారు. ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్లి ప్రధాన మంత్రి గారిని కలిశారు. కానీ ఏదైతే రైతుల ఆందోళన వుందో అది మాత్రం ప్రధాన మంత్రి ముందు పెట్టలేకపోయారు. పెట్టలేకపోవడమే కాదు, ప్రధాన మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు ఏమి మాట్లాడుకున్నారో ఆ విషయం పత్రికలలో వచ్చింది. ఏమనంటే, అయ్యా నేను గిట్టుబాటు ధర ఇవ్వలేను, ఆ రకంగా గిట్టుబాటు ధర ఇచ్చినట్లయితే ఇబ్బందులు ఏర్పడతాయి అని చెప్పి ఇద్దరి మధ్యా జరిగినటువంటి సంభాషణ మాత్రం వచ్చింది తప్ప, ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఆంధ్రప్రదేశ్ రైతుల తరపున కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసేటటువంటి పరిస్థితి ఆ యొక్క సంభాషణలో, ఆ యొక్క రిప్రజెంటేషన్‌లో, ఆ యొక్క ఉత్తరాలలో కనిపించడం లేదనే విషయాన్ని మీద్వారా సభకు నేను తెలియజేసుకుంటున్నాను. వరి రైతులకు గిట్టుబాటు ధర అంటే ఖాళీ బియ్యానికే కాదు అధ్యక్షా. వరి ద్వారా అనేక రకాల ఇతర పరిశ్రమలు కూడా లాభపడుతున్నాయి. వరి రైతులకు మనం ఈ రోజున గిట్టుబాటుధర కల్పించినట్లయితే వరి ద్వారా పాడి పరిశ్రమకు లాభం జరుగుతుంది. ఇటుక పరిశ్రమకు లాభం జరుగుతుంది. కోళ్లకు దాణా ఇస్తున్నాము. పాడి పరిశ్రమకు సంబంధించినటువంటి దాణా ఇస్తున్నాము. అదే విధంగా ఇటుకకు సంబంధించి ఈ రోజు అనేక రకాలైనటువంటి పొట్టు ఏదైతే వుందో, ఆ పొట్టు ద్వారా కూడా లాభం జరుగుతుందనే విషయాన్ని నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ రోజున పదమూడు ధరలకు గిట్టుబాటు ధరల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రాసింది. మీరు ఇచ్చిన నోట్‌లో కూడా పదమూడు ధరల విషయాలు పేర్కొన్నారు. అందులో ప్రధానంగా చెరకు ఎక్కడకు పోయింది? ఈ రోజున ఆంధ్ర ప్రదేశ్‌లో చెరకు రైతులు అనేక రకాలుగా అన్యాయానికి గురవుతూ వుంటే, ఈ ప్రభుత్వం పంపించినటువంటి పదమూడు ధరల విషయంలో, పదమూడు పంటల విషయంలో చెరకు పేరు వుండదు. మన స్పీకరు గారి జిల్లా అయినటువంటి నిజామాబాద్ జిల్లాలో పసుపు రైతులు అనేక రకాల ఆందోళన జరుపుతున్నారు. గతంలో అనేక మార్లు, ఇటీవల, గత సంవత్సరం పాటుగా ఈ పసుపు రైతుల గిట్టుబాటు ధరల విషయంలో ఇదే అసెంబ్లీలో అన్ని పక్షాలూ కోరుతూ వుంటే పసుపుకు సంబంధించినటువంటి గిట్టుబాటు ధరల విషయం అందులో వుండదు. మిర్చికి సంబంధించినటువంటి గిట్టుబాటు ధరల విషయంలో మీరు కేంద్రానికి రాసినటువంటి ఉత్తరంలో వుండదు. ఈ రకంగా ప్రధానమైనటువంటి పంటలను ఈ ప్రభుత్వం విస్మరించడం ఎంతవరకూ న్యాయమో మరి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తెలియజేయవలసిన అవసరం వుంది. ఈ రోజున ధరల నిర్ణాయక కమీషన్ మరి ఏ అంశాలను పరిగణనలోనికి తీసుకొని వరి రైతుకు గిట్టుబాటు ధర ప్రకటించిందో ఈ ప్రభుత్వం ద్వారానే తెలుసుకోవాలని కోరుతున్నాను. వరికి మద్దతు ధర విషయంలో ప్రధాన మంత్రికి పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడైనటువంటి అద్వానీ గారు ఉత్తరం కూడా రాశారు. ఉత్తరం రాయడమే కాదు, మరొకసారి స్వయంగా డెలిగేషన్‌తో వెళ్లి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి గారిని కలిసి వరికి మద్దతు ధర విషయంలో తప్పకుండా న్యాయం చేకూర్చాలని కోరడం జరిగింది. అందులో

మూడు,నాలుగు డిమాండ్స్ గురించి అధ్వానీ గారు ప్రధాన మంత్రి గారిని కోరుతూ చెప్పారు. Immediately rebate relief to all the farmers especially to sugar cane growers in Telangana Area. s విధంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆ రైతుల విషయంలో కూడా, సూసైడ్ చేసుకుంటున్నటువంటి రైతుల విషయంలో న్యాయం జరగాలని చెప్పడం జరిగింది.

ఉ.11.20

అదే విధంగా రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించడంకోసం స్టెబిలైజేషన్ ఫండ్‌ను ఏర్పాటుచేయాలని అద్వానీగారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ బ్యాంకుల విషయంలో కూడా సహాయ సహకారాలందించాలని, రైతులను ఆదుకోవాలని అద్వానగారు కోరారు. ఇప్పుడు రాష్ట్రంలో అన్ని రకాలుగా రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారితో మాట్లాడుతున్నప్పుడు కూడా చెప్పడం జరిగింది. వరికి మద్ధతు ధర పెంచినచో బియ్యం ధరలు పెరిగిపోయి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడతారని సాకులు చెబుతూ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తున్నంది. రైతులకు సంబంధించి గిట్టుబాటు ధర కల్పించాలని అదే స్థాయిలో పేద ప్రజలకు సంబంధించి బియ్యం గానీ, ఇతర ఉత్పత్తులను గానీ నిత్యావసర వస్తువులన్నింటినీ సరైన ధరలకు ప్రజలకు అందించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంమీద ఉంది.

మన దేశంలో రైతులకు వ్యవసాయంకోసం ఇస్తున్న సబ్సిడీ కేవలం 2.7 శాతం మాత్రమే. అనేక విధాలుగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మన పొరుగుదేశమైన పాకిస్తాన్ వ్యవసాయోత్పత్తులపై 25 శాతం రైతులకు సబ్సిడీ ఇస్తున్నది. మరొక పొరుగుదేశమైన బంగ్లాదేశ్ 25 శాతం సబ్సిడీ ఇస్తున్నది. అగ్రదేశమైన అమెరికా రైతులకిస్తున్న సబ్సిడీ 28 నుంచి 80 శాతం వరకు ఉంది. జపాన్ 84 శాతంవరకు సబ్సిడీ ఇస్తున్నది. అభివృద్ధి చెందిన దేశాలు వ్యవసాయ రంగాన్ని, రైతులు పండించిన పంటకు అంత పెద్దఎత్తున సబ్సిడీ ఇస్తుంటే మన దేశంలో వరి రైతుకు గిట్టుబాటు ధర కల్పించమంటే ఈ ప్రభుత్వం గిలగిలలాడిపోడుతున్నది. రైతుల పట్ల ఈ ప్రభుత్వాలకు ఎంత ప్రేమ ఉందో చూపించాల్సిన అవసరముంది.

మద్ధతు ధర రాని కారణంగా వరి పండించే రైతులకు రుణాలివ్వవద్దని బ్యాంకర్సుకు ప్రభుత్వం పరోక్షంగా హెచ్చరిస్తుంది. ఇది వాస్తవం కాదా? మన వ్యవసాయ మంత్రిగారున్నారు. వారేమన్నారంటే వరి వేసినట్లయితే తల్లి పాల నుంచి రక్తం త్రాగినట్లు అని హెచ్చరించారు. వరికి గిట్టుబాటు ధర ఇవ్వలేమని, గోధుమకు మాత్రమే ఇస్తామని పరోక్షంగా హెచ్చరించినట్లు కనిపిస్తుంది. వరి పండించే రాష్ట్రాలు మనదేశంలో పన్నెండు ఉన్నాయి. మన ముఖ్యమంత్రి వరి పండించే రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి సమిష్టిగా కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి, ఈ రాష్ట్రాలకు ప్రధానమైన వ్యవసాయ రంగాన్ని, మెజారిటీ రైతులను ఆదుకోవడంకోసం ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ గిట్టుబాటు ధర విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా, అలక్ష్యంగా వ్యవహరించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలే కారణం .

మన రాష్ట్రం నుంచి ఎనిమిది మంది కేంద్ర మంత్రులున్నారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి 36 మంది పార్లమెంటు సభ్యులున్నారు. మెజారిటీ సంఖ్యలో పార్లమెంటు సభ్యులను ఎన్నుకుని పంపిస్తే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇస్తున్న ప్రాధాన్యం ఏమిటో, మన రాష్ట్ర రైతాంగాన్ని ఏవిధంగా ఆదుకుంటున్నారో చెప్పాలి. మన రాష్ట్రంనుంచి మంత్రులుగా శ్రీ జైపాల్‌రెడ్డిగారు,శ్రీమతి రేణుకా చౌదరి, సుబ్బరామిరెడ్డి, పల్లంరాజు,

పురంధరేశ్వరి, పనబాక లక్ష్మి, దాసరి నారాయణరావు ఉన్నారు. మన రాష్ట్రంనుంచి రాజ్యసభకు ఎన్నికైన శ్రీ జైరాం రమేష్‌గారున్నారు. మన రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవడంకోసం వారందరూ ప్రయత్నం చేయాలి కానీ వారు అక్కడ మద్ధతు ధర గురించి మాట్లాడడంలేదు.

రేపటి నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులందరూ కలిసి రాష్ట్ర హక్కులకోసం, రాష్ట్ర రైతాంగంకోసం రాజకీయాలకు అతీతంగా పోరాటం సాగించాలి. ముఖ్యమంత్రిగారు రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులందరితో స్వయంగా ఈ విషయంలో మాట్లాడాలని కోరుతున్నాను. పార్లమెంట్ సభ్యులు వరికి మద్ధతు ధర విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలి, పార్లమెంట్‌ను స్తంభింపజేయాలి. రాష్ట్ర శాసనసభలో కూడా వరికి మద్ధతు ధర విషయంలో తీర్మానం చేద్దామని ముఖ్యమంత్రిని కోరుతున్నాను. రైతుల హక్కుల పరిరక్షణకోసం ప్రయత్నం చేయాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారు పదే పదే జలయజ్ఞం గురించి మాట్లాడుతున్నారు. జలయజ్ఞంద్వారా ప్రాజెక్టులు నిర్మిస్తాం, రైతుల జీవితాలలో వెలుగు వెలిగిస్తాం అంటున్నారు. ప్రాజెకుల క్రింద వరి పండించే రైతులు, బోరు బావులు, చెరువులక్రింద వరి పండించే రైతులు వరికి గిట్టుబాటు ధర రాకపోవడంతో మీరు నీరు ఇచ్చి ఏమి ప్రయోజనం? కరవుకాటకాలతో రైతులు ఇబ్బందులకు గురవుతూ ఎంతో కష్టపడి వరి పండిస్తే , పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోతే మీరు ప్రాజెక్టులు కట్టినా రైతులకు ప్రయోజనం ఏమిటి? ఉచిత విద్యుత్ రైతులకిస్తున్నా లాభం ఏమిటి? కావున ఈ విషయాల గురించి ప్రభుత్వం ఆలోచించాలి. రైతులు రాత్రనక, పగలనక చెమటోడ్చి పంటలు పండిస్తే పంటలకు గిట్టుబాటు ధరలు రాకపోతే రైతుల పరిస్థితి ఏమిటో ఒకసారి ఆలోచించాలి. వేరుశనగ పండించే రైతుకు ఖర్చులు ఎలా పెరిగాయో చూడండి.

నిత్యావసర వస్తువుల ధరలు ఏ రీతిన పెరుగుతున్నాయో, రైతుల ఉత్పత్తులకు కూడా అదే స్థాయిలో గిట్టుబాటు ధరలు కల్పించి రైతులకు న్యాయం చేయాలి. ప్రభుత్వం తప్పకుండా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. వ్యవసాయక దేశమైన భారతదేశంలో అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్‌లో రైతులను రక్షించుకోవాలి, ఆదుకోవాలి. కానీ రాజకీయ రథచక్రాలకింద, ప్రభుత్వ నిర్లక్ష్య నీడలో రైతులు గిలగిలా కొట్టుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. రైతుల్లో ఐకమత్యం లేదు, సంఘటితంగా ఉండరు. రాజకీయ పార్టీలు అన్ని కూడా రైతులతో చెలగాటం ఆడుతున్నాయి. మన దేశంలోని అత్యధికులు రైతాంగం అయినా కూడా రైతులకు న్యాయం జరగడంలేదు. కావున రాజకీయ పార్టీలు, ప్రభుత్వం ఈ దిశలో ఆలోచించి రైతాంగానికి న్యాయం చేసే విధంగా ప్రయత్నం చేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇప్పుడు రైతులు, రైతు సంఘాల నాయకులు ఆందోళన చేస్తున్నారు. ఆ ఉద్యమం తీవ్రతరం చేయాలి. రైతు సంఘాల నాయకులు రాష్ట్ర బంద్‌ను ప్రకటించాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఆ పరిస్థితి రాకముందే, రైతుల ఉద్యమం తీవ్రం కాకముందే రైతాంగం రోడ్ల మీదకు రాకముందే, ప్రభుత్వ వ్యవస్థను స్తంభింప చేయకముందే ఈ ప్రభుత్వం రైతులకు పంటలకు గిట్టుబాటుల ధరల విషయంలో రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో చర్చకు వచ్చే విధంగా చేయవలసిందిగా ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రకటన (14.11.07 తేదీ నాడు పరిశీలనలోనికి తీసుకునే బిల్స్ గురించి)

MADAM DEPUTY SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting on Wednesday, the 14th November, 2007 and the amendments to the Bills will be received up to 5.00 P.M. to-day.

1. The Andhra Pradesh Horticultural University Bill, 2007 (L.A.Bill No. 23 of 2007)
2. The Andhra Pradesh Metropolitan Planning Committee Bill, 2007 (L.A.Bill No.24 of 2007)
3. The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2007. (L.A.Bill no. 25 of 2007)
4. The Andhra Pradesh Chit Funds (Amendment) Bill, 2007 (L.A.Bill 26 of 2007)
5. The Andhra Pradesh Value Added Tax (Fourth Amendment) Bill, 2007 (L.A.Bill 21 of 2007)
6 The Andhra Pradesh Value Added Tax ((Fourth Amendment) Bill, 2007 (L.A.Bill no.22 of 2007)
7. The Andhra Pradesh Value Added Tax (Fifth Amendment) Bill, 2007 (L.A.Bill no.27 of 2007)
8. The Andhra Pradesh Value Added Tax (Sixth Amendment) Bill, 2007 ((L.A.Bill No.28 of 2007)
9. The Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas (Amendment ) Bill, 2007, (L.A.Bill No. 20 of 2007)

ఉ. 11.30

శ్రీ పి. శశిధర్ రెడ్డి(మెదక్) : దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర వహించే వారు రైతులు అనే విషయం మరొక్కసారి గుర్తు చేసుకుంటూ, ఎండనక, వాననక .....

( అంతరాయం )

గౌరవ ఉపసభాపతి : శశిధర్ రెడ్డి గారు 5 నిమిషాలు మాట్లాడండి.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : అధ్యక్షా, పదినిమిషాలు మాట్లాడతాను. రేయనక, పగలనక, పొలమనక, పుట్రనక రేయింబగళ్లు ఆరుగాలము కష్టపడే వరి రైతుకు ఆ మాత్రం గిట్టుబాటు ధర కల్పించింది కూడా ఈ కాంగ్రెస్ పార్టీయే అని మరొక్కసారి గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా 2004లో ఉన్నటువంటి ధర రు. 580 అయితే, 2007 లో మొన్నటికి మొన్న రు. 725గా వుంది. మొన్ననే నేను 3 లోడ్‌ల వడ్లను కూడా అమ్మిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. వరికి ప్రస్తుతం వున్న ధర ఏ మాత్రం కూడా సరిపోదు. అయినప్పటికి పెరుగుతున్నటువంటి పురుగు మందులు మరియు ఎరువుల ధరలు వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రిగారు, ప్రధాన మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లే విషయం మరొక్కసారి మీ ద్వారా ఈ సభలో వున్నటువంటి వ్యవసాయ శాఖా మంత్రి గారికి మనవి చేస్తున్నాను. సభలో ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసి ఆ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్లి వరికి కనీసం వెయ్యి రూపాయలైనా మద్దతు ధర వుండేట్లు చూడాలని మీ ద్వారా కేంద్రాన్ని కోరుతున్నాను. అదే విధంగా వరి తరువాత మూడవ ప్రధానమైన పంట చెరకు. కానీ ప్రస్తుతం చెరకు ధర రైతుకు ఏ మాత్రం గిట్టుబాటుగా లేదు. గత సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన చొరవతో టన్నుకు రు. 1175 యిప్పించిన విషయాన్ని మరొకసారి గుర్తు చేస్తూ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చెరకుకు కూడా కనీసం రు. 500 టన్నుకు వుండేట్లు చూడాలని కోరుతున్నాను. రైతులు

గౌరవప్రదమైన రీతిలో జీవితాన్ని గడిపే విధంగా, తమ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర పొందడానికి వీలుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఈ గిట్టుబాటు ధర కల్పించే విషయంలో ముఖ్య పాత్రను పోషిస్తారని ఆశిస్తున్నాను. రైతులు పండించే ప్రతి పంటకు, ప్రతి ఎకరానికి దాదాపు ప్రతి సంవత్సరం 30 శాతం నుంచి 40 శాతానికి వ్యయం పెరుగుతూ వుంది. కానీ దానికి అనుగుణంగా గిట్టుబాటు ధర కూడా పెరిగితే చాలా బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఈ ప్రభుత్వం దళారుల బారి నుంచి రైతులను కాపాడటానికి ఇందిరా క్రాంతి పథకము ద్వారా అనేక ప్రాంతాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, జొన్న, మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేసినటువంటి ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి వుంది. గత ప్రభుత్వం యొక్క రైతు వ్యతిరేక విధానాల వల్ల ఈ రోజు రైతు గిలగిలలాడిపోతున్నాడు. ఏనాడు కూడా వారు ఇరిగేషన్‌పై శ్రద్ధ వహించ లేదు, ఏనాడు కూడా రైతుల ఉత్పాదకాలకు సరైన గిట్టుబాటు ధర కల్పిద్దామని ఆలోచించని ఆ ప్రభుత్వ విధానాల వల్ల రైతులకు ఈ దుస్థితి ఏర్పడింది.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి (ముషీరాబాద్): ఏ ప్రభుత్వ విధానాల వల్ల ?

శ్రీ పి. శశిధర్ రెడ్డి : ఇంకే ప్రభుత్వం, గత తెలుగు దేశం ప్రభుత్వం, ముఖ్యంగా గత ప్రభుత్వ అనిశ్చిత పరిస్థితి గమనించే ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని, ఈ రాష్ట్ర అపర భగీరథుడు రాజశేఖర రెడ్డిగారు ప్రతి పంట యొక్క ఉత్పత్తి ఖర్చును తగ్గించడానికి ఉచిత విద్యుత్తును ఇచ్చినటువంటి విషయం మరొక్కసారి గుర్తు చేస్తున్నాను. ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసుకుని, పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత, ముఖ్యంగా వ్యవసాయానికి సంబంధించి, వ్యవసాయదారుల రుణాల కోసం వడ్డీ రేట్లను గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా 7 శాతం తగ్గించి, వారు సహకార బ్యాంకులకు చెల్లించవలసిన బకాయిలు సకాలములో తిరిగి చెల్లిస్తే దానికి 5 శాతం తగ్గించినటువంటి ఘనత ఈ ప్రభుత్వానిది అని గుర్తు చేస్తున్నాను. కేవలం కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థం కొరకు, రాజకీయం చేయడం కొరకు వరికి మద్దతు ధర గురించి మాట్లాడటం చూస్తే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా అన్పిస్తుందనే విషయం మీ ద్వారా గుర్తు చేస్తున్నాను. వ్యవసాయం దండుగ అని కొందరు, తిన్నది అరక్క రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మరొకరు ఈ రోజు వరి గురించి, ఇంకా వివిధ రకాల ఉత్పాదకాల గురించి మాట్లాడటం చాలా విడ్డూరంగా వుంది. చివరిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే వ్యవసాయ ఉత్పాదకాల ధరలు చూస్తే అన్నీ కూడా 2004 లో ఉన్నటువంటి ధరలు, ఇప్పుడు 2007లో ఉన్నటువంటి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. మందులు, వ్యవసాయ ఉత్పత్తులకు కావలసిన ఇతర ముడిసరుకుల ధరలు పెరిగాయి కాబట్టి, వరికి మాత్రం నూటికి నూరు శాతం ధర వచ్చేలా ప్రధాన మంత్రిగారి దృష్టికి ఇంతకు ముందు ఏ విధంగా ముఖ్యమంత్రిగారు తీసుకువెళ్లారో, అదే విధంగా యావత్ ఆంధ్రప్రదేశ్ 12 వ శాసన సభ ఏకగ్రీవ తీర్మానము చేసి రు. 1000 ఖచ్చితంగా మద్దతు ధర వుండేట్లు చూడవలసిందిగా కోరుతూ ముగిస్తున్నాను. జైకిసాన్.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు) : అధ్యక్షా, ఇప్పటికి 3 రోజుల నుండి రైతుల పంటలకు గిట్టుబాటు ధరల గురించి చర్చ జరుగుతోంది. మాట్లాడిన మన పెద్దలందరూ రేట్లు పెరగాలి, పెంచాలనేటువంటి డిమాండును సభ ముందు వుంచుతున్నారు. చాలా సంతోషం. అట్లాగే ముఖ్యమంత్రి గారు కూడా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారు అనే విషయం కూడా సభలో ప్రస్తావనకు వస్తున్నది. కానీ విషయాన్ని సూటిగా కాకుండా ఎవరి ధోరణిలో వారు మాట్లాడుతూ, ఈ విషయాన్ని రాజకీయం చేయడం ఇక్కడ మనకు కనపడుతోంది. ఈ విషయాన్ని అందరం కలిసికట్టుగా మంచి సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వాన్ని

ఒప్పించి గాని, లేదా రాష్ట్ర ప్రభుత్వమే ధైర్యం చేసి గాని రైతులను ఆదుకోవలసినటువంటి అవసరం ఎంతైనా వుంది. ఆ విధంగా చేయాలని చెప్పి నేను డిమాండ్ చేస్తున్నాను. ఇకపోతే, ఈ విషయాన్ని డైవర్ట్ చేస్తున్నటువంటి రాజకీయ అంశాలు, రాజకీయంగా మాట్లాడుతున్నటువంటి ప్రసంగాలు చాలా బాధాకరంగా, ఇబ్బందికరంగా వుంటున్నాయి. ఈనాడు మనం చూస్తున్నాం, ఒకనాడు ప్రజల వద్దకు పాలన అనే ప్రభుత్వం ఉండేది. ఇప్పుడు ప్రజాపథం కార్యక్రమాలు నిర్వహిస్తున్నటుంటి ప్రభుత్వం వుంది. ఒకనాడు జన్మభూమి కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వం వుండేది. ఇప్పుడు జలయజ్ఞం అనేటువంటి ప్రభుత్వం వుంది. కానీ నిజంగా ప్రజలకు లబ్ధి చేకూరేదిగా వుండే కార్యక్రమాలు ఎక్కడా కనపడటంలేదు. ధనవంతులకే లబ్ధి చేకూరేలా కార్యక్రమాలు వున్నాయి. ప్రజల దగ్గరకు వచ్చిన తరువాత, రైతుల దగ్గరకు వచ్చిన తరువాత అసలు వాళ్ల బాధలు ఏమిటో, వాళ్ల సమస్యలు ఏమిటో అర్థం చేసుకున్నట్లుగా లేదని నాకు అనిపిస్తుంది. రైతుల బాధలు, పేదల బాధలు తెలియాలంటే నాకు అనిపిస్తోంది, మన మంత్రివర్గంలో వారికి, మన సభ్యులందరికి ఒక ఎకరం భూమిని కేటాయించి దానిలో పంట పండించేటట్లుగా ఒక కార్యక్రమాన్ని ప్లాన్ చేసి, అప్పుడు చెబితే దానిలో ఎంత పంట పండిస్తారో, ఎంత ఖర్చు అవుతుందో, రైతులకు ఎంత భారం అవుతుందో అప్పుడు అర్థం అవుతుంది అని నాకు అనిపిస్తుందని చెబుతూ నేను మీ ద్వారా ప్రభుత్వానికి సలహా యిస్తున్నాను. అట్లాగే ఈ రోజు అతివృష్టి, అనావృష్టితో సతమతమౌతున్న పరిస్థితి వుంది.

ఉ.11.40

అతి వృష్టి, అనావృష్టి తోటి సతమతమవుతున్న పరిస్థితి. ఒక ఎకరం పొలము దున్ని నాటు వేయడానికి రు.5000 ఖర్చు అవుతుంది. దానికి కావలసిన మందులు ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ ఈ అన్నింటిని లెక్కిస్తే దాదాపు రు.3000 నుండి రు.4000 వరకు అవుతుంది. మనము వేసే మందులను బట్టో వాతావరణమును బట్టో విపరీతమైన జబ్బులు వచ్చి, ఆ జబ్బుల నుండి పైరును కాపాడు కోవడానికి రైతు ఎంతో బాధ పడవలసి వస్తుందో అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. అంత కష్టపడి ఖర్చు పెట్టి పంట పండిస్తే, రైతుకు కనీసం అప్పులు తీరుతున్నాయా అంటే, అప్పులు తీరక పోగా అప్పులు మిగులు తున్నాయి. గడ్డితో సహా లెక్క వేస్తే రైతుకు అప్పులు మిగులుతున్నాయి తప్ప ఆదాయం మిగలడం లేదు. ఈ పరిస్థితులలో రైతును ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఇంతకుముందు ప్రభుత్వంలో నిజంగానే 9 సంవత్సరాల కాలం అనావృష్టి వలన ఎండా కాలం వర్షాకాలం ఒకేతీరు అయిపోయింది. అప్పుడు ఆవిధంగా ప్రజలు ఇబ్బందులకు గురైనారు. ప్రస్తుతం రాజశేఖర్ రెడ్డి గారు అపర భగీరథుడు కాబట్టి మరి ఈ వర్షాలు ఎక్కువ పడుతున్నాయా ఏమిటో తెలియదు. కాని విపరీతమైన వర్షాలు పడి దెబ్బమీదదెబ్బగా రైతులను ఎంత కృంగతీస్తున్నాయో. ఎంత నష్ట పెడుతున్నాయో మనము అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. ఈ పరిస్థితిలో రైతును ఆదుకోవడం కోసం ఏమి చేయాలనే ఆలోచన చేయాల్సిన భాద్యత ప్రభుత్వం మీద వుంది. మనమందరం కలసి దానికి చేయూతనివ్వవలసిన అవసరం వుంది. ఈ రోజు ప్రత్తి రేటు రు.1600 నుండి రు.1700, మొక్క జొన్న రు.300 నుంచి రు.400, వేరుశనగ రు.800 నుంచి రు.900 తో రైతు దగ్గర నుండి వ్యాపారస్థులు కొంటున్నారు. రైతు ఇంత కష్టపడి పండిస్తే రైతు దగ్గర పంట వున్నప్పుడు ఈ రేట్ల వుంటాయి. వ్యాపారస్థులు కొనుక్కున్న తరువాత విపరీతంగా రేట్లు పెంచేస్తారు. విపరీతంగా రేట్లు పెరిగి సామాన్యునికి నిజంగానే ధరలు అందుబాటులో ఉండడం లేదు. ప్రభుత్వం ఒక ప్రక్కనుంచి మన ప్రధాన మంత్రి గారు కూడా ఇట్లా రేట్లు పెంచుకుంటూ పోతే సామాన్యుని పరిస్థితి ఏమిటి అని అన్నారు. నిజంగానే మనం రైతు భారాన్ని తగ్గించడం కోసం రైతును ఆదుకోవడం కోసం రేట్లు పెంచితే, సామాన్య ప్రజలందరు మాకు కొనుగోలు శక్తి లేదని అంటున్నారు. మనము రైతును ఆదుకోవడానికి వారు పండించిన పంటకు

గిట్టుబాటు ధర పెంచుతూ. తనకు కావలసిన ఎరువులు, వ్యవసాయ సామగ్రినంతటిని సబ్సిడీతో సప్లై చేసి. అదే సమయంలో రైతు దగ్గర నుంచి వ్యాపారస్థులు కొనుగోలు చేసిన తరువాత వ్యాపారస్థులు దగ్గరనుంచి మళ్లి కొనుగోలు చేసేటప్పుడు. వ్యాపారస్తుల దగ్గర ఎంత రేటు వుండాలనేది ప్రభుత్వం ఎందుకు నిర్ధారించదు. దానిని ఎందుకు అమలు చేయించరు, అట్లా చెయ్యాలి. అట్లా చేసినప్పుడు రైతు దగ్గర ఎంత రేటుకు ధాన్యం, ప్రత్తి ఇవన్నీ కొంటున్నారో. మళ్లి ప్రజలకు ఏ రేటులో సరఫరా చేయాలనే విషయం ప్రభుత్వాలు నిర్ణయించి ఆ విధంగా అమ్మాలి. ధరలు పెరుగిపోతున్నాయి, ధరలు తగ్గించాలనే ఆందోళనలు జరుగుతున్నాయి. ధరలు పెరగుతున్న క్రమంలో, ప్రజల ఇబ్బందులు మనం చూస్తున్నాం. అయితే రైతు దగ్గర పంట వున్నప్పుడు ఒక రేటు అవతలకు పోయిన తరువాత మరో రేటు. ఆ తరువాత ప్రజలు కొనుక్కునేటప్పుడు మరో రేటు. ఎట్లా పెరుగుతుంది? దానికి హద్దు ఆపు లేని పరిస్థితిని గమనంలో వుంచుకొని, రైతుకు ఇచ్చే సబ్సిడీలు అన్నీ సక్రమంగా ఇస్తూ. రైతుకు కావలసిన గిట్టుబాటుధరలను న్యాయమైన పద్ధతిలో అమలు చేస్తూ. వ్యాపారస్థుల దగ్గర నుంచి మళ్లీ సామాన్య ప్రజలు కొనుక్కునేటప్పుడు ఎంత ధర వుండాలనేది నిర్ధారించవలసిన అవసరం వుంది. మనం క్వింటా వడ్లకి వెయ్యి రూపాయలు అడుగితే, దీని వల్ల సామాన్యుని మీద భారం పడుతుంది అనే ఆలోచన అది కరక్ట్ కాదు. ఈ రోజు బియ్యం రేటు కిలో రు.20 నుండి రు.22 అమ్ముతున్నారు. మనము వడ్లను రెండు బస్తాలను కొంటే ఒక క్వింటా బియ్యం అవుతుంది, అట్లా రు.1000, రు.2000 కావచ్చు. కాని ఇప్పటికే కిలో బియ్యం రు.22 రు.23 బియ్యం అమ్ముతున్నారు. మామూలు బియ్యం కూడా విపరీతమైన రేటుకు అమ్ముతున్నారు. మిర్చి రేటు రైతు దగ్గర నుంచి కొనేటప్పుడు క్వింటాకి రు.2000, రు.3000 లకు కొంటున్నారు. రైతు దగ్గర నుంచి కొనుగోలు చేసిన తరువాత వ్యాపారస్తుల దగ్గిరినుంచి సామాన్య ప్రజలు కొనేటప్పుడు ఎంత రేటు పెరిగింది ఎంత రేటు ఎదిగింది, అందనంత, చేతగానంత, సతికలపడే పరిస్థితి నెలకొంది. ఇటువంటి పరిస్థితులు నెలకొంటున్న విషయంలో ప్రభుత్వాలు సామాన్య ప్రజలను, రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. రైతాంగానికి సామాన్యులకు సమానమైన న్యాయం జరగేటట్లుగా చూడాల్సిన భాధ్యత వుంది. ఆ విధమైన పద్దతులో రైతులను ఆదుకొనేందుకు రైతు ఉత్పత్తులకు గిట్టుబాటుధర ఇవ్వడానికి ఆలోచన చేయాలి. సభలో ప్రభుత్వం నుంచి మాట్లాడిన పెద్దలు రేట్లు పెరగాలంటున్నారు. ప్రతిపక్షం నుంచి మాట్లాడిన పెద్దలు రేట్లు పెరగాలంటున్నారు. సంతోషం, ఈ మాటను అందరం కలిసి అమలు చేయించేటట్లుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే విధంగా ప్రయత్నం చేయాలి. అందరి డిమాండ్ ఏమిటంటే, ఒక వేళ కేంద్రం అంగీకరించకపోతే, అందరం ఐకమత్యంగా వెళ్లి, ప్రధాన మంత్రిని కలిసి, వాటిని సాధించేడానికి ప్రయత్నం చేద్దామంటున్నారు. అట్లాటి ఆలోచన చేయండి, అట్లా చేసి ప్రధాన మంత్రిని, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రైతును ఆదుకోవలసిన అవసరం వుంది. ఇంతకు ముందు చెప్పిన రేట్లు వరికి సంబంధించినది. ప్రత్తి పరిస్థితి చూసినప్పుడు, ప్రత్తిది మరీ పరేషాన్ వుంది. రైతులు ఎకరానికి రు.5000 నుండి రు.6000 ఖర్చు పెడితే 2 నుండి 3 క్వింటాలు పండే పరిస్థితి వుంది. ఈ సంవత్సరం పరిస్థితి ఏమిటంటే చెట్టు ఇప్పుడే ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. మంచి కాపుమీద వర్షం కురవడం వల్ల పూత మరియు కాయంతా రాలిపోయింది. ఒక్క క్రాపే వచ్చేసింది, ఆ క్రాపే ఇప్పుడు తీసుకుంటున్నారు. చెట్లంతా ఎండిపోయాయి ఇక మొలకెత్తదు. ఎప్పుడైనా ప్రత్తి చేను మార్చి, ఏప్రిల్ దాకా నీళ్లు పెట్టుకుంటే, అదనంగా రెండు, మూడు క్రాపులు వచ్చేది ఆ విధంగా లాభం వుండేది. కాని ఈ సంవత్సరం ఏ ప్రాంతానికి పోయిచూసినా ప్రత్తి చేను ఎండిపోయింది. చివరి క్రాపే అన్నట్లుగా వుంది. ఆపత్తులో రైతులు బాగా నష్టపోయి వున్నారు వారిని ఆదుకొనేందుకు ప్రభుత్వం న్యాయమైనటువంటి పద్దతిలో చర్య తీసుకోవాలి. వరికి రు.1000, ప్రత్తికి రు.3000, కందులు, పెసలు రు.3000, మొక్కజొన్న, రు.800, వేరు శనగ రు.1500 లతోటి ఈ విధంగా రేట్లు రైతులకు గిట్టుబాటు అయ్యేటట్లు చూడాలని, సి.పి.ఐ

(యం.ఎల్) పార్టీ తరపున డిమాడ్ చేస్తున్నాను. ఈ విధమైన పద్ధతిలో రైతులను ఆదుకున్నట్లైతే ప్రజలు సంతోషిస్తారు. ఆకలి దప్పులు లేని జీవితాలు గడపడానికి అవకాశం వుంటుంది. వాళ్లకు ఇంకా మనం ఏమీ సమకూర్చలేకపోతున్నాము. పంట పండించడానికి కావలసిన సౌకర్యాలు కల్పించలేక పోతున్నాం. వారి పంటలకు కావలసిన నీటిని అందించలేక పోతున్నాం. ప్రాజెక్టులంటున్నారు, ప్రాజెక్టులు చేస్తున్నాం అంటూనే, ఎక్కడ, ఎంత అనేది చూస్తే. ఇంకా ఎక్కువ ప్రాంతాలలో ఎక్కువమందికి వున్న కొద్ది భూములలో నీరు లేక, ఎండకి ఎండిపోయి, వానాకాలంలో, ఎక్కువ వానలు పడి చెడిపోయి. ఈ పరిస్థితులలో రైతులను ఆదుకోవడం కోసం అందరు ఆలోచించాలి. అందరు చేసే డిమాండ్ ఖచ్చితంగా అమలు చేసేటట్లు కేంద్రాన్ని ఒప్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోక పోతే, రాష్ట్ర ప్రభుత్వం దానిని భరించి, ఆ విధమైన పద్ధతిలో రైతులను ఆదుకోవాలి. సామాన్య ప్రజలు కూడా విపరీతమైన రేట్లు పెరగి, ఇబ్బందులకు గురికాకుండా వుండే విధంగా. రేట్లను కంట్రోల్ చేసేటువంటి ఒక సమగ్రమైన జి.ఒను చట్టాలను తీసుకురావలసినటువంటి అవసరం వుందన్న విషయాన్ని, ఈ సందర్భంగా తమ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మందాడి సత్యన్నారాయణ రెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, నాకు అయిదు నిమిషాలు మీరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈ రోజు అనేక విషయాలలో భిన్నాభిప్రాయాలు వివిధ పార్టీల మధ్య వున్నా. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు అందులోను ప్రధాన పంటలైన వరి, చెరకు, వేరు శనగ, మొక్క జొన్న, ప్రత్తి ఈ ప్రధాన పంటల ధర విషయంలో అన్నీ రైతు సంఘాలు, అన్నీ పార్టీలు ముక్తకంఠంతో డిమాండు చేస్తున్న సందర్భంలో. ఒక ఏకాభిప్రాయం మన రాష్ట్రంలో నెలకొన్నది. లక్షలాది మంది రైతులు అందరు కలసికట్టుగా అడుగుతున్నారు మద్దతు , ధరలు పెరగక పోతాయా అని ఎదురుచూస్తున్నారు, ఎన్నడు మద్దతు ధరలు పెరగాలి మా కరువు ఎన్నడు తొలగాలి , మా పరువు ఎన్నడు నిలస్తది. అని రైతాంగం కొండత ఆశతో ఎదురుచూస్తూ దీనావస్తలో వున్నారు.

ఉ.11.50

వరికి ధర పెరిగేదెన్నడో
సిరులు కలిగేదెన్నడో
ఎండావానలకోర్చి కండలు కరిగించి
బండచాకిరీ చేసి, దండిగా పండిస్తే
అంగట్లో పంటలకు గిట్టుబాటు ధర రాదు
ఆరుగాలం చేస్తే .......... ఆరుగాలం చేస్తే
ఎవరికీ దయరాదు

ఇది రైతుల గోడు. నేను ఒక రైతుగా, రైతు ప్రతినిధిగా మీతో అంటున్నాను అమ్మా. మీ ద్వారా ప్రభుత్వానికి మిగతా ప్రతిపక్ష నాయకులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. మనమంతా కలిసి పోరాడాలి. రాజకీయ ద్వేషాలు, విద్వేషాలు, రాగద్వేషాల్ని ప్రక్కన పెట్టి, రైతు ప్రయోజనాల్ని కాపాడాలి. అయితే ఈ సందర్భంలో అన్ని పార్టీల వాళ్లు అడుగుతున్నారు ఈ మధ్యన పదే పదే --గోధుమకు ఇచ్చిన ధరను మాకెందుకు ఇవ్వరు అని. గోధుమ ధరతో మనమెందుకు పోల్చుకోవాలి అనేది నా వ్యక్తిగత అభిప్రాయం. నిజంగా పోల్చుకోవలసి వస్తే,

పారిశ్రామికోత్పత్తుల ధరలతో వ్యవసాయోత్పత్తుల ధరలను అనుసంధానం చేయాలని అడుగుదాం. ఎక్కడో పెరిగే గోధుమ ధరతో మనకెందుకు? మన దగ్గర పండేదా ఏమైనా అది. ఎందుకు పోల్చుకుంటారు? బంగారంతో పోల్చుకోవాలి. బంగారం ధరతో మా మొక్కజొన్న, మా పత్తి, మా వరి, మా చెరుకు ధరలను మీరు అనుసంధానం చేయండి.

నా పెండ్లినాడు మా మామ మా భార్య తల మీద తులం బంగారం పెట్టాడు. అప్పుడు, మూడు క్వింటాళ్ల ధాన్యం అమ్మితే, తులం బంగారం వచ్చింది. అప్పుడు తులం బంగారం రూ. 40, 36 లు ఉండే. నా బిడ్డ పెళ్లినాడు, నేను పది క్వింటాళ్ల వడ్లు అమ్మితే తులం బంగారం వచ్చింది. ఇప్పుడు నాకు ఇద్దరు మనవరాళ్లు. ఈ సంవత్సరమో, వచ్చే సంవత్సరమో పెళ్లి చేయాలి. ఇప్పుడు నేను ఎన్ని క్వింటాళ్లు వడ్లు అమ్మితే తులం బంగారం వస్తుంది? మా మామగారు అమ్మిన మూడు క్వింటాళ్లే నేను కొలుస్తా. మూడు క్వింటాళ్లకు ప్రభుత్వం ఇప్పిస్తాదా నాకు తులం బంగారం ? నేనెందుకు అంటున్నాను అంటే మేడమ్, పారిశ్రామికోత్పత్తుల ధరలు ఏ దామాషా ప్రకారంగా పెరుగుతున్నాయో, ఆ దామాషా ప్రకారంగా వ్యవసాయోత్పత్తుల ధరలు పెరిగిన నాడే ఈ దేశంలో రైతాంగానికి గౌరవప్రదమైన జీవితం ఇవ్వగల్గుతారు.

ఇప్పుడు చూడండి మేడమ్ నన్ను. నా మీద ఒక కండువా, మూడు మీటర్ల లాల్చీ, 8 మీటర్ల ధోతి, దాని లోపల రెండు మీటర్ల బనీన్, ఇవన్నీ ఊడబెరికి తరాజులో పెడితే, కిలో అవుతుంది, లేకపోతే రెండు కిలోల పత్తి అనుకోండి. రెండు కిలోల పత్తికి రూ.50 లు. కాని నేను వేసుకున్న ఈ ధోతికి రూ.500, లాల్చీకి రూ.400, బనీన్‌కు రూ. 200, కండువాకు రూ.200 లు . ఎన్ని అయ్యాయి అమ్మా? పత్తి పండించిన రైతుకి రూ. 50 లు గతి లేదు. ఈ బట్టలు కొనుక్కొంటే రూ. 1200 అవుతుంది. ఎక్కడికి పోతున్నది ఇదంతా? ఎంత దోపిడీకి గురవుతున్నాడు రైతు? ఒక కిలో మొక్కజొన్నకు రైతుల చేతికి వచ్చేది ఆరేడు రూపాయలు. అయితే మొక్కజొన్న పేలాలకు పాప్‌కార్న్ అని ఇంగ్లీషు పేరు పెట్టి వాడు బస్సాండుల్లో రూ. 50 లకు పేలాలు అమ్ముతున్నాడు. నక్కల్ని గొట్టి, కుక్కల్ని గొట్టి, రాత్రింబగళ్లు కాపలా కాచి, దొంగల్ని కొడితే, నాకు వచ్చేది ఏడు రూపాయాలా? వ్యవసాయానికి అనేక సమస్యలు ఉన్నాయి. కరవులు ఉన్నాయి. కరెంటు కష్టాలున్నాయి, ప్రకృతి వైపరీత్యాలున్నాయి. కల్తీ మందులు ఉన్నాయి. కల్తీ ఎరువులున్నాయి. ఈ సమస్యలు అనేకం ఉన్నాయి. అయితే మనం ప్రధానంగా ధరల సమస్య గురించే మాట్లాడుకుంటున్నాము కాబట్టి నేనంతా ధరలను దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాను. కాబట్టి ఈవేళ కోరవలసింది పారిశ్రామికోత్పత్తుల ధరలతో వ్యవసాయోత్పత్తుల ధరల్ని అనుసంధానం చేయాలని. అదొకటి.

ఇంకొకటి మేడమ్. పారిశ్రామికోత్పత్తుల ధరల్ని ఉత్పత్తిదారుడే నిర్ణయిస్తాడు. వాడి పెట్టుబడి, పెట్టుబడికి వడ్డీ, యంత్రాంగం తరుగుదల, కరెంటు ఖర్చులు, జీతాలు, లాభాలు, గవర్నమెంట్ ట్యాక్స్‌లు --ఇవన్నీ కలుపుకుని ఎంతకు అమ్మితే లాభం వస్తుందో వేసుకుని తన వస్తువుల్ని బజారులో అమ్ముకుంటున్నాడు. కాని ఈవేళ రైతు పరిస్థితి ఏమిటి? నేను పండిస్తా. వాడెవడో ఢిల్లీలో కూర్చొని నా పంటకు ధర నిర్ణయిస్తాడా? ఇదెక్కడి అన్యాయమండీ? నా భూమి ధర పరిగణనలోకి తీసుకొంటున్నాడా? నా భూమి సారం కోల్పోతున్నది. దాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నారా? నా భూమి కోతకు గురవుతున్నది. దానిని పరిగణనలోకి తీసుకుంటున్నారా? డిప్రెషన్ తీసుకోవడం లేదు. ఇక్క..డ మేము మునుగుతున్నాము. ఆ విధంగా తన పంటలకు తానే ధరల్ని నిర్ణయించుకునే అధికారం రైతులకు లేదు దేశంలో దురదృష్టవశాత్తు. అందువల్ల ప్రభుత్వం ముందుకు వచ్చి రైతుల్ని కాపాడాలి. ఎంతసేపూ గిట్టుబాటు ధర, గిట్టుబాటు ధర

అంటారెందుకు? అరే లాభసాటి ధర గురించి ఎందుకు అడగరు భయ్? గిట్టుబాటు ధర ఏమిటి? ఆరుగాలం కష్టం చేశావు. పది రూపాయల కష్టం చేస్తే పదుకొండు రూపాయలు ఇచ్చావు. రూపాయి కూలా నువ్వు ఇచ్చేది? లాభసాటి ధర రైతుకు ఎందుకు రావొద్దు? దీని గురించి మనం అడగాలి.

ఇకపోతే, ఎంతవరకైతే మన రాష్ట్రంలో ప్రధాన పంటలైన వరి, పత్తి, వేరుశనగ, మొక్కజొన్న, చెరుకు, పసుపు వంటి ప్రధాన పంటలకు లాభసాటి ధర రాదో, అంతవరకు గ్రామీణ ప్రజల యొక్క కొనుగోలు శక్తి పెరగదు. గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి పెరిగితేనే పారిశ్రామికోత్పత్తుల్ని consumers కొంటాడు. వాడి కొనుగోలు శక్తి పెరగకపోతే, ఉత్పత్తి అయిన వస్తువులు బజారులో అట్లాగే ఉండిపోతాయి. గ్రామీణ ప్రజానీకం యొక్క కొనుగోలు శక్తి పెరగనప్పుడు ఏం పెట్టి కొంటాడు? ఎక్కడ నుండి కొంటాడు? కాబట్టి ఇదంతా ఇంటర్ లింక్డ్. ఇది ఒకదానితో ఒకటి ఆధారపడి ఉంది. అందువల్ల, గ్రామీణ రైతాంగం, గ్రామీణ ప్రజల ఆర్థిక స్థితిగతులు బాగుపడితేనే పారిశ్రామికోత్పత్తులను consumers కొనుగోలు చేస్తాడు. అప్పుడు వాళ్లకు లాభం, వీళ్లకు లాభం. దాన్ని దృష్టిలో పెట్టుకోకపోతే, పరిశ్రమలు కూడా మూతపడతాయి.

స్వామినాథన్ కమీషన్ అంట. జయతీఘోష్ కమీషన్ అంట. రామచెన్నారెడ్డి కమీషన్ అంట. రైతుల దుస్థితికి కారణాలు తెలుసుకోవడానికి ఒక కమీషన్ వచ్చి, దాని మీద పరిశోధన చేసి కనుక్కోవాలండీ? దీనికి పెద్ద కమీషన్లు, పరిశోధనలు కావాలా? తెల్లారయిందో లేదో చూసి రారా అంటే, వాడు దుప్పటి తీసి చూస్తే తెల్లారయిందో లేదో తెలుస్తుంది. అటువంటి దానికి టార్చిలైట్ పట్టుకుని తెల్లారయిందో లేదో చూడాలా? స్పష్టమైన విషయాలు.

ఇద్దరు ప్రొఫెసర్లు రైలులో కలుసుకున్నారంట. నువ్వేమి చేస్తుంటావు, నువ్వేమి చేస్తుంటావు అని అనుకున్నారంట. నేను రీసెర్చ్ చేస్తాను, నేను రీసెర్చ్ చేస్తాను అని చెప్పుకున్నారంట. వేటి మీద రీసెర్చ్ చేస్తున్నావు అంటే, నేను కోడిగుడ్డు మీద రీసెర్చ్ చేస్తున్నాను, మరి నువ్వేమి చేస్తున్నావంటే, నేను కూడా కోడిగుడ్డు మీదే రీసెర్చ్ చేస్తున్నాను అన్నాడంట. ఏమిటి నీ రీసెర్చ్ అంటే, కోడిగుడ్డు లోపల గాలి ఉండదు, వెలుతురు ఉండదు, మరి ఈ కోడిపిల్ల ఎట్లా బతికి ఉంది అనే దాని మీద నేను రీసెర్చ్ చేస్తున్నాను అన్నాడంట. మరి నువ్వేమి చేస్తున్నావు అని అడిగితే, గుడ్డు గుడ్డలాగానే ఉంది , గుడ్డు పగలగొట్టే కదా పిల్ల బయటకు వచ్చేది, గుడ్డు పగలకుండా పిల్ల లోపలకి ఎట్లా పోయింది అనే దాని మీద చేస్తున్నాను అన్నాడంట. ఇవి యధార్థ సత్యాలు. లోకమెరిగిన విషయాలు. కాబట్టి అనవసరమైన కమీషన్లు అని, పరిశోధనలు అని కాలయాపన చేయడం మంచిది కాదు. కాబట్టి రైతులకు గిట్టుబాటు ధర కావాలి.

మ.12.00

కాబట్టి రైతుకు గిట్టుబాటు ధర రావాలి. ఈ సందర్భంలో ఒక్క విషయం చెబుతాను. ఈ రోజున అన్ని పార్టీల వారూ అన్ని పక్షాల వారూ రైతుల తరపున మాట్లాడుతున్నారు. మరి కోడిపిల్ల ఎక్కడ మాయమైపోయింది ? వారు మాట్లాడారని మనం మాట్లాడడం, మనం మాట్లాడామని వారు మాట్లాడడం కాకుండా నిజంగా రైతుల ప్రయోజనాలను కాపాడేటందుకు మాట్లాడాలి. కొందరు చంద్రబాబు నాయుడు గారిని ' నువ్వు వ్యవసాయం దండగ అన్నావు, ఇప్పుడు మాట్లాడుతున్నావని ' అన్నారు. మీరేమైనా అనండి, నాకు చాలా బాధనిపించింది.

చంద్రబాబు నాయుడు గారి పాలసీలను బాగా వ్యతిరేకించింది నేనే. కాని ఒక ప్రతిపక్ష నాయకుడిగా, రైతుల సమస్యల పట్ల స్పందిస్తే ఆయనను అభినందించాలి. ఆయన నిజాన్ని గ్రహించినందుకు చాలా సంతోషించాలి. ముళ్ల చెట్టుకు గులాబీలు పూసాయనుకుంటే ఆనందం కలుగుతుంది. గులాబీకి ముళ్లు వున్నాయని అనుకుంటే బాధ కలుగుతుంది. కాబట్టి ముళ్ల చెట్టుకు గులాబీలు పూసాయని అనుకుంటేనే మంచిది. తెలుగుదేశం పార్టీ తన పరిపాలనా కాలంలో వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన విషయాన్ని వారు గ్రహించినందుకు సంతోషం.

కొం దరికి చాలా ఆలస్యంగా జ్ఞానోదయం అవుతుంది. ముఖ్యమంత్రి గారు ఏదో మొక్కుబడిగా ఉత్తరం వ్రాసారు అని అనడం కూడా కరెక్ట్ కాదు. కొందరంటారు, రాజశేఖర రెడ్డి గారి వల్ల వర్షాలు బాగా పడుతున్నాయని, చంద్రబాబు గారి పరిపాలనలో వర్షాలు పడలేదని. అది వారి జాతకాల వల్ల జరుగుతాయి. శ్రీరామచంద్రుడి పరిపాలనా కాలంలో వర్షాలు బాగా పడ్డాయని మనం పురాణాలలో, రామాయణంలో చదువుకున్నాము. ఎందుకంటే ధర్మబద్ధంగా పరిపాలన సాగించడం వల్ల వర్షాలు బాగా పడ్డాయి. అది వారి వారి జాతకాల వల్ల వుంటుంది.

తమిళనాడు రాష్ట్రంలో ఎఐఎడిఎంకె, డిఎంకె పార్టీలు శత్రుత్వ పార్టీలు. కాని తమిళనాడు ప్రయోజనాల కోసం కలసికట్టుగాఎట్లా పనులు చేసారో చూడండి. అదే విధంగా మన రాష్ట్రంలో కూడా అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షాలు భేషజాలను మరచిపోయి రైతుల ప్రయోజనాల కోసం కలసికట్టుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి వరికి రు.1000, ప్రత్తికి రు.3000, మొక్కజొన్నకు రు.8000, వేరుసెనగకు రు.3000 సాధించేందుకు కృషి చేద్దామని మనవి చేసుకుంటున్నాను. నాకు ఈ అవకాశాన్నిచ్చిన తమకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్): అధ్యక్షా, నేను కొద్ది సమయమే తీసుకుంటాను, ఎక్కువ సమయం తీసుకోను. వరికి రు.1000 కనీస మద్దతు ధర ప్రకటించాలని, అదే విధంగా వ్యవసాయోత్పత్తులకు అన్నిటికీ కనీస మద్దతు ధర పెంచాలని ఈ రోజు ఈ సభ అంతా కూడా ఏకాభిప్రాయంతో వున్నందుకు సంతోషం వ్యక్తపరుస్తున్నాను. రైతులు పడుతున్న అవస్థల గురించి చాలా మంది సభ్యులు మాట్లాడారు. వర్షాలు ఎక్కువైతే ఒక అవస్థ, వర్షాలు తక్కువైతే ఒక అవస్థ. గతంలో ఎన్నోసార్లు వర్షాలు కురవక, కరువు కాటకాలతో అల్లాడుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, రైతు యొక్క కష్టాలు అన్నిటినీ జలయజ్ఞం ద్వారా తీర్చాలని, ఒక రైతు బాంధవుడు, రైతు పక్షపాతి అయిన రాజశేఖర రెడ్డి గారు సాగునీటి ప్రాజక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

ఈ రోజు నిర్మాణంలో వున్న సాగునీటి ప్రాజక్టులు పూర్తయినపుడు, వరదలు వచ్చినపుడు వృధాగా పోయే నీరంతా సాగునీటి ప్రాజక్టుల ద్వారా కాల్వలలోకి చేరి, ఈస్ట్, వెస్ట్ గోదావరి జిల్లాలలో ఏ విధంగా పచ్చని పైర్లు వేసుకుని సుఖసంతోషాలతో వుంటారో, అదే రకమైన పరిస్థితి మా మహబూబ్‌నగర్ జిల్లా వంటి వెనుకబడిన జిల్లాలకు కలుగబోతోంది, అందుకు నాకు చాలా ఆనందంగా వుంది. మా మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజక్ట్ వుంది. ఆంధ్రలో మొట్టమొదటగా కృష్ణా నది నీరు ఎంటర్ అయ్యేది మా ప్రాంతంలోనే, మా గద్వాల నియోజకవర్గంలోనే.

ఏ ప్రాజక్ట్ ద్వారా మా మహబూబ్‌నగర్ జిల్లాకు న్యాయం జరుగలేదు. కేవలం జూరాల ప్రాజక్ట్ క్రింద లక్ష ఎకరాలకు మాత్రం నీరు వస్తున్నది. ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 4 ప్రాజక్ట్‌లను మా జిల్లాలో చేపట్టడం జరిగింది. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో, ఇంతకు ముందు చల్లా రామకృష్ణారెడ్డి గారు చెప్పినట్లుగా, పునాది రాయి వేసిన మాట వాస్తవం కాని ఎక్కడా కూడా పనులు చేపట్టలేదు. ఆ ప్రాజక్టుల కోసం మహబూబ్‌నగర్ జిల్లా రైతులందరూ పాదయాత్ర కూడా చేసారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నపుడు ఆ జిల్లాలో ప్రాజక్టులకు శంకుస్థాపన చేసారు. అయినప్పటికీ, తెలుగుదేశం ప్రభుత్వానికి ఆ రోజు రైతుల మీద దయ కలుగలేదు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమానికీ, రైతుకూ ఇచ్చే ప్రాధాన్యతను, వ్యవసాయానికి ఇచ్చే ప్రాధాన్యతను చూసైనా తెలుగుదేశం పార్టీ వారికి కనువిప్పు కలగడం చాలా సంతోషం.

ఆ రోజు వారు వ్యవసాయం దండగ అన్నారు. రైతుల సంక్షేమం ఏ రోజూ వారికి గుర్తుకు రాలేదు. కనీస మద్దతు ధర రు.540, రు.580 వుంటే, మార్కెట్ యార్డ్‌లలో ధాన్యం పోసుకుని రైతులు ఎదురు చూపు చూసారు. మద్దతు ధరకు కూడా కొనలేని పరిస్థితిని కల్పించింది ఆ ప్రభుత్వం. మార్కెట్ యార్డులలో ధాన్యం రాసులు పోసుకుని వుండగా వర్షాలు పడితే వర్షాలకు, వరదలకు కొట్టుకు పోయాయి. ఆ రోజు రైతులు ఎన్ని ఉద్యమాలు చేసినప్పటికీ వారికి కను విప్పు కలుగలేదు. ఈ రోజు రైతు సంక్షేమం గురించి మాట్లాడుతున్నారంటే, ఇప్పటికైనా కను విప్పు కలిగినందుకు చాలా సంతోషం.

ఈనాడు రాజశేఖర రెడ్డి గారు వ్యవసాయానికి వున్న ప్రాధాన్యతను గుర్తించి, ఆ రంగంలో ముందుకు వెళుతున్న సందర్భంలో వారికి కను విప్పు కలిగిందా లేక అది మొసలి కన్నీరా అనేది మాకు ఆశ్చర్యంగానే వుంది. వ్యవసాయం దండగ అనే వారు అసెంబ్లీకి ఎడ్లబండి మీద రావడానికి సిద్ధమయ్యారంటే అందుకు సంతోషించాల్సిందే. అదే విధంగా అప్పుడు కాంగ్రెస్ పార్టీ వారు రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇస్తామంటే, ఉచిత విద్యుత్ ఇవ్వడం సాధ్యం కాదు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉచిత విద్యుత్‌ను ఇచ్చినట్లయితే ఆ వైర్ల మీద బట్టలు ఆరేసుకోవాలి, అందులో కరెంటు వుండదని అన్నారు. మరి వారు ఇప్పుడు 9 గంటల పాటు ఉచితంగా కరెంటు ఇస్తామని చెబుతున్నారు. ఆ రోజు కాంగ్రెస్ పార్టీ వారికి సాధ్యం కాదని అనుకున్నపుడు మరి ఈ రోజు తెలుగుదేశం పార్టీ వారికెలా సాధ్యమవుతుంది ?

ఈ రోజు రైతు సంక్షేమం గురించి, రైతు గురించి తెలిసిందా వారికి అని అడుగుతున్నాను. రైతులకు కనీస మద్దతు ధరను పెంచాలని ఈ సభలో వున్న అన్ని పార్టీల వారూ ఏకాభిప్రాయంతో వున్నారు.
మ. 12.10

వరికే కాకుండా, వేరు శెనగ, ప్రత్తి, చెరకు, మొక్కజొన్న ఇటువంటి 13 వ్యవసాయోత్పత్తులకు రేటు పెంచాలని స్వామినాథన్ గారు కూడా రెకమండ్ చేశారు. తెలుగుదేశం హయాంలో వాన దేవుడు కూడా దయ చూపలేదు. ఈ రోజు పెద్దఎత్తున వర్షాలు కురుస్తున్నాయి. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లా లాంటి వెనకబడిన జిల్లాలకు పది లక్షల ఎకరాలకు నీరు అందించబడుతున్నది. ముఖ్యమంత్రి గారు తలపెట్టిన జలయజ్ఞం ద్వారా2010 లోపు ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే, పశ్చిమ గోదావరి జిల్లా లాగా మహబూబ్‌నగర్ జిల్లా స్వరూపమే మారిపోతుందని తెలియజేస్తున్నాను.

వరికి మద్దతు ధర వెయ్యి రూపాయలుగా చేస్తూ ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని కోరుతున్నాను. అలాగే ఇతర వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర ఇవ్వాలి. మద్దతు ధరల విషయంలో అఖిల పక్షాన్ని ప్రధానమంత్రి దగ్గరకు తీసుకువెళ్లాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు): అధ్యక్షా, ఈనాడు ముఖ్యమంత్రి గా ఉన్న రాజశేఖరరెడ్డి గారు, ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉండి, రెండు అంశాలపై తెలుగుదేశం పార్టీపై దుష్ప్రచారం చేసి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారు . ఒకటి రైతుల ఆత్మహత్యలు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గల్లీ నుండి ఢిల్లీ వరకు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీపై దుష్ప్రచారం చేసి 'రాష్ట్రంలో మూడు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పి' అధికారంలోకి వచ్చారు. అనంతరం, ఈ ప్రభుత్వమే రాష్ట్ర వ్యాప్తంగా సమాచారం సేకరించి, 900 మందికి మించి ఆత్మహత్యలు జరుగలేదని నిర్ధారించింది. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, బాధ్యత కల్గిన ప్రతిపక్ష పార్టీగా మేము ఈ రోజు నాలుగు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోన్నారని, రైతుల పేర్లు, కుటుంబాలు, గ్రామాలతో సహా వివరాలు ప్రభుత్వానికి పంపిస్తే, ఆ ఆత్మహత్యలకు కారణం రైతాంగ పరంగా వచ్చిన అప్పులు కాదు, పెళ్లిళ్ల కోసం, వైద్యం కోసం చేసుకొన్నరని వీరు అంటున్నారు. ఆ సంఖ్యను కూడా తగ్గించి చూపించే దౌర్భాగ్య పరిస్థితుల్లో వీరు నేడు ఉన్నారని తెలియజేస్తున్నాను. గతంలో ఎవరైనా ఈ ఆత్మహత్యలు చేసుకొని ఉంటే, ప్రత్తి, మిర్చి పంట వేసిన రైతులు ఉండే వారు. కానీ నేడు చెరకు రైతులు కూడా ఆత్మహత్యల జాబితాలోకి వచ్చిన ఘనతేమైనా ఉంటే అది ఈ ప్రభుత్వానిదే. ఈ ముఖ్యమంత్రిదే అని తెలియజేస్తున్నాను. కొంత మంది నాయకులు ఇక్కడ మాట్లాడుతూ, చంద్రబాబునాయుడు వ్యవసాయం శుద్ధ దండగ అన్నారని చెప్పారు. ఆనాడూ దుష్ప్రచారం చేశారు. ఈనాడు అదే విధంగా మాట్లాడుతున్నారు. మీరు ఒక పర్యాయం కళ్లు తెరవండి. ఈ రోజు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు మాట్లాడిన మాటలు చెపుతాను. 'వ్యవసాయం కంటే పరిశ్రమలే మేలు ' 'రైతులు సేద్యం నుండి బయటకు రావాలి' అని స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. అలాగే ' రైతుల ఆత్మహత్యలు మానసిక రోగం' అని మాట్లాడిన మంత్రులు ఈ సభలో ఉన్నారు. వీరు రైతు ప్రభుత్వం అని చెప్పుకొని అధికారంలోకి వచ్చారు. రైతు వేషంలో వచ్చి ప్రజలను కనికట్టు చేసిన ముఖ్యమంత్రి ఏ విధంగా మాట్లాడారో గుర్తు చేసుకోవాలి . రైతులను వ్యవసాయం నుండి మళ్లించాల్సిన పరిస్థితులు ఉన్నాయని ప్రధాన మంత్రి గార్కి ముఖ్యమంత్రి గారు లేఖ వ్రాశారు, అదే విధంగా, వ్యవసాయం చేసి కష్టపడే రైతు పిల్లలు ఎవరైతే ఉన్నారో, వారిని వ్యవసాయం వదిలిపెట్టండని చెప్పిన ఘనత ఈ ముఖ్యమంత్రి గారిదే అని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో రైతాంగం వివిధ సమస్యలపై పోరాటాలు చేస్తున్నారు. ప్రకాశం జిల్లాలోని టెయిల్ ఎండ్ ప్రాంతం వారు సాగర్ నీరు రాలేదని రోడ్డెక్కితే, వారిపై పోలీసుల లాఠీలతో కొట్టించి వారి రక్తం కళ్ల జూసి, రైతు నాయకులకు బేడీలు వేసి ఆసుపత్రుల్లో ఉంచిన ఘనత మీది. మమ్మల్ని విమర్శించే హక్కు మీకు ఎక్కడ ఉందని అడుగుతున్నాను. ఏ ప్రభుత్వమైనా, ఎక్కడైనా బ్యాంకర్స్‌తో మీటింగ్స్ పెట్టి రైతులకు లోన్స్ ఇవ్వాలని చెపుతారు. కానీ స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటిలో ఏదైతే మద్దతు ధర ప్రకటించని పంటలు ఉన్నాయో, వాటికి ఋణాలుఇవ్వవద్దని చెప్పిన ప్రభుత్వం కాంగ్రేస్ ప్రభుత్వం అని, ఈ ముఖ్యమంత్రే అని తెలియజేస్తున్నాను. మీది రైతు ప్రభుత్వం అని ఏ విధంగా చెప్పుకొంటున్నారో, ఏ విధంగా మీ ముఖ్యమంత్రి గార్ని మీరు పొగుడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. కాంగ్రెస్ పార్టీ హయాంలో లక్షలాది ఎకరాలు సాగు లోకి తీసుకు వచ్చాం, వ్యవసాయం పండిపోతోంది, చంద్రబాబునాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు కరువు ఉంది, రాజశేఖరరెడ్డి గారు ఉండగా వర్షాలు పడుతున్నాయని ఈ రోజు కాంగ్రేస్ నాయకులు చెపుతున్నారు. 9 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ చంద్రబాబు పాలనలోని చివరి మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో వర్షాభావం వల్ల

కరువు పరిస్థితి వచ్చింది. అప్పుడు తప్పితే రాష్ట్రంలో అత్యధిక విస్తీర్ణం మా హయాంలోనే పండింది. కావాలంటే రాష్ట్రంలో నేటి వరకు ఉన్న రికార్డులు తెప్పించి చూడండి. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. రాష్ట్ర చరిత్రలో మీ ప్రభుత్వ హయాంలో వర్షాలు వచ్చినప్పుడు, డ్యామ్స్‌లో నీరు ఉండి కూడా, ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన సాగు విస్తీర్ణం మీరు చేయలేకపోయారు. దిగుబడి సాధించలేకపోయారని నిరూపించడానికి ఈనాడు మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను. జలయజ్ఞం ఎక్కడికి పోయింది. మీరు ఖర్చు చేసిన 30వేలకోట్లు ఎక్కడికి పోయాయి, ఈ రాష్ట్రంలో 12 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం తగ్గిందని ప్రభుత్వం లెక్కలు చెపుతుంటే, కొత్తఆయకట్టు ఎక్కడ వచ్చిందని అడుగుతున్నాను. కేవలం అంకెల గారడి చూపించుతున్నారు. ఈ డబ్బులన్నీ ధనయజ్ఞం పేరుతో పెద్దల జేబుల్లోకి వెళ్లాయి. రైతుకి న్యాయం జరగలేదు. ఈ చెప్పిన 12 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టురాకపోగా సాగు విస్తీర్ణం తగ్గింది. దీనికి ఏవిధంగా సమాధానం చెపుతారో ఆలోచించాలి. మీరేదో లేఖలు వ్రాసామని చెపుతున్నారు. ఇక్కడేదైనా సమస్య వస్తే కేంద్రానికి లేఖలు వ్రాయడం తప్పితే ఈ ప్రభుత్వం మూడు సంవత్సరాల కాలంలో .....ఇక్కడ మంత్రులు రాబోయే కాలంలో లక్ష కోట్ల బడ్జెటుకి వెళతామని అన్నారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో రైతుకి ఎన్ని కోట్ల రూపాయలు గిట్టుబాటు ధర కోసం మీరు ఖర్చు చేశారో సభ ముందు ఉంచండి, అప్పుడు మీ ప్రభుత్వం యొక్క నైజం బయటపడుతుందని తెలియజేస్తున్నాను.

మ. 12.20

అయ్యా, మీది రైతు ప్రభుత్వమని చెబుతున్నారే, రైతు ప్రభుత్వమని మాట్లాడుతున్నారే, ఆనాడు చంద్రబాబునాయుడు గారు మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలుకు రూ. 2700 లు పెట్టి కొనిపిస్తే, మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత, ఖర్చులు పెరిగి, వ్యవసాయ దిగుబడులు తగ్గి రైతులు కష్టాలు పడుతుంటే, ఆ రూ. 2700 లను రూ. 2200 లకు తీసుకొచ్చిన గొప్ప ప్రభుత్వమయ్యా మీ రైతు ప్రభుత్వం . మీకంటె గొప్ప రైతు ప్రభుత్వం ఈ రాష్ట్ర చరిత్రలోనే కాదు ఈ దేశ చరిత్రలోనే ఉండదని తెలియజేస్తున్నాను. ఈనాడు ఒక విషయం ఆలోచించవలసిన అవసరం వుంది. గుండె మీద చేయి వేసుకుని చెప్పండి, ఈ మూడు సంవత్సరాల కాలంలో పత్తి, మిర్చి, పసుపు పండించే రైతులు గానీ, చివరికి చెరకు రైతులు కూడా రోడ్డెక్కి హాహాకారాలు చేస్తుంటే మీ ప్రభుత్వం ఏవిధంగా స్పందించిందని ప్రశ్నిస్తున్నాను. ఆరోజు పదమూడు పంటలకు గిట్టుబాటు ధరలు కావాలని లేఖలు రాయడం కాదు, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ఇదే రాజశేఖర్ రెడ్డిగారు పదమూడు పంటలకు గిట్టుబాటు ధరలు కావాలని కేంద్రానికి రాశారే, ఆనాడు పత్తి కోసం రూ. 2470 లు కావాలని రాశారే, ఏమైపోయాయి మీరు రాసిన లేఖలు? ఇన్ని సంవత్సరాల మీ ఢిల్లీ పర్యటనలో ఏనాడైనా కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చారా? మీరు రాసిన లేఖలకే దిక్కులేకపోతే, ఈరోజు మీరు కొత్తగా కేబినెట్‌లో స్వామినాథన్ కమిషన్ సిఫారసులు ఆమోదించామంటే నమ్మేదెవరు? మీరు జయతీఘోష్ కమిషన్ వేశారు . ఆ జయతీఘోష్ కమిషన్ చాలా స్పష్టంగా చెప్పింది, రైతులకు గిట్టుబాటు ధర ఉంటే తప్ప ఆత్మహత్యలు ఆగవని . మీదగ్గర ఆ రిపోర్టులు వున్నాయనే విషయాన్ని మరచిపోయి మాట్లాడుతున్నారు. స్వామినాథన్ కమిషన్ రిపోర్టు వచ్చి సంవత్సర కాలమైనా అది కేబినెట్ పరిశీలనలోకి రాలేదని ప్రధానమంత్రిగారే చెబితే, కేంద్రం చేయవలసిన పనిని రాష్ట్ర ప్రభుత్వం చేసి, స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫారసులను పట్టుకుని వాటిని మేము రికమెండ్ చేశామంటూ మీరు ఎవరి చెవిలో పూలు పెడుతారని అడుగుతున్నాను. రైతాంగం చెవిలో పూలు పెడుతున్నారా అని అడుగుతున్నాను. అయ్యా, మేము అడుగుతున్నాం, ఈరాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, రైతు సమాఖ్యలు ఈరోజు ఒకే ఒక విషయం మీద పోరాటాలు చేస్తున్నాయి, రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కావాలని అందరూ కలసి పోరాటాలు చేస్తూ ముఖ్యమంత్రిగారిని అడి

గారు, అయ్యా, ఒక అఖిలపక్షాన్ని తీసుకెళ్లండి, మేమందరమూ వస్తాం, సాధించుకుంటామని. ఆవచ్చే క్రెడిట్ ఏదైనా వుంటే అది మీకే దక్కుతుంది, ఆ క్రెడిట్‌ను మీరే తీసుకుంటే మాకెటువంటి అభ్యంతరం లేదు గానీ , మీరు ఇన్నిసార్లు ఢిల్లీకి వెళ్లి సాధించిందేమిటని అడుగుతున్నాను. పాత సామెతలున్నాయి, " అద్దంకి వెంకడు రానూ వచ్చాడు, పోనూ పోయాడు " అని. ముఖ్యమంత్రిగారు వెళ్లారు, వచ్చారు గానీ ఈ రాష్ట్రంలో ఉన్న రైతాంగానికి న్యాయం జరిగిందా? అని అడుగుతున్నాను. ఈరోజు మేము అడుగుతున్నాం, ఈరోజు అన్ని పార్టీల వాళ్లు ఈ విధంగా ఇన్ని ఉద్యమాలు చేస్తున్నపుడు, పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి మేము సహక రిస్తామన్నపుడు ఒక బాధ్యత గల ప్రభుత్వంగా, ప్రతిపక్షాలను, అన్ని రాజకీయ పార్టీలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని నడిపించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా? అని అడుగతున్నాను. ఈరోజు ఇంతమంది కేంద్ర మంత్రులు, ఎంపీలున్నారు. ఏదైనా సమస్య వస్తే ఆనాడు రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పేవారు– మీరు లేకపోతే బిజెపి ప్రభుత్వం కేంద్రంలో లేదు, మీరు మద్దతు విత్‌డ్రా చేసుకోండని ఇదే సభలో ఇదే ప్లేసు నుంచి చెప్పారు . అయ్యా ముఖ్యమంత్రిగారూ, ఈ రాష్ట్రం నుంచి వెళ్లిన ఎంపీలు లేకపోతే కేంద్రంలో ప్రభుత్వమే లేదనే విష యాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. ఇప్పుడు మీరు మీ ఎంపీలు, మంత్రుల చేత రాజీనామా చేయిస్తారా? లేక రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించడంలో అందరినీ కలుపుకుని ముందుకు నడుస్తారో లేదో చెప్పవలసిన బాధ్యత మీ ప్రభుత్వం మీద వుంది. అయ్యా, రాష్ట్ర రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ఏదైనా క్రెడిట్ వస్తే, ఆ క్రెడిట్‌ను ఇక్కడ వున్న అన్ని ప్రతిపక్ష పార్టీలన్నీ మీకే ఇస్తాయి. కానీ ఈ రైతాంగానికి మాత్రం అన్యాయం చేయకండి.

మేడమ్ స్పీకర్ : ఐదు నిముషాలన్నారు, ఇంకా మాట్లాడుతున్నారు. లాస్ట్ స్పీకర్ శ్రీనివాసుల రెడ్డి గారు. తర్వాత హోం మినిష్టర్‌గారు స్టేటుమెంటు ఇస్తారు.

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్, మీకు మేము చేసే విజ్ఞప్తి ఏమంటే, అసలు ఈ శాసనసభ సమా వేశాలు మొదలైనప్పటి నుంచీ కూడా నోడల్ ఏజన్సీకి సంబంధించి అన్ని పక్షాలలో, ప్రజలలో, యస్‌సి యస్‌టి లలో పెద్ద ఎత్తున ఆందోళన వుంది. ఈరోజు ఆ విషయం మీద స్టేటుమెంటు ఇస్తామన్నారు. విలేఖరులకు సంబంధించిన విషయంపై కూడా స్టేటుమెంటు ఇస్తావమన్నారు. మీరు వర్కింగ్ లంచ్ ఏర్పాటు చేయకపో యినా అన్నీ అయిపోయేంతవరకు సభను నడిపిస్తారా? అందరినీ మాట్లాడించండి, మాకభ్యంతరం లేదు . అయితే ఏరకంగా సభను నడుపుతారో చెబితే మేము దాన్ని ఫాలో అవుతాం . ప్రధానమైన అంశాలున్నాయి. తీరా ఒంటి గంట అయిన తర్వాత స్టేటుమెంట్లు ఇస్తామంటే ఎలా కుదురుతుంది? దయచేసి తమరు ఏమి చేయబోతున్నారో చెప్పండి, ఆ స్టేటుమెంట్లు ఇప్పిస్తున్నారా? నోడల్ ఏజన్సీకి సంబంధించిన స్టేటుమెంటు వస్తుందా లేదా? విలేఖరులకు సంబంధించిన స్టేటుమెంటు వస్తుందా లేదా? రేపు మళ్లీ హౌసులో ఇదే గొడవ జరగాలా? అలా జరిగితే దానికి పాలకపక్షానిదే బాధ్యత . ఈరోజు అన్నీ పూర్తి చేస్తారో లేదో చెప్పండి. వర్కింగ్ లంచ్ పెట్టి కంటిన్యూ చేస్తారా చెప్పండి, కంటిన్యూ చేసి పూర్తి చేయండి.

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు): ప్రెస్‌కు సంబంధించిన స్టేటుమెంటు హోం మినిష్టర్ గారు ఇస్తారు. సియం గారు ఎనౌన్స్‌మెంటు చేస్తారని స్పష్టంగా చెబుతున్నాం . ప్రస్తుతం జరుగుతున్న అంశంపై చర్చ అయిన తర్వాత హోం మినిష్టర్‌గారు స్టేటుమెంటు ఇస్తారు, సియంగారు ఎనౌన్స్‌మెంటు చేస్తారు. ఇప్పుడు జరుగుతున్న చర్చకు రిప్లై రేపు పెట్టుకున్నాం . ఒక స్టేటుమెంటు, ఒక ఎనౌన్స్‌మెంటు ఈరోజు అయిపోతాయి.

శ్రీ డి. నరేంద్రకుమార్ : ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యవసాయంలో ఫలసాయం తగ్గింది, ప్రభుత్వ పరంగా వచ్చే సాయం తగ్గింది. వ్యవసాయశాఖామంత్రిగారు తన శాఖ తప్ప మిగతా అన్నీ గొప్పగా చెబు తారు. ఆయన వ్యవసాయాన్ని గాలికి వదలేశారు. గతంలో ఈ రాష్ట్రంలో పొగాకు రైతులు క్రాప్ హాలిడే కావాలని ఉద్యమం చేస్తే, ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు అండగా నిలచి, వ్యాపారస్తుల మెడలు వంచి, రైతాంగం చేసిన ఉద్యమానికి మద్దతుగా నిలచిన చరిత్ర మాది సార్. ఈనాడు రాష్ట్రంలో రైతాంగం విష యంపై అన్ని రాజకీయపార్టీలు కలసి వస్తున్నాయి, అందరూ కూడా ముందుకు వస్తున్నారు. రేపు పార్లమెంటు సమావేశాలున్నాయి, పార్లమెంటులో అన్ని పార్టీలకు చెందిన సభ్యులున్నారు. అందరమూ కలసి పార్ల మెంటును స్తంభింపజేసి కేంద్రం మెడలు వంచి, రాష్ట్ర రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించడంలో మనమంద రమూ ఒకటని నిరూపించవలసిన బాధ్యత ఈరోజు ప్రభుత్వం మీద ఉందని తెలియజేస్తూ , నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. శ్రీనివాసులురెడ్డి (కొవ్వూరు): అధ్యక్షా, అతి కీలకమైన రైతుల గిట్టుబాటు ధరల మీద ఈరోజు అసెంబ్లీలో చర్చ జరగడం చాలా సంతోషంగా వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు ప్రధా నంగా రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు లభించడం లేదనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈరోజు విత్తనాలు మొదలుకొని, నాట్లు, మధ్యలో కొనే ఎరువులు, క్రిమిసంహారక మందులు, ట్రాక్టర్లకు ఇచ్చే డబ్బులు, వరి కోతలప్పుడు మిషన్స్‌కు ఇచ్చే డబ్బులు ఈవిధంగా రైతులకు ఖర్చులు విపరీ తంగా పెరిగినా వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు రైతులకు గిట్టు బాటు ధరల కల్పించే విషయంపై స్వామినాథన్ కమిషన్‌ను ఏర్పాటు చేసి , గ్రామీణ ఆర్థిక విప్లవానికి నాంది పలికి, రైతుల సమస్యలు తెలుసుకుని , వారికి ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందించా లనే ఆలోచనతో ఈ ప్రభుత్వాధినేత కంకణబద్ధులై, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రూ. 845 లు సిఫారసు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మ. 12.30

ఈ రోజు ప్రభుత్వం క్వింటాల్ మీద రు. 50 సబ్సిడీని ఇస్తోంది. ఈ సబ్సిడీ రైతుకు పోతోందా లేక మధ్యన మిల్లర్‌కు పోతోందా చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఈ రోజున కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఆలోచనా విధానం, కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఈ రాష్ట్రంలో పెద్దయెత్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే ప్రతి దగ్గరా అవరోధాలు సృష్టించేందుకు ప్రతిపక్షాలు చేస్తున్న కార్యక్రమాలను ఈ రోజున ప్రజలందరూ గమనిస్తున్నారు. మొన్నటికి మొన్న శాసన సభ సమావేశాల మొదటి రోజున పసుపుపచ్చ కండువాలు వేసుకొచ్చిన వారు రైతు సమస్యల గురించి మాట్లాడిన రోజున ఆకుపచ్చ కండువా వేసుకోని రావటం చూస్తే కండువాలు మార్చినంత తేలిగ్గా మీ విధానాలు మార్చుకుంటారని ప్రజలు అనుకుంటున్నారు. గతంలో వ్యవసాయం శుద్ధ దండగ అని మాట్లాడిన వారు ఈ రోజున రైతుల గురించి మొసలి కన్నీరు కార్చటం చూస్తుంటే కండువాలు మార్చినంత తేలిగ్గా విధానాలు కూడామార్చుకుంటారని ప్రజలు అనుకుంటున్నందు వల్ల ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రైతుల సంక్షేమం పట్ల చంద్రబాబు నాయుడు గారికి రాజశేఖర రెడ్డి గారు కనువిప్పు కలిగించారన్న నగ్నసత్యాన్ని ప్రజలు గమనిస్తున్నారు. గౌరవ సభ్యులు నరేంద్ర గారు మాట్లాడుతూ చెరకు రైతులకు ద్రోహం

చేస్తున్నారన్నారు. గతంలో సహకార చక్కెర కర్మాగారాలను అమ్మివేసి చెరకు రైతులకు ద్రోహం చేసింది మీరు కాదా అని అడుగుతున్నాను. ఎన్నికలలో చేసిన వాగ్దానాల ప్రకారం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ సహకార చక్కెర కర్మాగారాలను తెరిపించిరాజశేఖర రెడ్డి గారు వాటికి కొత్త రూపునిచ్చిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. రైతుల అవసరాలను మీరు పణంగా పెట్టి రాజకీయలబ్ది పొందాలనుకోవడం ఎంతవరకు సమంజసమో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. 1997లో గోధుమలతో సమానంగా ఇతర ధాన్యాలకు సరియైన ధరలు లేనప్పుడు బిజెపి నాయకత్వంలోని ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వంలో ఏకచత్రాధిపత్యం కొనసాగిస్తున్నప్పుడు మీ హయాంలొ మ మీరు ఎంతవరకు మద్దతు ధరలిప్పించారో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని మనవి చేస్తున్నాను. ఆ రోజున మేం రైతులకు ఉచిత కరెంట్ ఇస్తామంటే అది సాధ్యం కాదని అప్పుడు ఎద్దేవా చేసిన మీరు ఇవ్వాళ రైతులకు ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమో రైతులు, ప్రజలు గమనిస్తున్నారని ఈ పందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో పెద్దయెత్తున అభివృద్ధి కార్యక్రమాలు, జలయజ్ఞం లాంటి కార్యక్రమాలు జరుగుతుంటే, చిన్నచిన్న లోపాలను దృష్టిలో పెట్టుకొని ధన యజ్ఞంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. 10, 15 సంవత్సరాల క్రితమే ఈ రాష్ట్రానికి రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయివుంటే ఈ రోజున రైతుల పరిస్థితి ఇలా వుండేదా ఒకసారి ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. పేదవాళ్లు ఇంకా పూరిగుడిసెల్లో వుండకూడదని వాళ్లు కూడా పక్కా ఇళ్లలో జీవించాలన్న సదాశయంతో వాళ్లకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అనే ఒక బృహత్తర కార్యక్రమాన్ని కొనసాగిస్తుంటే చిన్న చిన్న లోపాలను పెద్దవిగా చూపిస్తూ పేద వాళ్లకు పక్కా ఇళ్లు దక్కకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమో ఒకసారి ఆలోచించుకోవాలని మనవి చేస్తున్నాను. నిన్నటికి నిన్న చంద్రబాబు నాయుడు గారు వికలాంగులకు రు. 1500 పెన్షన్ ఇస్తామని చెబుతున్నారు. మీరు అధికారంలో వున్నప్పుడు వితంతువులకు రు.50, వృద్ధులకు రు. 75 చొప్పున కూడా సక్రమంగా పెన్షన్లు ఇవ్వలేని మీరు ఇప్పుడు రు. 1500 ఇస్తామంటే ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరన్న విషయాన్ని గమనించాలని మనవి చేస్తున్నాను. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం వచ్చాక రు. 200 చొప్పున వితుంతువులకు, వృద్ధులకు, వికలాంగులకు ప్రతి నెలా క్రమం తప్పకుండా ఇస్తున్న విషయాన్ని గుర్తించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రైతులు రారాజులుగా బ్రతకాలన్న ఒకే ఒక లక్ష్యంతో రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ముందుకు పోతున్నది. మీరు ఈనాడు రైతుల పక్షాన మొసలి కన్నీరు కారుస్తున్నారే తప్ప మీరు అధికారంలో వున్న కాలంలో రైతులకు ఏమి చేశారని ప్రశ్నిస్తున్నాను. ఎన్నికలలో చేసిన వాగ్దానం మేరకు ఈ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తును ఇచ్చిన విషయం, వాళ్ల కరెంట్ బకాయిలను మాఫీ చేసిన విషయం,ఈ ప్రభుత్వం వచ్చాకనే రైతుల సంక్షేమం కోసం స్వామినాథన్ కమిటీని ఏర్పాటు చేసిందన్న విషయాన్ని ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గతంలో మీ హయాంలో జరిగిన నీరు మీరు కార్యక్రమానికి సంబంధించినహౌస్ కమిటీలో నేను కూడా సభ్యునిగా వుండి కొన్ని జిల్లాలను పర్యటించి రు. 2784 కోట్ల మేరకు అవినీతి జరిగిందన్న విషయాన్ని గమనించడం జరిగింది. అదేవిధంగా పనికి ఆహారం పథకంలో కాని, జన్మభూమి కార్యక్రమంలో కాని కొన్ని కోట్ల రూపాయలను తిన్న మహానుభావులు మీరు కాదా అని ప్రశ్నిస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చాక పేదలకు కట్టిస్తున్న లక్షలాది ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో కాని, ఇస్తున్న పెన్షన్ల విషయంలో కాని జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏదో విమర్శించాలన్న ధోరణితో ప్రతి దానికి అడ్డుపడుతున్నారు. మీ ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు.

ఈ ప్రభుత్వం ఈ రోజున రైతుల కోసం తీర్మానం చేయాలంటున్నారు. తీర్మానం చేయాల్సిన అవసరం లేదు. ఈ ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి మీద రైతులకు సంపూర్ణ విశ్వాసం, నమ్మకం

వుంది. రాజశేఖర రెడ్డి గారి హయాంలో తమకు న్యాయం జరగకపోతే మరే ముఖ్యమంత్రి హయాంలోనూ న్యాయం జరగదని వారు గమనించారు. ఈ ముఖ్యమంత్రి గారు వరి మద్ధతు ధరను వెయ్యి రూపాయలుగా ఇప్పించడానికి వెనక్కుపోకుండా మా పార్టీ నాయకురాలు సోనియా గాంధీ గారితోనూ, ప్రధాని మన్మోహన్ సింగ్ గారితోనూ మాట్లాడి న్యాయం చేస్తారని గ్రామీణ ఆర్థిక విప్లవానికి దోహదపడే రీతిలో ఒక విప్లవాత్మకమైన నిర్ణయానికి వచ్చే విధంగా ఖచ్చితంగా కృషి చేస్తారని, సూర్యచంద్రులున్నంతవరకు రాజశేఖర రెడ్డి గారి కీర్తిప్రతిష్టలు చిరస్థాయిగా ప్రజల్లో నిలిచిపోతాయని,ం విమర్శించడమే ధ్యేయగా పెట్టుకొని, ఆయననే టార్గెట్‌గా చేసుకొని చేస్తున్న విమర్శలను ప్రజలు గమనిస్తున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మాజిల్లాలో మొన్న వరదలు వచ్చినప్పుడు కూడా రాజశేఖర రెడ్డి గారు వచ్చి రైతులను ఆదుకునే కార్యక్రమాలు చేపట్టారు. వంతెనలు దెబ్బతినిపోతే తక్షణమే పది కోట్ల రూపాయలు విడుదల చేయడంలోనే ఆయన చిత్తశుద్ధి తెలుస్తుంది. తగతంలో మీరు అధికారంలో వున్నప్పుడు వరదలు వచ్చినప్పుడు ఏ విధంగా రైతులను ఆదుకున్నారో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కాని రాజశేఖర రెడ్డి గారు మొన్న వరదల్లో రైతులకు జరిగిన నష్టాన్నిగుర్తించి వారి పక్షాన నిలబడి వారిని ఆదుకొని రైతు బాంధవుడిగా నిలబడ్డారు. రైతులకు ఎప్పుడు ఏకష్టం వచ్చినా ఆదుకోవడానికి ముందుండే రాజశేఖర రెడ్డి గారు సదా రైతుల పక్షాన నిలబడి మద్దతు ధరల విషయంలో వారికి న్యాయం చేయాలని అభ్యర్థిస్తూ నాకు మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు మేడమ్ డెప్యూటీస్పీకర్ గారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

## హోం శాఖా మాత్యుల వివరణ

## ఆంధ్రజ్యోతి మరియు ఆంధ్రభూమి పత్రికా విలేకరుల అరెస్టు గురించి

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, 23.10.2007వ తేదీన పి. విజయకుమార్, డిస్ట్రిక్ట్ మేనేజర్,హౌసింగ్, కర్నూలు కోడుమూరు పోలీసు స్టేషన్‌లో ఒక ఫిర్యాదు ఇవ్వడం, ఆ ఫిర్యాదులో కె.మద్దులేటి, గ్రామ సెక్రటరి, లద్దగిరి గ్రామం ఇన్‌ఛార్జ్ ఇందిరమ్మహౌసింగ్ స్కీంకు సంబంధించినడిమాండ్ ప్రొఫార్మా మీద సంతకం చేసి అర్హులు కాని వ్యక్తులకు డబ్బులు మరియు సిమెంట్ ఇవ్వడానికి రెకమెండ్ చేసి ప్రభుత్వానికి 51 వేల రూపాయలు మరియు 140 బ్యాగుల సిమెంట్ దుర్వినియోగపరచి అక్రమాలకు పాల్పడినట్లుగా 23.10.2007 నాడు ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి మరియు వార్త దినపత్రికలలో ప్రచురించడం జరిగింది. ఈ కంప్లెయింట్ ఆధారంగా కర్నూలు జిల్లా కోడుమూరు పోలీసు స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 146/2007లో ఐపీసి సెక్షన్స్ 464,420 మరియు 409 కేసులు నమోదు చేయడమైనది.

మ. 12.40

కేసు దర్యాప్తు ప్రకారం కోడుమూరు మండలం ఆమదగుంట్ల గ్రామ పంచాయితీ సెక్రటరీ మరియు లద్దగిరి గ్రామ ఇంచార్జి శ్రీ కె. మద్దులేటిని 22-11-2007 లో సాయంకాలం 5 గంటలకు ఆముదగుంట్ల గ్రామంలో ఆంధ్ర జ్యోతి విలేఖరి శ్రీ శ్రీరాములు మరియు ఆంధ్ర భూమి విలేఖరి శ్రీ ఉరుకుంద కలిసి, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద డబ్బు మరియు సిమెంటు మంజూరు చేసే ఖాళీ ప్రొఫార్మాను అందజేసి, దానిపై మద్దులేటి గారిని సంతకం పెట్టమని కోరారు. లబ్ధిదారుల పేర్లు తాము లద్దగిరి వర్క్ ఇన్స్‌పెక్టర్ శ్రీ ఎం. బాబురావు గారితో పూర్తి చేయిస్తామని చెప్పారు. లబ్ధిదారులు బయట నిరీక్షిస్తున్నారని చెప్పడం జరిగింది. సదరు మద్దులేటి ఆ ఖాళీ ప్రొఫార్మా పై సంతకం చేసి ఆ ఇద్దరు విలేఖరులకు ఇవ్వడం జరిగింది.

తర్వాత 6.30 నిమిషములకు (అదేరోజు) సదరు మద్దులేటి కొడుమూరు, మండల డెవలప్‌మెంటు ఆఫీసరు దగ్గర ఉండగా ఆంధ్ర జ్యోతి విలేఖరి శ్రీ శ్రీరాములు బయటకు వచ్చి తనతో వెంటనే మాట్లాడమని కోరాడు. మండల డెవలప్‌మెంటు ఆఫీసరు పనిలో నిమగ్నమై ఉండటం వలన సదరు మద్దులేటి ఆ విలేఖరితో మాట్లాడడం కుదరలేదు. ఆ తర్వాత సదరు మద్దులేటి మరియు మండల డెవలప్‌మెంటి ఆఫీసరు కలసి బస్సులో కర్నూలు బస్ స్టాండుకు వచ్చారు. అక్కడ వర్క్ ఇనిస్పెక్టర్ శ్రీ బాబూ రావు గారు వారిని కలవడం జరిగింది. మద్దులేటి విచారించగా, వర్క్ ఇనిస్పెక్టరు గారు ఆ ఇద్దరు విలేఖర్లు తనను కలవలేదని తనకు సదరు ప్రొఫార్మా అందజేయలేదని చెప్పారు. ఆ సందర్భరిగా ఇవర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బాబూరావు గారు ఆ ఇద్దరు విలేఖరులు మధ్యాహ్నం 3 గంటల సమయంలో తాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లద్దగిరి దగ్గర ఉండగా సెల్ ఫోనులో మాట్లాడి, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఖాళీ ప్రొఫార్మా పై సంతకం పెట్టమని కోరగా తాను లద్దగిరి గ్రామంలో రికార్డులతో సహా విచారించి తదుపరి చర్య చేపడతానని చెప్పానని తెలిపారు.

ఆ రాత్రి 8 గంటలకు (22-10-2007) ఆ ఇద్దరు విలేఖరులు సదరు మద్దులేటితో సెల్ ఫోనులో మాట్లాడాడి అతను సంతకం పెట్టిన ఖాళీ ప్రొఫార్మా వల్ల అతనికి తప్పకుండా ప్రమాదం జరుగుతుందని, దానిని తప్పించుకోవాలంటే కొంత డబ్బు ఇవ్వాలని కోరగా, మద్దులేటి అందుకు నిరాకరించడం జరిగింది. అదే రాత్రి సుమారు 10.30 గంటలకు వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బాబూ రావుతో ఆ ఇద్దరు విలేఖరులు మాట్లాడి, గ్రామ సెక్రటరీ ఇంటి అడ్రస్ అడగగా తనకు తెలియదని అతను చెప్పారు. ఆ ఇద్దరు విలేఖరులు అప్పుడు గ్రామ సెక్రటరీ శ్రీ మద్దులేటి సంతకం చేసిన ఖాళీ ప్రొఫార్మా తమ వద్ద వుందని, దాని వల్ల సదరు సెక్రటరీకి మరియు వర్క్ ఇన్‌స్పెక్టర్‌కు ప్రమాదం ఉందని, దాని నుంచి తప్పించుకోవాలంటే కొంత డబ్బు ఇవ్వాలని కోరారు. దానికి ఆయన నిరాకరించారు.

ఆ ఇద్దరు విలేఖరులు గౌరవ ముఖ్యమంత్రి గారి పేరు మరియు గౌరవ లిఫ్టు ఇరిగేషన్ శాఖామాత్యులు శ్రీ మారెప్ప గారి పేరు, కోడుమూరు శాసన సభ్యులు శ్రీ శిఖామణి గారి పేరు మరియు సినీ నటుడు శ్రీ అక్కినేని నాగార్జున గారి పేరు పూరించి వారికి డబ్బు మరియు సిమెంటు మంజూరు చేస్తున్నట్లు శ్రీ మద్దులేటి సంతకం చేసిన ప్రొఫార్మాలో పూరించి మరుసటి రోజు పైన సూచించిన ప్రముఖులకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు అయినట్లు పత్రికలలో ప్రచురించడం జరిగింది.

ఈ ఇద్దరు విలేఖరులు శ్రీ శ్రీరాములు (ఆంధ్ర జ్యోతి) మరియు శ్రీ ఉరుకుంద (ఆంధ్ర భూమి) లద్దగిరి ఇంచార్జి సెక్రటరీ సంతకాన్ని ఖాళీ ప్రొఫార్మాపై తీసుకొని ఉన్నత వ్యక్తుల పేర్లు నింపి మోసానికి పాల్పడ్డారని నిర్ధారించి 7-11-2007 నాడు అరెస్ట్ చేసి వారిని కర్నూలు ఫస్ట్‌క్లాసు జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా జ్యుడిషియల్ వారికి జ్యుడిషియల్ రిమాండు ఇవ్వడం జరిగింది. కేసు దర్యాప్తులోవుంది.

( సభలోని అన్ని పార్టీలకు చెందిన గౌరవ ప్రతి పక్ష సభ్యులు అందరూ తమకు హోం మంత్రి గారు చదివిన స్టేట్‌మెంట్ కాపీ సర్క్యులేట్ చేయబడలేదని , సర్కులేట్ చేయాలని సభాపతిని కోరారు. )

శ్రీ కె. జానా రెడ్డి: అధ్యక్షా, తొందరగా స్టేట్‌మెంట్ తయారు చేయడం జరిగింది. అందుచేత ఎక్కువ కాపీలు ఆగస్టు హౌస్ లో సభ్యులకు అందరికీ అందజేయలేక పోయాము. పార్టీల వారీగా ఫ్లోర్ లీడర్సుకు మాత్రమే అందజేయడం జరిగింది.

మేడం డెప్యూటీ స్పీకర్ : ఎవరైనా క్లారిఫికేషన్సు ఉంటే అడగండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడం స్పీకర్, ఈ రోజు పత్రికా విలేఖంకులను నిర్బంధించి, వారిపై కేసులు పెట్టి, వారిని అరెస్టు చేసి మొత్తం వారి యొక్క పత్రికా స్వేచ్ఛ పై దాడి చేయడం జరిగింది. ప్రతిపక్షాలు ఒక వైపు, యావత్ విలేఖరులంతా కూడా గత మూడు లేక నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్నారని మనవి చేస్తున్నాయి. ఇందులో ముఖ్యంగా మనం ఒక విషయంపై ఆలోచన చేసుకోవాలి. ఒక ప్రజాస్వామ్య దేశంలో మనం ఉన్నాం . ఎన్నికలే ప్రజాస్వామ్యంలో అంతిమం కావు. ఎన్నికలు ఒకటే ప్రజాస్వామ్యం కూడా కాదు. ఎన్నుకోబడిన ప్రభుత్వం సర్వ అధికారాలతో తన ఇష్టానుసారంగా పోతూ ఉంటే ప్రజాస్వామ్యం ఒప్పుకోదు. ఆ వ్యవస్థకు అనేక విధానాలు ఉన్నాయి. దానికి చెక్స్ అండ్ బ్యాలెన్సస్ , సిస్టెమ్స్ ఉన్నాయి

శ్రీ ఎన్. రఘు వీరారెడ్డి : అధ్యక్షా, ఛైర్‌కు, ఛైర్ ద్వారా ఇక్కడ ఉన్న గౌరవ సభ్యులకు నా సబ్మిషన్. ఏమంటే, మీరు వారిని అడగమంది , క్లారిఫికేషన్సు గురించి. సిద్ధాంతాలను గురించి, పత్రికా స్వేచ్ఛ గురించి కాదు. ఆ విధంగా మాట్లాడాలంటే సెపరేట్‌గా ఒక డిబేట్ పెట్టండి. దానికి సమాధానం చెప్పడానికి ప్రభుత్వం తయారుగా ఉంది. మేము అడుగుతున్నది క్లారిఫికేషన్సు. దయచేసి దాని మీద అడగవలసిందిగా కోరుతున్నాం . దీని గురించి ముఖ్యమంత్రి గారు ఇంకో అనౌన్సుమెంటు చేయాల్సిన అవసరం ఉంది. కాబట్టి నా రిక్వెస్టు ఒకటే. దేవేందర్ గౌడ్ గారూ ఉపన్యాసం వద్దు. అది మాట్లాడాలంటే సెపిరేట్ డిస్కషన్ పెట్టండి. ఆ విధంగా ప్రత్యేకంగా పెట్టడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. వారు క్లారిఫికేషన్సుకే పరిమితం అయితే బాగుంటుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్): మేడమ్ స్పీకర్ గారూ, రాష్ట్రంలో ప్రతి రోజూ అనేక విధాలైన నేరాలు జరుగుతూ ఉంటాయి. పోలీసులు రోజూ కొన్ని వేలాది కేసులను పెడుతూ ఉంటారు. ఈ శాసన సభలో ప్రత్యేకంగా ఇటువంటి చర్చ వచ్చిందంటే ఎందుకు వచ్చిందో, ఏ పరిస్థితిలో వచ్చిందో వివరించకుండా , మనం ఏదో ఇద్దరి పైన కేసులు పెట్టిన సందర్భంలో ఇక్కడ చర్చ చేయము. రఘు వీరారెడ్డి గారు బాధ్యత గల మంత్రి గారు. మీరు ఎవరి గురించి మాట్లాడుతున్నారో, ఎందుకు మాట్లాడుతున్నారో, దాని యొక్క ఇంపార్టెన్సు ఏమిటో తెలుసుకోవాలి. ఆయనను నేను రిక్వెస్టు చేస్తున్నాను. లేకపోతే 420, 445 లేదా ఇంకేవో రెండు సెక్షన్సు మీదో మాట్లాడటం కోసం కాదు మేము ఇక్కడ నిలబడింది.

ఈ నాడు టోటల్‌గా ఒక డెమోక్రసీలో, ఒక ప్రజాస్వామ్య దేశంలో మనం ఉన్నాము. ఎందుకంటే ఈ రోజు ఇక్కడ మీ ప్రవర్తనా, మీ ధోరణి ఎలా ఉందంటే, మీరంతా ఏదో మహారాజులు అనుకుంటున్నట్లుంది. " మేం ఎన్నుకోబడ్డాము, మా చేతిలో రాజ్యం ఉంది మేం ఏం చేసినా నడుస్తుంది. మేము ఏమి చేసినా మీరు వినాల్సిందే, లేదంటారా తీసుకుపోయి జైల్లో పెడతాం " అనే పద్ధతిలో ఈ రోజు మీ పరిస్థితి ఉంది . మీ వ్యవహార శైలి ఎలా ఉందంటే, మీరసలు ఒక ప్రజాస్వామ్యంలో ఉన్నారా? ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, ప్రజాస్వామ్య ధర్మకర్తలుగా పని చేయవలసిన మీరు మహారాజులు అనుకుంటున్నట్లుగా ఉంది. మీరు

మహారాజులు కాదయ్యా, కాస్త భూమ్మీద నిలబడండి. మీరు ప్రజాస్వామ్య దేశంలో ఉన్నారు. మీరు రాజరిక వ్యవస్థలో లేరని చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. I want to remin d you not only in this particular actiokn._ ఈ ఒక్క ప్రత్యేకమైన రెండు కేసుల మీదనే కాదు. మీ ధోరణి ని, మీ ప్రవర్తనను, మీ స్టైల్‌ను , మీ మెన్షనింగ్‌ని చూస్తే పూర్తిగా ఓ నియంతృత్వ ధోరణితో మీరు పోతున్నట్లుంది. అది మంచిది కాదని చెప్పడానికే నా ఈ ప్రయత్నం . పత్రికల వారు ఏం చేస్తారు?

పత్రికలలో అనేక విషయాలు వస్తాయి. ప్రభుత్వంలో ఉన్న వారు ఈ నాడు ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు, ఈ నాడు ప్రజల జీవితాలకు సంబంధించి అనేక నిర్ణయాలు రాజ్యాంగపరంగా చేయవలసిన బాధ్యత కలిగి ఉన్నారు. మీ ప్రభుత్వానికి ఆ బాధ్యత ఉంది. నేను లేదు, కాదు అనడం లేదు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం కూడా మంచి నిర్ణయం తీసుకోవాలి. మీరే సర్వంగా ప్రభుత్వం నిర్ణయాలు మీ ఇష్టానుసారంగా చేయడానికి వీలు లేదు. కనుక అక్కడ మీ నిర్ణయాలు మంచివా, చెడ్డవా అన్నదానిని మీరు చూసుకోవాలి. మీరు తీసుకున్న నిర్ణయాల ఫలితంగా ఏమి జరుగుతుందో ఏమిటో , ఆ నిర్ణయాలను తెలియజేసే బాధ్యత పత్రికలపై ఉంది.

మ 12.50

అది ఒకవేళ వాళ్లకు తెలిసినటువంటి సమాచారం తప్పు అయినట్లయితే మీరు దానికి వివరణ ఇచ్చుకొనే అవకాశం వుంది. అదే విధంగా అనేక వేదికలున్నాయి, అనేక రకమైనటువంటి వెసులుబాటులు మనకందరికీ ఇవ్వబడ్డాయి. అది వదిలి నా చేతులలో అధికారం వుంది అనే ఉద్దేశ్యంతో వాళ్లను అరెస్ట్ చేయించి, జైళ్లలో పెట్టించి, సెక్షన్స్ పెట్టి భవిష్యత్తులో ఇంకెవరైనా ఇటువంటి కార్యక్రమం చేసినట్లయితే ఖబడ్దార్ అనే పద్ధతిలో వాళ్లను బెదిరించడానికి చేస్తున్న కార్యక్రమమే తప్ప ఇంకొకటి కాదు. పక్కన వున్న పాకిస్థాన్‌లో జరుగుతున్న కార్యక్రమం ఏమిటో, అదే విధంగా అక్కడి ముషారఫ్‌లాగా మేము కూడా ప్రవర్తిస్తామంటే కుదరదని మేము ఇక్కడ చెప్పదలచుకున్నాము. ఈనాడు you are accountable to this House, you are accountable to the people of this country as well as the state. ఆ విధంగా మీరు హౌస్‌లో వస్తే మీరు అకౌంటబుల్ కాదు. ఇక్కడకు వస్తే మమ్ములను బెదిరించి అపోజిషన్ పార్టీ నోరు మూయడానికి ప్రయత్నం చేస్తారు. బయటకు వస్తే పత్రికలను బెదిరిస్తారు. అదే విధంగా మీకు ఎదురు నిలబడి ఎవరూ మాట్లాడడానికి వీలులేదు. ఈ విధమైన నియంతృత్వంతో, వ్యవహారంతో మీ ప్రభుత్వం పరిపాలన కొనసాగుతుంది. ఇది మంచిది కాదు, ఇది వినాశనానికి దారి తీస్తుంది తప్ప ఇది మీకు మంచిది కాదని చెప్పదలచుకున్నాము. ఈనాడు మీరు ఇద్దరిని తీసుకువచ్చి అరెస్ట్ చేశారు. సస్పెన్షన్ మీద కేసులు పెట్టారు.

మేడం డిప్యూటీ స్పీకర్ : ఒక్క నిమిషం కూర్చోండి. కిరణ్ కుమార్ రెడ్డి గారూ మాట్లాడండి.

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి : అమ్మా, డిప్యూటీ స్పీకర్ గారూ, మా రిక్వెస్ట్ అంతా ఈ స్టేట్‌మెంట్ ఎందుకు ఇస్తున్నాము, అవసరం ఏమి? హోం మినిష్టరుగారు ఒక స్టేట్‌మెంట్ చేశారు. దానిలో వున్న వాస్తవాలు లేదంటే నిజాలు ఇవి, ఈ విధంగా వున్నాయంటే మాకేమీ అభ్యంతరము లేదు. స్టేట్‌మెంట్‌కి కన్‌ఫైన్ అయ్యి చెప్పాలని కోరుతున్నాను. జనరల్‌గా ఎప్పుడైనా డిబేట్ పెట్టుకుంటే మేము మాట్లాడతాము, మీరు మాట్లాడుదురు పత్రికల గురించి, పత్రికా స్వేచ్ఛ గురించి. మనం ఏమీ మాట్లాడనక్కరలేదు. ఈ ఇన్సిడెంట్‌లో హోం మినిష్టరు ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు కన్‌ఫైన్ అయ్యి, దయచేసి ఇది కంక్లూడ్ చేయాలని కోరుతున్నాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడం స్పీకర్ గారూ, ప్రభుత్వం చాలా పెద్ద యంత్రాంగం. ప్రభుత్వంలో చేస్తున్న నిర్ణయాలు ఏమైనా అమలవుతున్నాయా అని చూడడానికి అనేక రకాలైనవి ఈ దేశంలో అందుబాటులో వున్నాయి. అందులో ప్రధానమైనవి పత్రికలు. పత్రికలలో ఒకవేళ వాళ్ల తప్పు రాశారంటే మీరు ఖండించండి. వాళ్ల తప్పు రాస్తే మీరు తప్పని ఖండించండి. అల్టిమేట్‌గా వాళ్లేమీ, మేమేమి ఖూనీలు చేయలేదు, మర్డర్లు చేయలేదు, దొంగతనాలు చేయలేదు. మీరైతే మీయొక్క హౌసింగ్ ప్రోగ్రాంలో అధ్యక్షా, ఇదే హౌస్‌లో నేను నాలుగు రోజుల క్రితం ఒక అంశాన్ని ప్రస్తావనకు తీసుకువచ్చాను. హౌసింగ్ స్కీంలో వాలంటరీ డిస్‌క్లోజర్ స్కీం ఒకటి మీరు పెట్టారు.

మేడం డిప్యూటీ స్పీకర్ : మీరు వివరణ అడగండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఏ చట్ట ప్రకారంతో పెట్టారని నేను అడిగాను. ఈ రోజు అదే విషయమై హైకోర్టు అడిగింది. ఇవాళ ప్రభుత్వాన్ని హైకోర్టు నిలదీసింది. ఏ చట్ట ప్రకారంగా దొంగతనం చేసిన వ్యక్తిని, నేనేదో అంటే ఆయనేదో పేదవాళ్లు దొంగతనం చేశారని మంత్రి తప్పుదారి పట్టించారు. ఈ రోజు అదే విషయమై హైకోర్టు అడిగింది. తప్పు చేసినటువంటి వ్యక్తులను ఏ విధంగా చేస్తారు? అదే పద్ధతిలో ఏ విధంగా తప్పులు జరుగుతున్నాయో వాళ్లకు సమాచారం దొరికిన ప్రకారంగా వాళ్లు ప్రచురించారు. ఆ సమాచారం తప్పు అని చెప్పండి. ఆ సమాచారం ఇచ్చిన వ్యక్తులు వాళ్లు తప్పుడు వ్యక్తులని మీరు ప్రకటనలు చేయండి. అంతేగాని వాళ్ల మీద కేసులు పెట్టి, వాళ్లను జైళ్లలో పెట్టడం అనేది ఎంతవరకూ సమంజసమో ఒకసారి ఆలోచన చేయాలి. 420 కేసులు గానీ ఎటువంటి సెక్షన్‌లు పెట్టారండీ వాళ్లపైన. ఈ విధమైన సెక్షన్‌లు పెట్టి మీరు ఏమి సందేశాలు ఇస్తున్నారంటే మాకు ఎగెనెస్ట్‌గా రాసిన వాళ్ల మీద కేసులు పెట్టబడతాయి, ఇంకెవరూ రాయడానికి వీలులేదనే పద్ధతిలో మీరు ఈ విధమైన విధానాన్ని అవలంబించడం మంచిది కాదని చెప్పదలచుకున్నాను. కనుక వాళ్లను అన్‌కండిషనల్‌గా ప్రభుత్వం కేసులు విత్‌డ్రా చేయాలి. అన్‌కండిషనల్‌గా వాళ్లను ఇమ్మీడియట్‌గా రిలీజ్ చేయాలి. ఈ విధమైనటువంటి చర్యలకు, కక్ష సాధింపు చర్యలకు, సమాచారాన్ని పూర్తిగా గొంతు నొక్కే చర్యలకు పాల్పడమని చెప్పి ప్రభుత్వం ఎస్యూరెన్స్ ఇవ్వాలి. ఆ విధంగా తక్షణమే చెప్పాలని చెప్పి మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు మొన్న ఈ శాసనసభలో జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఈ రోజు పత్రికలలో, హైకోర్టులో వచ్చిన విషయాన్ని కూడా వారు మళ్లీ ప్రస్తావించడం జరిగింది. హైకోర్టు ఈరోజు ఏమడిగిందంటే మీరిచ్చిన వాలంటరీ డిస్‌క్లోజర్‌కు ఏ విధంగా మీరు ఇచ్చారు, దానిలో మీ ప్రభుత్వ నిబంధనలు వర్తిస్తున్నాయా? ఆ విషయాలన్నీ కూడా హైకోర్టులో పొందుపరచమని చెప్పింది తప్ప మీరు ఇచ్చింది తప్పు, ఇది జరగకూడదు, ఈ విషయాలు ఇంకా వారు నిర్ధారించలేదు. దేవేందర్ గౌడ్ గారికి ఏమి ఇన్‌ఫర్‌మేషన్ వచ్చిందో మాకు తెలియదు అనేది ఒక విషయం. రెండవదేమిటంటే పత్రికల గురించి, పత్రికా స్వేచ్ఛ గురించి వీటన్నింటి గురించీ మాట్లాడుతున్నారు, చాలా సంతోషం. కాని ఒక్క విషయాన్ని రెండు రోజుల క్రిందట మీ గౌరవ సభ్యులు అయ్యన్నపాత్రుడు గారు కూడా ఇక్కడే వున్నారు. వారు కూడా సభలోనే వున్నారు. నిన్న టి.వి.లో ఒకటి చూశాను. నిన్న వారన్న మాటలు ఏమంటే పత్రికలు బ్లాక్‌మెయిలింగ్‌కి ప్రతిరూపాలని, పత్రికలు అవినీతికి మారుపేరని. వారు అన్నారో, లేదో నాకు తెలియదు కాని ఆ విషయాలను మరి ప్రధాన పత్రికలలోనూ, టి.విలలోనూ బ్యానర్ ఐటెమ్స్‌గా వేశారు. ఆ విషయాన్ని వారు

అంటున్నప్పుడు ఏ ఉద్దేశ్యంతో అన్నారు. మనం మాట్లాడేకంటే అక్కడ జరుగుతున్న ఇన్సిడెంట్స్‌ని బట్టి హోం మినిష్టరు గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో వాస్తవం ఎంత వుందో ఆ విషయాన్ని తమరు అడిగి క్లారిఫికేషన్ తీసుకుంటే బాగుంటుంది గాని, కేసుల గురించి వారు రాసిందానికంటే, ఏదైతే ట్యాంపరింగ్ చేశారో ప్రభుత్వం తాలూకా ఫోరం ఏదైతే వుందో అందులో లేని పేర్లు రాసి, ట్యాంపరింగ్ చేసి తద్వారా అవినీతి కార్యక్రమాన్ని ఆ విధంగా ప్రేరేపించడానికి, ప్రోత్సహించడానికి చేస్తున్న కార్యక్రమానికి ఈ కార్యక్రమం జరుగుతుంది. ఆ విషయాన్ని తమరు పరిశీలనకు తీసుకోవాలి. ఇంకా మీకు కావాలంటే దాని మీద ఇంకా రెండు,మూడు ప్రశ్నలు అడిగి వివరం తెలుసుకోవాలి తప్ప మీరు వచ్చి మొత్తం స్వేచ్ఛ గురించి చెబుతూ మేము వున్నప్పుడు బ్రహ్మాండముగా వుంది. పత్రికలను మేము వచ్చి స్వాగతించాము. అసలు పత్రికా రంగాన్ని పొల్యూట్ చేసింది మీరు కాదా అని చెప్పి అడుగుతున్నాను. ఆ రోజున మీ పార్టీ కాదా అని అడుగుతున్నాను. ఈ రంగానికి ఈ రోజున ఈ స్థితిని సమాజంలో తేవడానికి కారణం మీ పార్టీ, మీ తాలూకా నాయకులు, మీ తాలూకా పార్టీ కాదా అని చెప్పి అడుగుతున్నాను. కాబట్టి వాస్తవాలు మర్చిపోయి ఇవ్వాళ ఇక్కడి నుండి అక్కడ కూర్చున్నాము కాబట్టి మేమంతా దేవతలం అయ్యాము, ఇంతకు ముందు కంటే ఇంకా బాగా విశ్వాసులం అయ్యాము, పవిత్రులము కావడానికి గంగానదిలో స్నానం చేసి వచ్చామని చెప్పడానికి దయచేసి ప్రయత్నం చేయవద్దు. దేవేందర్ గౌడ్ గారూ, వాస్తవాలు మీరు తెలుసుకోండి. హోం మినిష్టరు గారు ఇచ్చిన వివరణను మీరు ఒకసారి పరిశీలించండి. అందులో ఏమి తప్పు జరిగింది, అందులో అతిగా ప్రభుత్వం ఏమి స్పందించింది అనే దానిపైన ఏదైనా వుంటే చెబితే బాగుంటుంది తప్ప అవకాశం వచ్చింది కదా, మేమంతా పవిత్రులం మీరంతా కూడా అపవిత్రులు అని చెప్పడానికి దయచేసి ప్రయత్నం చేయవద్దని తమ ద్వారా కోరుతున్నాను.

( అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః నేను క్లారిఫై చేయాలి కదా ఆయన అన్న దానికి.

మేడం డిప్యూటీ స్పీకర్ ః దేవేందర్ గౌడ్ గారూ, మీరు వివరణ ఇచ్చుకుంటారా, అయ్యన్న పాత్రుడు గారా, ఎవరు? జంటగా ఇస్తారా. మరి వారిని కూర్చోమని మీరు చెప్పండి. మీరందరూ లేచి నలుగురి పేర్లు పిలిచిన తరువాత ఎవరి పేరు. మీరు చెప్పి కూర్చోపెట్టండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః మేడం స్పీకర్ గారూ, హైకోర్టు వారు ఈ రోజున ఏ చట్ట ప్రకారంగా మీరు ఇచ్చారో తెలియజేయండని చెప్పింది వాస్తవమా, కాదా? వాలంటరీ డిస్‌క్లోజర్ స్కీంకు చట్టంలో ఏ ప్రొవిజన్ అయినా ఏదైనా వుందా? మీ ప్రభుత్వ ప్రకారంగా మీ ఇష్టానుసారంగా మీరు తీసుకోడానికి ఎవరు అనే పద్ధతిలో హైకోర్టు మిమ్ములను అడిగిందా, లేదా? మంత్రిగారికి ఒకవేళ తెలుసుంటే అడగమనండి. నేను పత్రికలు చదివి, పత్రికలలో వచ్చిన వార్తలనే నేను అడిగాను.

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

అది నువ్వు అక్కడికి వెళ్లి జవాబు చెప్పుకోవయ్యా, హైకోర్టుకు వెళ్లి చెప్పండి. నాకు తెలిసింది మీకు చెప్పాను. నేను ఐదు రోజుల క్రితం ఇదే హౌస్‌లో చెప్పాను. నాకు కొంతవరకూ నాలెడ్జ్ చట్టమునకు సంబంధించింది వుంది గనుక ఏ చట్ట ప్రకారంగా చేశారో నాకు అర్థం కాలేదని చెప్పాను. అదే విషయం హైకోర్టు చెప్పిందనే విషయాన్ని మీ ముందుకు తీసుకువచ్చాను.

మ. 1.00

ఆ విషయంలో మీరు హైకోర్టుకు ఏవిధంగా చెప్పుకుంటారో చెప్పుకోండి. పత్రికలపై సొంత అభిప్రాయాలు, వ్యక్తిగత అభిప్రాయాలు కలిగి ఉండే స్వేచ్ఛ ఉన్నది. ఈ సభలో ముఖ్యమంత్రితో సహా మంత్రులంతా మీ మీ అభిప్రాయాలు చెప్పుకున్నారు, కాదని, లేదని నేను అనను. మీ అభిప్రాయాలు తప్పని, కరెక్ట్ కాదని నేను చెప్పను. వ్యక్తిగత అభిప్రాయాలను గౌరవించాల్సిందే. ఒకవేళ ఏదైనా ఒక వార్త ప్రసార సాధనాల్లో ఎవరిపైన అయినా వచ్చిన సందర్భంలో అది తప్పుడు సమాచారమని, ఈ వార్త తప్పని చెప్పే అధికారం, స్వేచ్ఛ మీకు ఉన్నది. ప్రజాస్వామ్య దేశంలో పత్రికల్లో వచ్చింది తప్పని, వారిమీద కేసులు పెట్టడం మొదలుపెడితే మీరు ఎంత మందిని జైలులో పెడతారు? ఇది ప్రజాస్వామ్యమా? లేక నియంతృత్వమా? ఎవరు మాట్లాడితే వారిని జైల్లో పెట్టడం, అన్ని సెక్షన్లు కలిపి కేసులు పెట్టడానికి అవకాశముంటుంది.

మీరు ఇంతకు ముందు చెప్పినట్లుగా పాత్రికేయుల సమావేశంలో మాట్లాడిన ప్రతివారిమీద డిఫమేషన్ కేసులు వేయవచ్చు. మీరు అలా ఎంత మంది మీద కేసులు పెడతారు. ఆ విధంగా ఇంతకు ముందు ప్రభుత్వం కూడా కేసులు పెడితే మీకు ఇక్కడకు వచ్చేవారా? ప్రజాస్వామ్యంలో మనం ఉన్నామని నేను మీకు గుర్తుచేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ఉన్న మీకు ఓపిక ఉండాలి, ఓర్పు ఉండాలి. మీరు మీ ఇష్టానుసారం వచ్చినట్లు చేస్తామంటే ప్రజాస్వామ్యంలో కదురదు. మీరు మూడు సంవత్సరాల క్రితం ఇక్కడ కూర్చున్నప్పుడు మీరు ఏవిధంగా ఉండేవారు? మూడు సంవత్సరాల క్రితం ప్రజలు మీకు అధికారం ఇచ్చినందుకు మీరు నేను నా పద్ధతిలో సర్వాధికారుడనని మీరు వ్యవహరించడం బాగాలేదు. ఈ విషయాన్ని మేం ఇక్కడ చెప్పడమే కాదు, ప్రజలంతా కోడై కూస్తున్నారు. ఆ విషయంలో మీరు సత్ ప్రవర్తనతో, ప్రజాస్వామ్య పద్ధతిలో ఉండమని నేను చెబుతున్నాను. ఆ విధమైన సందేశం మీరు ఇవ్వాలి. మీరు భయపెట్టి దారిలోకి తెచ్చుకోవాలనే దానిలో భాగంగా పత్రికా విలేకరుల మీద కేసులు పెట్టారు. ఆ విధంగా కేసులు పెడితే ఒక్క వార్త రాదు. గతంలో మీ పార్టీ నాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధీగారు పత్రికలపైన, పత్రికా స్వేచ్ఛ పైన అప్పుడు పెట్టిన కట్టుబాట్ల మూలంగా she paid a heavy price for it. దానికి చాలా పెద్ద మూల్యం చెల్లించారు. మీరు కూడా నియంతృత్వ ధోరణితో ఉంటే అది తప్పని చెబుతున్నాను. మీరు మీ ఇష్టం అనుకుంటే అది మీ కర్మ.

SRI N.RAGHUVEERA REDDY: Madam, I am very sorry. దేవేందర్‌గౌడ్‌గారు ఈ విధంగా ప్రవర్తిస్తారని నేను అనుకోలేదు. He is misleading and misusing the opportunity given by the Speaker. ఇప్పుడు హోంశాఖ మంత్రిగారు కేసు పూర్వాపరాల గురించి చాలా స్పష్టంగా చెప్పారు. కేసు ఎక్కడ ట్యాంపర్ చేశారో, అధికారులను ఎలా బ్లాక్‌మెయిల్ చేశారో, దానిమీద కేసు పెట్టారు తప్ప పత్రికల్లో రాసిన వార్త మీద కాదు. దేవేందర్‌గౌడ్‌గారు ఇప్పుడు పత్రికా స్వేచ్ఛ గురించి మాట్లాడారు. నీతుల గురించి మాట్లాడుతున్నారు. మాకు నీతులు చెప్పాల్సిన అవసరంలేదు. పత్రికలను పూర్తిగా గౌరవించే పార్టీ మాది. వారు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారు. మీకు సీట్లు ఎలా వచ్చాయి? ఎన్టీ రామారావుగారిని వెన్నుపోటు పొడిచి సీట్లు తెచ్చుకున్నారు. మీరు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతారా? మీరు పత్రికల గురించి మాట్లాడతారా? నాకు తెలుసు మీ బతుకు.

పత్రికలు లేకుండా పోతే, టీవీ లేకుండా పోతే ఆక్సిజన్ పైప్ లాగా వీరికి పనిచేస్తుంది కాబట్టి నాలుగు రోజులు పత్రికల్లో రాకుండా పోతే తెలుగుదేశం పార్టీ నిర్వీర్యమైపోతుంది. ఆ తరువాత ఈ రాష్ట్రంలో

కనిపించదు. ఒక్కటి చెప్పండి. పత్రికలపై, మీడియాపై మీకు ఎంత గౌరవముందో తెలియదు కానీ మా పార్టీకి, మాకు పత్రికలంటే పూర్తి గౌరవముంది. ఎవరైనా దానిని ఒక సిస్టమ్‌లో బ్లాక్‌మెయిల్ చేసినా, నేరంచేసినా దానిని మీరు ప్రశ్నిస్తున్నారంటే ఆ భగవంతుడు కూడా మిమ్మల్ని క్షమించడు. పత్రికల్లో రాసిన దానిమీద కాదు కేసు పెట్టింది. జరిగిన విషయంపై దర్యాప్తు చేపించామని హోంమంత్రిగారు చెప్పారు. కానీ జరిగిన విషయాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. అలా చేయవద్దని కోరుతున్నాను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)
(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ అయ్యన్నపాత్రుడుగారికి వివరణకోసం అవకాశమివ్వాలని కోరారు.)

శ్రీ నాయని నర్సింహారెడ్డిః అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షం మాట్లాడిన తరువాత మా పార్టీకి అవకాశమివ్వండి.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, మంత్రి సత్తిబాబుగారు వాస్తవాలు తెలియకుండా మాట్లాడడం అంత మంచిది కాదు. ఆయన మాట్లాడితే అబద్ధాలు. వారు బాధ్యత గల మంత్రి. టీవీలో చూశానని చెప్పడం కాదు. మీరు వాస్తవాలు తెలుసుకోవాలి. ఆరోజు సమావేశంలో నాతోబాటు గౌరవసభ్యులు శ్రీ దేముడుగారు కూడా ఉన్నారు. బాధ్యత గల మంత్రి పదవిలో ఉండి వారు అలా మాట్లాడడం బాగాలేదు. బాధ్యతగల మంత్రి స్థానంలో ఉండి అబద్ధాలు చెబితే ఎలా? ఆ సభలో వాస్తవంగా జరిగినదేమంటే అక్కడ రైతులు ఉద్యమం చేస్తున్నారు. ఉద్యమం చేయడంకోసం అక్కడ సమావేశమయ్యాం . కమ్యూనిస్టు పార్టీలు సమావేశం ఏర్పాటుచేసిన తరువాత ఆ సమావేశంలో రైతులు చేస్తున్న ఉద్యమం గురించి పత్రికా విలేకరులనుద్దేశించి ఉద్యమంగురించి వాస్తవాలు రాయండి, ఉద్యమాన్ని నీరుగార్చవద్దు. ఇవాళ రైతులను మోసం చేస్తున్నది జిల్లా మంత్రిగారు, కాంగ్రెస్ నాయకులు తప్పించి మిగతా పార్టీ వారు కాదు కావున వాస్తవాలు రాయండి. మీరు వాస్తవాలు రాయడంలేదని కాంగ్రెస్ పార్టీ వారు అంటున్నారు. పత్రికలవారు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని అంటున్నారు. ఆ మాటలను వాస్తవం చేయకండి అనే విషయంలో నేను చెప్పాను తప్ప పత్రికా స్వేచ్ఛ కోసం కాదు. పత్రికలను మేం గౌరవించినట్లుగా మీరు గౌరవించలేదు.

పత్రికలను గౌరవించడం మాకు తెలుసు. మీ ముఖ్యమంత్రిగారు కొన్ని పేపర్లను చదవవద్దని, ఆ పత్రికలను చదివితే మనం ఏమీ చేయలేమని చెప్పారు. కావున మంత్రి సత్తిబాబుగారు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిది. మీరు బాధ్యత గల మంత్రి. రోడ్ల మీద మాట్లాడినట్లు మాట్లాడడం కాదు. ( ఈ సందర్భంలో మైక్ కట్ చేయబడింది.)

(మాట్లాడే అవకాశమివ్వాలని తెరాస సభ్యులు శ్రీ ఎస్.రామలింగారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ మధ్య వాగ్వాదం)

డిప్యూటీ స్పీకర్ః రామలింగారెడ్డిగారూ, మీరు మాట్లాడండని చెబుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణః అధ్యక్షా, నేను మాట్లాడే ముందే చెప్పాను. అయ్యన్నపాత్రుడుగారు అన్నారో, లేదో నాకు తెలియదు కానీ టీవీల్లో వచ్చిందని చెప్పాను. ఆ సభలో నేను లేను, టీవీలో చూశాను,

పత్రికల్లో చదివాను. ఆ విషయమే మీకు చెబుతున్నానని చెప్పాను. ముందే ఆ క్లారిఫికేషన్ ఇచ్చాను. ఆ విషయం టీవీల్లో వచ్చిందని చెప్పాను. అయితే టీవీల్లో, పత్రికల్లో వచ్చినది తప్పు అనుకొన్నప్పుడు పత్రికల్లో, టీవీల్లో వస్తున్నది వాస్తవం కాదని వారు అంగీకరించాలి. ఇందాక దేవేందర్‌గౌడ్‌గారు కూడా అన్నారు. పత్రికా స్వేచ్ఛకు, నిజాయితీని వారు మాట్లాడేటప్పుడు టీవీల్లో వచ్చింది తప్పు అని వారు అంగీకరించాలి. రెండో విషయం నేను టీవీల్లో చూశాను. వారితోబాటు వేదికపై సీపీఐ నాయకులు నారాయణగారు, శాసనసభ్యులు శ్రీ దేముడుగారు కూడా ఉన్నారు. పత్రికల్లో వచ్చినది వాస్తవమో, కాదో నాకు తెలియదు. అయ్యన్నపాత్రుడుగారు మాట్లాడిన మాటలకు నేను మీకు క్షమాపణలు చెబుతున్నానని నారాయణగారు కూడా చెప్పిన వార్తను నేను టీవీల్లో కూడా చూశాను. ఆ టీవీ తాలూకు క్యాసెట్ తమరికి పంపిస్తాను. ఆయన వ్యక్తిత్వం గురించి, వారు మాట్లాడిన మాటల గురించి నేను మాట్లాడడంలేదు. టీవీల్లో వచ్చిన విషయాన్ని పత్రికలు ఇలా రాస్తున్నాయని చెప్పాను. ఒక వేళ అయ్యన్నపాత్రుడుగారు చెప్పిందే వాస్తవమైతే, వారిని తప్పుగా నిర్ధారించి, ఆయన మాట్లాడిన మాటనలను టీవీలో, పత్రికల్లో చూపడం పత్రికా స్వేచ్ఛకు ధర్మమా అని అడుగుతున్నాను.
మ.1.10

ఆయన అన్న మాటలను టీవీల్లో చూడడం, పత్రికల్లో చూడడం పత్రికా స్వేచ్ఛకు న్యాయమా, ధర్మమా అని అడుగుతున్నాను. పత్రికలు వక్రీకరించి ఆయన అన్న మాటలను వ్రాయడం ద్వారా వారి తాలూకు వ్యక్తిత్వాన్ని పత్రికల్లో వ్యాసాలు క్రియేట్ చేయడమేనా ఈ పత్రికల స్వేచ్ఛ అని దేవేందర్ గౌడ్ గారిని అడుగుతున్నాను. దీనికి ఏం సమాధానం చెబుతారు అని వారిని అడుగుతున్నాను. ఇవాళ ఆయన ఇచ్చిన దానిని ఆయన వివిరణ అనలేదు అంటే అది పత్రికల తప్పే. ఇవాళ మాట్లాడుతున్న పత్రికలు వ్రాస్తున్నవన్నీ కూడా వాస్తవాలని, పత్రికలు దైవసమ్మతులు అని అనుకున్నట్లయితే మొన్న మధ్యంతర ఎన్నికలు విజయనగరంలో జరిగాయి. నా మీద ఏన్నో కొన్ని వందల పుటలు వ్రాశారు. ఆ రాసినదాన్ని అటు పక్కన కూర్చున్న చంద్రబాబు నాయుడు గారు ఆ రోజు వచ్చి దాన్ని కథలు కింద, కవిత్వాల కింద చెప్పారు. కానీ ప్రజలు ఏం చేశారు, ఎన్నికల్లో మాకు విజయం చేకూర్చారు. మీరు వ్రాసినవి తప్పు, మీరు మాట్లాడినవి తప్పు అని మీకు బుద్ధి చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

మేడం డిప్యూటీ స్పీకరు : నాకేమన్నా ముందు రాసిచ్చారా వాళ్లు, నేను అబ్జెక్షన్ చెప్పడానికి? రామలింగారెడ్డి గారు మీరు మాట్లాడండి. మైకు ఇచ్చిన తరువాత మాట్లాడండి.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి(దొమ్మాట్) : అధ్యక్షా, ముఖ్యంగా ఇటు కాంగ్రెసు పార్టీ గాని, ఇటు తెలుగుదేశం పార్టీ గాని రెండు పార్టీలు కూడా ఈ రోజు " ఆవులు ఆవులు కొట్లాడుకుంటే లేగల కాళ్లు విరిగిపోయే పరిస్థితి " ఈ రాష్ట్రంలో దాపురించింది. ముఖ్యంగా ఈ పత్రికా స్వేచ్ఛ గురించి మాట్లాడే నైతిక హక్కు నిజంగా ఈ రెండు పార్టీలకు కూడా లేదు.

(రామలింగా రెడ్డి గారు మాట్లాడుతున్న సమయంలో తెలుగుదేశం మరియు కాంగ్రెసు పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

మీరు దౌర్జన్యం చేయవద్దు, మీరు దౌర్జన్యం చేయవద్దు. ఈ రోజు ఇస్యూ ఏమంటే ఇద్దరు విలేకరులు శ్రీరాములు మరియు ఉరకుంద అనే ఇద్దరు అరెస్ట్ అయ్యారు. ఈ అరెస్టులకు సంబంధించి అరెస్ట్ అయిన

ఇద్దరిని బయటకు తీసుకువద్దాము అనే ఆలోచన అటువుంచి, రెండు పక్షాలు రాజకీయ పబ్బం కోసం మాట్లాడడమే తప్ప మరొకటి కాదు. వాస్తవంగా విలేకరులను అరెస్ట్ చేసి ప్రభుత్వం చాలా తప్పు చేసింది. వారిని అరెస్ట్ చేయడం చాలా తప్పు.

( కాంగ్రెసు సభ్యుల నుంచి ఈ విషయంపై అభ్యంతరం వ్యక్తం చేయడం జరిగింది )

నన్ను చెప్పనీయండి, చెప్పినాక మాట్లాడదాము. ముఖ్యంగా మన రాష్ట్రంలో జర్నలిస్టుల నుంచి ఏమన్నా పొరపాట్లు జరిగితే లేదా జర్నలిస్టుల నుంచి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు జరిగిన పక్షంలో దానిని నివారించడానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 'దాడుల నిర్ణాయక కమిటి' ని ఏర్పాటు చేసింది. ఒక జర్నలిస్టు పొరపాటు చేస్తే ఆ కమిటీకి రిఫర్ చేస్తారు. ఆ దాడుల నిర్ణాయక కమిటీలో హోం సెక్రటరీ గారు, డి.జి.పి. గారు, జర్నలిస్టుల నుంచి ఒక రాష్ట్ర స్థాయి నాయకుడు కూడా సభ్యులుగా వుంటారు. ఈ విధంగా రిఫర్ చేసి ఇక్కడ మా విలేకరులు తప్పు చేశారు. అయితే వాళ్ల మీద యాక్షన్ తీసుకోమని ప్రభుత్వానికి చెప్పి, వారు అట్లా చేసే సిస్టం వుండగా అట్లా కాకుండా పత్రికల మీద, పత్రికా యాజమాన్యాల మీద వున్న కోపాన్ని జర్నలిస్టుల మీద తీర్చుకోవడం సరికాదు. అరెస్టు చేసిన ఇద్దరు విలేకరులను బేషరుతుగా విడుదల చెయ్యాలని మా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. ఈ రోజు రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితి చూస్తూ వుంటే చాలా మంది జర్నలిస్టులను కాల్చి చంపిన ఘనత కాంగ్రెసు పార్టీది. గులాందాస్‌ని భూటకపు ఎన్‌కౌంటర్లో కాల్చి చంపిన తెలుగుదేశం పార్టీ వారు ఏమంటున్నారంటే జర్నలిస్టుల మీద, పత్రికా స్వేచ్ఛ మీద దాడులు జరుగుతున్నాయని అంటున్నారు. గులాందాస్‌ని చంపినపుడు అప్పటి హోం మంత్రి ఇపుడు తెలుగు దేశం పార్టీ తరపున రాజ్యసభ సభ్యులు. అప్పుడు జర్నలిస్టులను చంపిన వ్యక్తికే మీరు ఎమ్.ఎల్.ఎ. టిక్కెట్‌ను సిద్ధిపేట నుంచి ఇవ్వడం జరిగింది. కాబట్టి ఈ రోజు మేము అడిగేదేమంటే అరిటాకు వెళ్లి ముల్లు మీద పడ్డా, ముల్లు మీద అరిటాకు పడ్డా నష్టపోయేది అరిటాకే.

(సభలో నవ్వులు )

జర్నలిస్టులు ఇక్కడ కూడా ఒక యూనియన్‌గా కొట్లాడుతున్నపుడు యాజమాన్యాల మీద ఉన్న కోపాన్ని జర్నలిస్టుల మీద చూపడం భావ్యం కాదు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న వ్యక్తులు ముఖ్యంగా మన దేవేందర్ గౌడ్ గారు, చంద్రబాబు నాయుడు గారు గాని వీళ్ల హయాంలో జర్నలిస్టుల మీద చాలా దాడులు జరిగాయి.

మేడం డిప్యూటీ స్పీకర్ : చూడండి, మీరు క్లారిఫికేషన్ అడుగుతున్నారా? చర్చా ? చెప్పండి. కాదండి పాయింట్లు మాట్లాడుతానని లేచారు. అందరికీ ఇది ముఖ్యమే. మీ ఒక్కళ్లకే కాదు. అందరికీ సంబంధించిన వివరణను నేను అడుగుతున్నాను. క్లారిఫికేషన్ అడుగుతున్నారా? చర్చలో పాల్గొన్నారా? అని అడుగుతున్నాను. ఇది ఒక్క సభ్యులకు సంబందించిన అంశం కాదు. అందరూ కూడా దీన్ని ఫాలో అవ్వాలని చెబుతున్నాను.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి : మేడమ్ నా రిక్వెస్ట్ ఏమంటే, ఇదే విషయాన్ని ఇంతకుముందు మీరు తెలుగుదేశం పార్టీ సభ్యులకు, కాంగ్రెసు పార్టీ సభ్యులకు కూడా చెబితే బాగుంటుంది. మీరు అవకాశం ఇస్తేనే కదా మాట్లాడింది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ః ఒక్క నిమిషం ఉండండి. చూడండి, చూడండి అంటారు ఛైర్‌ని. వారు మాట్లాడేది ముందుగా ఇస్తే చూసి మాట్లాడలా, వద్దా అనేది చెబుతాము, మీరు లేచి పర్మిషన్ తీసుకున్న తరువాత కదా మాట్లాడతారు. ఆ మాట్లాడేది నాకేమన్నా అర్థం అవుతుందా? లేకపోతే సభ్యులకేమన్నా తెలుస్తుందా? మీరు మాట్లాడుతున్న దాన్ని బట్టి అందరూ లేస్తారు, దాన్ని మేము కంట్రోల్ చెయ్యాలంటారు. మాట్లాడేవారు ఇంకొక కౌంటర్ ఇచ్చే విధంగా కాకుండా మీరు మాట్లాడడం వరకే పరిమితం అవండి. అందరికీ సంబంధించింది కదా, మీకొక్కరికి మాత్రం కాదు. అందువల్ల మీరు మాట్లాడుతున్నప్పుడు ఇంకొకరు దానికి కౌంటర్ ఇచ్చే విధంగా కాకుండా ప్రభుత్వమో, సంబంధిత మంత్రిగారో సమాధానం ఇచ్చే విధంగా మీరు మాట్లాడితే బాగుంటుందని నా సూచన.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి ః థాంక్యూ మేడమ్. ఆ విషయాన్ని ఇంతకుముందే చెబితే బాగుండదు అని నా అభిప్రాయం. ఏది ఏమైనా ఇది చాలా సున్నితమైన అంశం. కాబట్టి రాగద్వేషాలకు అతీతంగా, రాజకీయ లబ్ది కోసం పాటు పడకుండా అరెస్టు అయిన జర్నలిస్టులను విడుదల చేసేందుకు చర్యలు చేపట్టాలని, ముందు ముందు కూడా జర్నలిస్టుల మీద ఏవైనా ఆరోపణలు వస్తే దాడుల నిర్ణాయక కమిటీని బలోపేతం చేసి దాని ద్వారా వారి మీద యాక్షన్ తీసుకోవాలని కోరుతూ మరొక్కసారి ఈ సభలో ఎవరో విమర్శించారు అని చెప్పి జర్నలిస్టుల మీద కక్ష పెట్టుకోవడం కంటే జర్నలిస్టులను విడుదల చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ః గఫూర్ గారు.

శ్రీ ఎం.ఎ. గఫూర్(కర్నూల్) ః మేడమ్ స్పీకర్, ఒక స్టేట్‌మెంట్‌ని గౌరవ హోం మంత్రిగారు ఇచ్చారు. దాని ప్రకారంగా అక్టోబరు 23 వ తేదీన డిస్ట్రిక్ట్ మేనేజరు ఒక కంప్లైయిట్ పోలీసు స్టేషనులో నమోదు చేశారు. 23 వ తేదీన ఇచ్చిన కంప్లైయిట్ against the Village Assistant, Panchayat Secretary Maddileti. అతని చర్య వల్ల ప్రభుత్వానికి రు. 51,000, 150 బ్యాగుల సిమెంటు నష్టము కలుగజేశారా అని హోం మంత్రిగారిని నేను అడుగుతున్నాను. అటెంప్ట్ చేశారా? లేక నష్టం జరిగిపోయిందా ?

శ్రీ కె. జానా రెడ్డి ః అటెంప్ట్ చేశారు.

శ్రీ ఎం.ఎ. గఫూర్ ః అటెంప్ట్ చేశారు. అయితే స్టేట్‌మెంట్‌లో అట్లా లేదు. నష్టం కలుగజేశారు. అంటే ఆల్‌రెడి చీటెడ్.

శ్రీ కె. జానా రెడ్డి ః అధ్యక్షా, గౌరవసభ్యులు కరెక్టు చేసుకోండి. నేను మీకు ఇచ్చిన కాపీలో ఆ విధంగా వుంది. నేను కరెక్టు చేస్తున్నాను. 140 బాగుల సిమెంటు దుర్వినియోగపరచుటకు గాను, అక్రమాలకు పాల్పడినట్టు వున్నది. మళ్లా ఒక్కసారి మీ అందరికీ అప్పీలు చేస్తున్నాను. 3,4 చోట్ల కరెక్షన్ వున్నది. నేను చదివిన దాన్ని కరెక్టు చేయండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్ ః మేడమ్ స్పీకర్, ఇప్పుడు ప్రైమ ఫేసి వచ్చి ఒక విలేజ్ అసిస్టెంట్. అతను కొంతమంది అనర్హులకు పేర్లు ఎవరిదైనా వుండవచ్చు అది మారెప్ప గారి పేరా, శిఖామణి గారి పేరా, లేక అక్కినేని నాగార్జున పేరా ఈ రకంగా ఎవరి పేరైనా వుండొచ్చు. కొంతమంది అనర్హులకు లేదా ఆ కార్యక్రమంలో లేనివారికి రికమెండ్ చేయడం ద్వారా ప్రభుత్వానికి నష్టం కలుగజేసే ప్రయత్నం చేసాడనే ఒక అభియోగం మీద డిస్ట్రిక్ట్ మేనేజరు గారు పోలీసు స్టేషన్‌లో కంప్లైయింట్ చేశారు. దాని మీద అరెస్టు చేస్తే ఎవరిని చెయ్యాలి. అరెస్టు చేస్తే ఎవరైతే హౌసింగ్ డి.ఎం. గారు ఇతని చర్య వల్ల నష్టం జరిగింది అని చెబుతున్నారో, ఎవరైతే

సంతకం చేయించినారో అతన్ని అరెస్ట్ చెయ్యాలి. చేసినారా? ప్రభుత్వం క్లారిఫై చేయాల్సిన అవసరం వుంది. అరెస్ట్ చెయ్యాలి అంటే సస్పెండ్ చేశారు. I too agree. మీరు చెప్పినదే సేమ్ నేను ఇక్కడ చెబుతున్నది. సార్ ఇక్కడ మీ ఇష్టం వచ్చినట్లుగా చట్టాన్ని మార్చలేరు. చట్టము తన పని తాను చేసుకుని పోవాలి. ఇప్పుడు నేను చెబుతున్న సమస్య ఏమంటే ......

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )

నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను, డి.ఎం. గారు ఎవరికి వ్యతిరేకంగా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు? సస్పెండ్ చేయడమంటే డిపార్టుమెంటల్ యాక్షన్. డిపార్టుమెంటల్ యాక్షన్ కాదు, ఇక్కడ క్రిమినల్ కేసు గురించి మాట్లాడుతున్నాను. క్రిమినల్ కేసులో ప్రైమ ఫేసి డి.ఎం. వచ్చి పలానా సెక్రటరీ నష్టం జరిగే ప్రయత్నం చేసినాడు అని చెప్పినాడు. అతన్ని అరెస్ట్ చేసినారా? అది మొదటిది. రెండవది ఏమంటే ఇప్పుడు మీరు ఇచ్చినటువంటి సెక్షన్‌లు అన్నీ చూస్తే 420, 409 రెండూ కూడా ఇంతకుముందే అఫెన్సు జరిగిపోయిన తరువాత పెట్టవలసిన సెక్షన్‌లు. అఫెన్సుకు అటెంప్ట్ చేసినాడు. అటెంప్ట్ చేసినా గాని అఫెన్స్ జరిగిపోయిన తరువాత పెట్టవలసిన సెక్షన్‌లు పెట్టినారు. ఈ సెక్షన్ల కింద కంప్లెయింట్ ఇచ్చినపుడు against VA ఇచ్చినాడు not against the Press Correspondents. Against VA he has given a complaint. కాని మీరు అతన్ని అరెస్ట్ చెయ్యలేదు.

మ.1.20

మద్దిలేటిని అరెస్ట్ చేయలేదు, అతనితో స్టేట్‌మెంట్ పోలీసువాళ్లు రాబట్టి ఉండవచ్చు. దానిమీద ఒక కథ అల్లినారు. 22వ తేదీన ఈ విలేకర్లు సాయంకాలం అయిదు గంటల సమయంలో అమడ గుంట్ల గ్రామంలోకి వచ్చి, అయిదు మంది లబ్దిదారులు ఇంటి బయట నిరీక్షిస్తున్నారని చెప్పడం జరిగింది. మద్దిలేటి, విలేజ్ సెక్రెటరీ బయటకు వచ్చి లబ్దిదారులను చూసేందుకు ఓపిక లేదని, బయటకు వచ్చి చూడకుండానే సంతకం చేసి ఇచ్చినాడని, మీరు నమ్ముతున్నారు. ఓ.కె. ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు, అదే రోజు 22వ తారీకు సాయంత్రం ఐదు గంటలకు ఇది జరిగింది. మధ్యాహ్నం మూడు గంటలకు నాతో ఈ ప్రయత్నం చేశారని, వర్క్ ఇన్స్‌పెక్టర్ చెప్పినాడని ఇప్పుడు చెపుతున్నారు. వర్క్ ఇన్స్‌పెక్టర్‌తో మూడు గంటలకు ప్రయత్నం చేసినారు. 5 గంటలకు సెక్రెటరీతో సంతకం పెట్టించుకున్నారు. ఆ తరువాత రాత్రి ఎనిమిది గంటలకు (సెల్ ఫోన్‌లో మాట్లాడి) డబ్బులు ఇవ్వమని అడిగినారని చెపుతున్నారు. నేను ఇక్కడ అడుగుతున్నది ఏమిటంటే పంచాయితీ సెక్రటరీగాని, ఈ వర్క్ ఇన్స్‌పెక్టర్ గాని నిజంగా బ్లాక్‌మెయిల్ చేసి ఉంటే. చేసారో, లేదో తెలియదు. మీరు చెప్పేదానిని బట్టి చేశారని చెపుతున్నారు. చేసివుంటే, వెంటనే పోలీస్ స్టేషన్‌లో కంప్లెంట్ ఇవ్వడానికి మిమ్మల్ని లేదా పంచాయితీ సెక్రటరీని, ఎవరు అడ్డుకున్నారు? బ్లాక్ మెయిల్ చేసినారు, డబ్బులివ్వాలని అడుగుతున్నారు. ఈ రకంగా ఖాళీ పేపర్ల మీద సంతకం చేయించుకున్నారని కంప్లెంట్ ఇచ్చి వుంటే, ఆ కంప్లెంట్ మీద, వారిని అరెస్ట్‌చేసి ఉంటే బాగుండేది. బ్లాక్ మెయిల్‌ని ఎవరూ సపోర్ట్ చేయరు. ప్రెస్ వాళ్లు చేసినా, రాజకీయ నాయకులు చేసినా బ్లాక్ మెయిల్‌ని ఎవరూ సపోర్ట్ చేయరు. కాని ఇక్కడ నడుస్తున్న కథ ఏమిటి? రెండు పత్రికలలో ఒక వార్త వచ్చింది. తప్పుడు పేర్లతో డబ్బులు కాజేస్తున్నారు, లోపాలు జరుగుతున్నాయి. ఇందిరమ్మలో అవినీతి జరుగుతుందని. ఇందిరమ్మ అనే ఒక పెద్ద ప్రోగ్రాం మీరు తీసుకున్నారు. ఒక పెద్ద ప్రోగ్రాం తీసుకున్నప్పుడు ఇటువంటివి సంఘటనలు జరగవని మేము కూడా చెప్పడం లేదు. ఇటువంటి సంఘటనలు జరుగుతూవుంటే. లోపాలు బయటకు వస్తే, వాటిని ఎట్లా ఫూల్ ప్రూఫ్ చేయాలనే ప్రయత్నాలు చేయాలి తప్ప. లోపాలు బయట పెట్టిన వాళ్లందరి మీద కక్ష పెట్టుకొని పోతుంటే ప్రభుత్వ పరంగా ఎంత దూరం పోతాం. ఈ మాట ఎందుకంటున్నానంటే, మద్దిలేటి ఇంతవరకు

కంప్లైంట్ చేయలేదు. కంప్లైంట్ అంతాకూడా according to the statement. కంప్లైంట్ వచ్చేసి D.M Housing. He has given complaint against the Punchayat Secretary not against the press people పంచాయితీ సెక్రటరీ ఇంతవరకు కంప్లైంట్ ఇవ్వలేదు. ఎట్లా ఊహించుకొని మీరు వీళ్ల మీద కేసులు పెడుతున్నారు? కాబట్టి, మద్దిలేటి కంప్లైంట్ ఇచ్చినట్లు ఈ స్టేట్‌మెట్‌లో ఎక్కడా లేదు. ఇంటరాగేషన్‌లో తేలింది. ఇంటరాగేషన్‌లో ఏమి తేలుతుంది. అక్కడ ఏమీ నష్టం జరగలేదు. ఒక వేళ మహా జరిగితే, పేర్లు, ఆ సంతకం మద్దిలేటిది కాదని తేలవచ్చు. ఆ దస్తూరి మద్దిలేటిదా? కాదా? అనేది ఇక్కడ అప్రధానం. ఆ మద్దిలేటీ అనే పంచాయితీ సెక్రటరీ ఈ రకంగా ఖాళీ ప్రొఫార్మాలో సంతకం చేసినాడా? లేదా? సంతకంసేసింది అవునూ, అయితే. అతని మీద disciplinary action తీసుకుంటే సరిపోతుంది. ఇదిగో ఈ విధంగా తప్పుచేసినాడు కాబట్టి ఆ విలేజ్ సెక్రటరీని suspend చేసినామని. దానికి కౌంటర్‌గా ప్రెస్ వాళ్లకు చెప్పవచ్చు. అతను అట్లా ఖాళీ Proforma ఇవ్వకూడదు. ఖాళీ పేపర్ల మీద సంతకం చేసి ఇచ్చినందువల్ల మేము చర్య తీసుకున్నామని చెప్పవచ్చు. అక్కినేని నాగార్జున గారు ఆ ముప్పది వేలు అక్కడ తీసుకోలేదు. ఇంకా మారెప్పగారు డబ్బులు తీసుకో లేదు, సిమెంట్ తీసుకోలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారి పేరు మీద కూడా రేషన్ కార్డు వచ్చిందని పేపర్లో వచ్చింది. కాబట్టి, వ్యవస్థలో కొన్ని పొరపాట్లు దొర్లుతున్నప్పుడు ఆ పొరపాట్లను దొర్లకుండా ఎట్లా చెయ్యాలి. అనే ప్రయత్నం మీరు చేస్తే మంచిది. నా ఉద్దేశంలో మద్దిలేటి ఇంతకుమందే నేరస్తుడు, ముద్దాయి, అతడు. అంతకుముందే నేరస్తుడు గనుక అతనిని suspend చేసారు. suspend అయిన ఆ వ్యక్తి మాటలను ఆధారం చేసుకొని ప్రెస్ వాళ్లను 15 రోజుల తరువాత ఎలా అరెస్ట్ చేశారు? నిజంగా తప్పుచేసివుంటే, నిజంగా బ్లాక్‌మెయిల్ చేసివుంటే, అతనిని అరెస్ట్ చేయడానికి 15 రోజులు ఎందుకు పట్టింది? ఆ మరుసటి రోజే చర్య తీసుకొనివుండాలి. పోలీస్ వ్యవస్థకు మద్దిలేటిఅనే ఒక్కవ్యక్తిని విచారించడానికి 15 రోజులు సమయం పట్టింది. 15 రోజుల తరువాత 7వ తేదీ సాయంకాలం 5.30 నిమిషాలకు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. 8, 9, 10, 11 తేదీలు దీపావళి సెలవులు కావున ప్రభుత్వ యంత్రాంగం సెలవులో వుంటుంది. ఈ సమయంలో బెయిల్ దొరకదు. సాధారణంగా పోలీసులకు ఎవరిపైనైనా కక్షవుంటే, అటువంటి వాళ్లను అరెస్ట్ చేయడానికి సెలవులెప్పుడు వస్తాయో చూసుకొని అరెస్ట్ చేస్తారు. నేను ప్రభుత్వాన్ని అడిగేదేమిటంటే, మీకు ప్రెస్ వాళ్ల మీద అంతకక్ష ఎందుకు? కక్షతో ఎందుకు వ్యవహరిస్తున్నారు? నిజంగా తప్పు చేసి వుంటే చర్య తీసుకోవడానికి ఎవరేమి అడ్డుకోరు. కాని మీరు ఇక్కడ ఒక కథ అల్లినారు. ఎవరైనా మాకు వ్యతిరేకంగా వార్తా పత్రికలలో రాస్తే వారి పరిస్థితి ఈ విధంగా ఉంటుందనే సందేశం ఇవ్వాలనుకున్నారు. కాబట్టి విలేకర్లను నాలుగు రోజులు జైల్లో పెట్టినారు. వాళ్లను సాయంకాలం 5.30 నివిషాలకు ప్రొడ్యూస్ చేసినారు. 5.30 నిమిషాలకు ప్రొడ్యూస్ చేస్తే ఒక్క రోజులో బెయిల్ తీసుకురావడం సాధ్యమేనా? రెండవ రోజు బెయిల్ తీసుకురావడానికి అవకాశం లేదు. 8,9,10,11 సాధారణ సెలవులు, నిన్న అప్లై చేసుకుంటే ఈ రోజు వస్తారో, రారో చెప్పలేము. ఇట్లా వరుసగా మీరు పొరపాట్లు చేసినారు. అక్కడ దాచబడిన విషయం ఏమిటంటే అధికారులెవరూ నోరు మెదపడం లేదు. పై నుండి ఆదేశాలు వచ్చాయని చెబుతున్నారు. పై నుంచి అంటే ఆదేశాలు ఎవరిస్తారో, మీకు తెలియదా? పోలీసు ఉన్నతాధికారులిచ్చారా? హౌసింగ్ వాళ్లు ఇచ్చారా? ఎవరిచ్చారు? ఈ రకంగా ఒక చోట జరిగిన పొరపాటును బయటకు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఒక వేళ విలేకర్లు ఉద్దేశ పూర్వకంగా బ్లాక్ మెయిల్ చేస్తే, వారి మీద మరుసటి రోజు కేసు పెట్టండి. లేదా వ్యవస్థలో వుండే లోపాన్ని బయటపెడితే ఒక క్లారిఫికేషన్ తీసుకోండి, ఒక ప్రకటన ఇవ్వండి. ఇక్కడ ఏమి అక్రమాలు జరగడం లేదని, ఒక స్టేట్‌మెంట్ ఇవ్వండి. In continuation of this insident, నిన్న జిల్లా కలెక్టర్ గారు డి.ఆర్.సి సమావేశంలో ముగ్గురు అధికారులతో ఒక కమిటీ వేసారు. ఈ విధంగా పొరపాట్లు ఎక్కడెక్కడ జరుగుతున్నయో పరిశీలించండి, కంప్లైంట్స్ వస్తే వెంటనే పరిశీలిస్తారని.

నిన్నటి న్యూస్ పేపర్‌ను చూస్తే, ముగ్గురు అధికారులు వెళ్లి విచారిస్తే. ఇదే లద్దగిరి గ్రామంలో మద్దిలేటి ఎక్కడైతే విలేజ్ అసిస్టెంట్‌గా ఉన్నాడో ఆ గ్రామంలో విచారణ చేస్తే ఒకే ఇంటికి మూడు బిల్లులు తీసుకుంటున్నారని తేలింది. ఇంకా లోతుగా విచారిస్తే, ఒకే ఇంటికి రెండు, మూడు బిల్లులు తీసుకున్నారని విచారణలో తేలింది. ఈ రకంగా నేను చెప్పేదేమిటంటే మీరు ఒక పెద్ద కార్యక్రమం, మంచి కార్యక్రమం తీసుకున్నారు. మంచి కార్యక్రమాన్ని కూడా స్వార్థానికి వినియోగించుకునే వ్యక్తులుంటారు. అటువంటి వ్యక్తులను ఎట్లా కంట్రోల్ చేయాలి, ఫూల్ ప్రూఫ్ చేయాలి అనేది మనము ఆత్మ పరిశీలన చేసుకోకుండా, అది బయటపడే దానికి కోసం విలేకర్లను వేధించడం ద్వారా మీరు చాలా తప్పు చేస్తున్నారని మేము భావిస్తున్నాము. అందుకోసం మా పార్టీ తరుపున మేము డిమాండ్ చేస్తున్నాము. తప్పనిసరిగా ఇది పత్రికా స్వేచ్ఛ మీద దాడిగా మేము భావిస్తున్నాము. కాబట్టి కేసులను భేషరతుగా ఉపసంహరించుకోవడం ద్వారా ఒక మంచి సందేశం ఇచ్చినవాళ్లవుతారు. ఎందుకంటే పత్రికలు ఫోర్త్ ఎస్టేట్ అని ప్రజా స్వామ్యానికి కళ్లలాంటివని అందరికీ చెప్పుకుంటున్నారు. ఒక వేళ ఎక్కడైనా విలేకరులు ఇటువంటి తప్పులు చేస్తే, ప్రభుత్వం తరుపు నుంచి సంబంధిత పత్రికా యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లవచ్చు. మీ విలేకర్లు ఈ విధంగా బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నారని చెప్పవచ్చు. ఎవరి కంప్లైంట్ లేకుండా ఈ రకంగా రోజుల తరబడి జైల్లో పెట్టడం చాలా తప్పుగా మా పార్టీ భావిస్తున్నది. కాబట్టి వెంటనే కేసు ఉపసంహరించుకోమని, మా పార్టీతరపున నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి: కర్నూలు జిల్లాలో ఇద్దరు పత్రికా విలేకర్ల అరెస్ట్ విషయానికి సంబంధించి. హోమ్ మినిస్టర్ గారిచ్చిన టువంటి స్టేట్ మెంట్‌లో కొంత కన్‌ఫ్యూషన్, అసంపూర్తితో కూడుకున్నటువంటి సమాచారం ఉన్నదని స్పష్టంగా కనిపిస్తోంది. మన మిత్రులు గఫూర్ గారు కొన్ని సందేహాలు సభ ముందు వుంచారు. వాటిలో కొన్నింటితో నేను ఏకీభవిస్తున్నాను. ప్రధానంగా మనకు ఇక్కడ అర్థమయ్యేది ఏమిటంటే 22వ తారీకు నాడు ఇన్ ఛార్జ్ కార్యదర్శి మద్దిలే టి పూరించని ఖాళీ ఫారాల పై సంతకాలు పెట్టి. ఇద్దరు విలేకరులు, శ్రీరాములు, అంధ్రభూమి విలేకరి ఉరుకుందుకు ఇచ్చినారని చెపుతున్నారు. వీటికి సంబంధించి మూడు, నాలుగు క్లారిఫికేషన్స్ తమ ద్వారా ప్రభుత్వాన్ని అడగదలచుకున్నాను.

మ..1.30

వీటికి సంబంధించి ఒకటి, రెండు క్లారిఫికేషన్స్ తమరి ద్వారా అడగదలచుకున్నాను. ప్రధానంగా, 22వ తారీఖున ఇన్సిడెంటు జరగ్గా, 23వ తేదీన డిస్ట్రిక్ట్ మేనేజర్, హౌజింగ్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే వాస్తవంగా ఫిర్యాదు ఏమి చేశారు? తప్పు చేసిన గ్రామ కార్యదర్శి మద్దులేటిని వదిలివేసి, ఇద్దరు రిపోర్టర్ల మీద చర్య తీసుకున్నారు. ఈ విషయమై గఫూర్‌గారు వేసిన ప్రశ్నలన్నింటికి హోమ్ మినిస్టర్‌గారు పూర్తిగా సమాచారం ఇవ్వవలసిన అవసరం ఉంది. అదొక పాయింట్.

రెండవ పాయింట్ ఏమిటంటే, దీనికి సంబంధించిన విషయంలో 15 రోజులపాటు కాలయాపన ఎందుకు జరిగింది అన్నది. మూడవ పాయింట్, ఇద్దరు రిపోర్టర్లు కూడా ఖాళీ ఫారాలు పూరించారని చెపుతున్నారు. మరి ఆ ఖాళీ ఫారాల్లోని వ్రాత ఎవరిది? ఎవరు పూరించారు? దీన్నేమైనా ప్రభుత్వం పరిశీలించిందా? అది ఎవరి వ్రాతో తెలుసుకున్నారా? పరిశీలన జరిగిందా? అంతేకాకుండా, సెల్ ఫోన్ల ద్వారా రిపోర్టర్లు బెదిరించారని చెపుతున్నారు. అందుకు సంబంధించి ప్రత్యేకమైన సాక్ష్యాలేమైనా ఉన్నాయా? నాలుగవ పాయింట్, గ్రామ కార్యదర్శి మద్దులేటిని డబ్బు అడిగినట్లు, రిపోర్టర్లు బ్లాక్‌మెయిల్ చేసినట్లు

చెపుతున్నారు. దానికేమైనా ఆధారం ఉందా? ఒక రకంగా ఇదంతా ఒక కట్టు కథ అని చెప్పడానికి ఆస్కారం కల్గడం లేదా? ఎందుకంటే ఇన్సిడెంట్ జరిగి 15 రోజులయింది కాబట్టి అటువంటి దానికి ఆస్కారం కల్గుతున్నది. అదే విధంగా ఖాళీ ఫారాల మీద సంతకాలు పెట్టి ఇవ్వడానికి గ్రామ కార్యదర్శికి అధికారం ఉందా? అందుకు పాల్పడిన వారిని వదిలిపెట్టి రిపోర్టర్ల మీద కేసులు పెట్టడం ఎంతవరకు సబబు? వరసగా వచ్చిన సెలవుల్ని దృష్టిలో పెట్టుకుని, ఏడవ తేదీన వారి మీద కేసు పెట్టి, వారిని నాలుగు రోజులపాటు జైలులో పెట్టాలని కక్షతో వ్యవహరించిన విషయం వాస్తవమా, కాదా అని నేను తమరి ద్వారా అడుగుతున్నాను. ఒకవేళ తప్పుడు వార్తలు రాశారని అనుకుంటే, దాన్ని పరిశీలించడానికి అనేక మార్గాలున్నాయి. అక్రిడిషన్ కార్డులు జారీ చేసే జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ద్వారా గాని, జిల్లా కలెక్టరు స్థాయిలో గాని చర్చించి, సమస్య పరిష్కరించడానికి అనేక మార్గాలున్నాయి. సంబంధిత పత్రికా యాజమాన్యాలకు ఫిర్యాదు చేయవచ్చు. హోమ్‌మినిస్టర్‌గారు చెప్పారు. వారు చెప్పినట్లుగా, 51 వేల రూ.లు దుర్వినియోగం కాలేదు, 140 బస్తాల సిమెంట్ దుర్వినియోగం కాలేదు. కాకపోతే ఖాళీ ఫారాల మీద గౌ.ముఖ్యమంత్రిగారి పేరు, నాగార్జున పేరు, ఇంకా అయిదు మంది పేర్లు పూరించారని అంటున్నారు. ఒకవేళ అదే వాస్తవమైతే, ఎవరు తప్పు చేసినా, వారి మీద చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. అయితే ఖాళీ ఫారాలు దుర్వినియోగం చేసిన గ్రామ సెక్రటరీని కేవలం సస్పెండ్ చేసి వదిలిపెట్టారు. రేపొద్దున మళ్లీ రీఇన్‌స్టేట్ అవుతాడు.

ఇద్దరు రిపోర్టర్లను జైలులో పెట్టడం ఒక రకంగా పత్రికా స్వేచ్ఛను హరించే చర్యల్లో భాగమని అర్థమవుతోంది. అందువల్ల ఈ విషయంలో ప్రభుత్వం లోతుగా అవగాహన చేసుకోవలసిన అవసరం ఉంది. పత్రికా రంగం ప్రజాస్వామ్యంలో నాల్గవ అంగం. అటువంటి రంగానికి చెందిన రిపోర్టర్ల మీద పెట్టిన కేసుల్ని ఉపసంహరించుకోవాలి. ఆ గ్రామ సెక్రటరీపైన కేసు పెట్టాలి. చర్య తీసుకోవాలి. అవినీతికి పాల్పడిన అధికారుల మీద చర్యలు తీసుకోవాలి. అటువంటి చర్యలు చేపట్టకుండా, కేవలం రిపోర్టర్లను జైలుకు పంపడం సరైన పద్ధతి కాదు అని చెప్పేసి తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : మేడమ్, ఈరోజు పత్రికా విలేఖరులపైన ఈ ప్రభుత్వం మోసపూరితమైన కేసుల్ని పెట్టింది అనేది స్పష్టంగా అర్థమవుతోంది. ఎందుకంటే మీరిచ్చిన స్టేట్‌మెంట్ పరస్పర విరుద్ధమైన అవగాహన కల్పించే విధంగా ఉంది. ఇదెలా ఉందంటే పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ఉపయోగించినట్లుగా ఉంది. ఈరోజున ఇందిరమ్మ పథకం అమల్లో అనేక పొరపాట్లు జరుగుతున్నట్లు పత్రికల్లో వస్తున్నాయి. ఈరోజు వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత మంది మీద కేసులు పెట్టింది, ఎంత మందిని జైలుకు పంపిందో చెప్పాలి. ఇప్పుడు ఈ ఒక్క కేసు మాత్రమే మీరు పెట్టారు. విలేకర్లు డబ్బులు అడిగినట్లుగా మీరు చాలా తప్పుడు స్వరూపాన్ని వారికి అంటగడుతున్నారు. కాగితాల మీద ముఖ్యమంత్రిగారికి సంబంధించి ఒక ఇల్లు, మారెప్ప పేరు మీద ఒక ఇల్లు, శిఖామణి పేరు మీద ఒక ఇల్లు, అక్కినేని నాగార్జున పేరు మీద ఒక ఇల్లు ఇచ్చినట్లుగా వ్రాశారన్నారు. నిజంగా పత్రికా విలేఖర్లకు దురుద్దేశ్యమే ఉంటే, వారి బంధువుల పేర్ల మీద వ్రాసుకుని, ఇళ్లు తీసుకుని ఉండేవారు కదా ! వారికి డబ్బే అవసరం ఉండి ఉంటే, ఆ నాలుగు ఇళ్లను వేరే వాళ్లకు అమ్ముకుని ఉండేవాళ్లు. కాని విలేఖరులు ఆ విధంగా చేయలేదు. మీ పథకంలో అవకతవకలు జరుగుతున్నాయని ఎత్తి చూపడం కోసమే అలా వ్రాశారు. నాలుగు ఇళ్లు అమ్ముకుంటే వాళ్లకు డబ్బులు వచ్చేవి. కాని వాళ్లు అటువంటి పొరపాటు చేయలేదు. మీ పథకంలో అవినీతి జరుగుతున్నదని ఎత్తి చూపడం కోసం ఆ నాలుగు పేర్లు వ్రాసి ప్రచురించారు తప్ప ఇది నిజంగా అవినీతికి సంబంధించిన కేసు కాదు. మీ పథకంలో జరుగుతున్న అక్రమాలు, అధికార దుర్వినియోగం గురించి పత్రికా విలేఖర్లు బయటపెడితే, మీరు ఈరోజున వాళ్లను జైలుకు

పంపించారు. మీరు ఈ విధానాన్నే అవలంభిస్తే తెహల్కా విధానం కాని, ఎసిబి దాడులు కాని జరగనవసరం లేదు. తెహల్కా బయటపెట్టిన స్కాం ద్వారా అనేక మంది పార్లమెంట్ సభ్యుల్ని సస్పెండ్ చేశాము. మరి అది లోక్‌సభ పొరపాటా? స్పీకర్‌గారి పొరపాటా? చట్టం పొరపాటా? మీ పథకంలో జరుగుతున్న అక్రమాల్ని బయటపెట్టిన రిపోర్టర్లను మీరు జైలులో పెట్టడం ద్వారా పత్రికా స్వేచ్ఛకు భంగం కల్గించారు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్యం మీద దాడి తప్ప మరొకటి కాదు. ఇది అధికార దుర్వినియోగం తప్ప మరొకటి కాదు. ఈ సందర్భంగా నేను పత్రికా విలేఖర్లను కూడా కోరుతున్నాను. ఈ నియంతృత్వ ప్రభుత్వం మీద పోరుబాట సాగించవలసిందిగా యావత్ ఆంధ్ర దేశంలోని పత్రికా విలేఖర్లను కోరుతున్నాను. ఇది అవినీతి కాదు. ప్రభుత్వం పత్రికా విలేఖర్లను బ్లాక్‌మేయిల్ చేసే సంఘటన ఇది. ఈ విధంగా మీరు వ్యవహరిస్తే, ఈరోజున ఒక్క విలేఖరి కూడా బయట ఉండడు. ఈరోజున కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరూ జైలులో ఉండవలసిన పరిస్థితి వస్తుంది. దీని గురించి ప్రభుత్వం ఆలోచించాలి, పత్రికా విలేఖర్లు ఆలోచించాలి. నేను ఛాలెంజ్ చేస్తున్నాను--ఇక్కడ అవినీతి జరగలేదని. మీరు ఒక హౌజ్ కమిటీని వేయండి, రేపే అక్కడకు వెళ్లి నిరూపిస్తాను. ఇది కేవలం అధికార దుర్వినియోగం మాత్రమే. ఈ గ్రామంలో కాని, లేకపోతే ఆ మండలంలో కాని ఎన్ని గ్రామాల్లో ఇందిరమ్మ పథకం అమల్లో అవినీతి జరిగిందో నేను నిరూపిస్తాను. అది ఆలోచించండి. ఆ తప్పును సరిదిద్దుకోండి. దాన్ని వదిలిపెట్టేసి, పత్రికా విలేఖర్లను జైలులో పెట్టడం ఎంతవరకు న్యాయం? హౌజ్ కమిటీ వేస్తే నేను నిరూపిస్తా --పత్రికా విలేఖర్ల పొరపాటు లేదని, వాళ్లు డబ్బు అడగలేదని. ఇందిరమ్మ పథకంలో జరుగుతున్న అవకతవకలను బయట పెట్టాలనే ఉద్దేశ్యంతోనే పత్రికల్లో ప్రచురించారు. దాన్ని మీరు పాజిటివ్‌గా తీసుకోవాలి. అది ఆలోచించకుండా, ప్రభుత్వం అరెస్టులకు పాల్పడటం మంచిది కాదు.

నేను ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఈనాడు అనేక మంది కంట్రాక్టర్ల రాష్ట్ర ప్రభుత్వ బొక్కసానికి నష్టం కలుగచేస్తూ, ప్రజాధనం దుర్వినియోగం చేస్తే, వాళ్లు ఈనాడు బయట తిరుగుతున్నారు. భూముల అక్రమ రెగ్యులరైజేషన్‌కు పాల్పడిన వారు ఈనాడు జైలులో లేరు, వారంతా బయట ఉన్నారు.

మ.1.40

ఈ ప్రభుత్వంలో మంత్రివర్గంలో వున్న కొంతమంది ఓక్స్‌వాగన్ పేరు మీద వందలాది కోట్ల రూపాయలను ప్రభుత్వానికి నష్టం కలిగిస్తే వారిని పట్టించుకోరు. ఒక విద్యాశాఖా మంత్రి తెలుగు అకాడమీకి కార్లు పేరు మీద, టెలిఫోన్లు పేరు మీద నష్టం కలిగిస్తే, నేను సంతకం చేసి ముఖ్యమంత్రి గారికి ఇచ్చాను, వారి గురించి పట్టించుకోరు, వారు మంత్రి వర్గంలో వుంటారు. మీ అవినీతిని బయట పెడితే వారు జైళ్లలో వుంటారా ? ఇది ప్రభుత్వానికి ఎంత వరకూ న్యాయం ? ఈ అంశానికి సంబంధించి అనేక విషయాలలో చర్చ జరగాలని కోరుకుంటున్నాను. ఇది రేపు కూడా చర్చ జరగాలి. ఈ ప్రభుత్వం యొక్క అవినీతి మీద, కుంభకోణాల మీదా చర్చ జరగాలి. పత్రికా విలేకరుల స్వేచ్ఛకు సంబంధించి అన్యాయం జరుగుతోంది.

ఈ విషయం మీద ఒక హౌజ్ కమిటీని వేయండి, నేను నిరూపిస్తాను. రేపు ఉదయమే మనం కర్నూలుకు వెళదాము. కర్నూలులో ఈ మండలమే తీసుకుందాము, వేరే మండలం వద్దు. ఈ మండలంలో ఎన్ని గ్రామాలలో బినామీ పేర్ల మీద ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరిగాయో నేను నిరూపిస్తాను. జరుగుతున్న అన్యాయాలను అరికట్టండి, అక్రమాలను అరికట్టండి. అది చేయకుండా విలేకరులను జైళ్లలో పెట్టే సంఘటన ప్రజాస్వామ్యానికి వన్నె తెచ్చే సంఘటన కాదు. ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమైనది.

ఇది బ్లాక్ డే. ప్రభుత్వం తను చేసిన పనులను సమర్ధించుకోవడమనేది మంచి సాంప్రదాయం కాదు. మీ ప్రభుత్వం తప్పును సరిదిద్దుకోవాలనుకుంటే, మీ విధానాలను మార్చుకోండి, మీ పొరపాట్లను మార్చుకోండి. ఆ రకంగా మీరు ముందుకు రండి, మేము కూడా మీకు సపోర్ట్ చేస్తాము. ఈ రకమైన తప్పుడు విధానాలతో, అధికార దుర్వినియోగంతో ఈ రకంగా ఎదిరించిన వారందరి మీదా కేసులు పెడతామని అంటే అది న్యాయం కాదని, ప్రభుత్వం యొక్క విధానాలను మార్చుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీమతి కోట్ల సుజాతమ్మ(ధోన్) : అధ్యక్షా, నిజంగా పత్రికా విలేకరులను అరెస్ట్ చేయడమంటే మనకు ఎన్ని గుండెలు వుండాలి ? చేసింది వాస్తవమా కాదా అనేది ఆలోచించాలి. జరిగిన వాస్తవాలను గుర్తించండి. అవకతవకలు ఎన్నో జరిగాయని అంటున్నారు కాబట్టి ఆ జరిగిన అవకతవకలను, నిజాలను బయటకు తీయండి. కరెక్ట్‌గా చేసారా లేదా అనేది గమనించి ఒక మాట మాట్లాడితే బాగుంటుంది. ఇందిరమ్మ గృహాలకు సంబంధించి ఇంత ప్రణాళికను రూపొందించుకున్నపుడు దాని గురించిన వాస్తవాలను తెలుసుకోవాలి. ఈ రోజున ఆ విలేకరులు ఏమి మాట్లాడారని ఆలోచించండి. మేము విలేకరులకు వ్యతిరేకం కాదు. వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టింది.

అటువంటి పరిస్థితులలో వారిని అరెస్ట్ చేసి, కక్ష సాధింపు చర్యలకు గురి చేసే పరిస్థితులలో మేము లేము. ఈ రోజు వారు సెక్రటరీని భయపెట్టినందుకు, బ్లాక్‌మెయిల్ చేసినందుకు, డబ్బులు కోసం చేసామని చెప్పినందుకు ఆ విధంగా చెయ్యాల్సి వచ్చింది. అది కూడా పోలీసులు విచారించి అరెస్టు చేయడం జరిగింది. మేము తప్పు ఏ విధంగా చేసాము ?

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

మనమందరమూ ఎం ఎల్ ఎ లుగా ఇక్కడున్నాము. గుండెల మీద చేయి వేసుకుని చెప్పండి. విలేకరులు మంచి వారు కాదని మేము అనలేదు. మేము అనని ఒక మాటను తీసుకొచ్చి రెచ్చగొట్టి ఎంతో దూరం పోయేటట్లుగా చేస్తున్నారు, అది కరెక్ట్ కాదు.

శ్రీ కె.జానారెడ్డి : అధ్యక్షా, సాధ్యమైనంత వరకూ నేను చాలా క్లుప్తంగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాను. గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఈ సంఘటన విషయమై పత్రికా స్వేచ్ఛ లేక ప్రజాస్వామ్య విలువలు గురించి, ఆ తరువాత కొందరికి కలిగిన బాధ, ఇబ్బందులను తొలగించే విషయమై తెలియజేసారు. తెలియజేయడంలో అభ్యంతరం లేదు. కాని ఏమైనా సంఘటన జరిగినపుడు అందుకు పరిమితమై ఆ విషయాన్ని బయటకు లాగి, ఒకవేళ ప్రభుత్వ లోపం వుంటే దానిని సరిచేయడానికి లేక లోపం ఎక్కడ జరిగి వుంటే దానికి పరిమితం కావడానికి ప్రయత్నించాలి. గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలు కాని, సలహాలు కాని ఆహ్వానించ దగినవి.

కాని ఎప్పుడూ కూడా ప్రతి విషయంలో కొన్ని పడిగట్టు పదాలను ఉపయోగించి, ఆవేశకావేశాలతో, అవినీతి అక్రమాలను ముందు పెట్టుకుని, ఆ తరువాత విషయాన్ని ప్రక్కన పెట్టి ముందుకు సాగుతూ వుండడం సరియైంది కాదు. అయినప్పటికీ, ఆ విషయంలో నేను ముందుకు పోదలచుకోలేదు. ముందుగా గౌరవ సభ్యులకు ఒక విషయం చెప్పదలచుకున్నాను. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి, ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించడానికీ మా ప్రభుత్వం కృతనిశ్చయంతో వుంది. ఎటువంటి దురుద్దేశ్యమూ లేదు, ఎటువంటి కక్ష

సాధింపు చర్యలకూ పాల్పడలేదు. అసలు ఆ ఆలోచనే లేదు ఈ ప్రభుత్వానికని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఆ తరువాత విషయానికి పరిమితమవడమే నా ఉద్దేశ్యం.

కాని గౌరవ సభ్యులు కొందరు మిగతా విషయాలను అన్నిటినీ జతచేసి ఇది తగునా అన్న విషయాన్ని కొంచం మాట్లాడారు. ఆ విషయాన్ని ప్రక్కన పెట్టి ప్రస్తుత విషయానికొస్తే పత్రికా ప్రతినిధులు, అకాడమీ వారందరూ కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. గౌరవ ముఖ్యమంత్రి గారికి నిన్న సాయంత్రం విజ్ఞప్తి చేయడం, ఉదయం చర్చ చేయడం జరిగింది. అది సభకూ, మీకూ తెలియజేయడానికి ప్రయత్నం చేస్తాను. ఈ విషయమై గౌరవ ముఖ్యమంత్రి గారు వారికి తెలియజేసింది ఏమిటంటే, ఈ విషయమై మీరు కూడా పరిశీలించి, విచారించుకుని రండని. మేము కూడా ఉన్నత స్థాయిలో అంటే డి.ఐ.జి. లెవెల్ ఆఫీసర్‌తో వారు తప్పు చేసారా అనే విషయమై విచారణ జరిపించి ఒక రిపోర్టును ఇవ్వమని కోరాము. ఆ రిపోర్టు ఈ రాత్రికి కాని, రేపు రాత్రికి కాని మాకు అందుతుంది. ఆ రిపోర్టు వచ్చిన తరువాత దానిని మీ ముందు వుంచి, ఈ రోజు మీరు సేకరించుకున్న సమాచారాన్ని చూసి, వాస్తవ పరిస్థితిని చూసి, పరస్పరం అవగాహనతో ఆలోచించి మీరు ఆ వాస్తవాల మీద ఏ విధంగా సలహా ఇస్తారో ఇచ్చిన తరువాత, ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో మీకు తెలియపరుస్తామని చెప్పి వున్నారు. అందుకని, ఆల్‌రెడీ ప్రభుత్వం ఒక వాగ్దానం చేసింది, రేపు ఈ సమస్యకు పరిష్కారం జరగబోతోందని తమకు తెలియజేస్తున్నాను. దానికి ముందు మీరు అడిగిన విషయాలు – అంటే వారిని జైలులో పెట్టాలని కాని, మిగతా విషయాలకు సంబంధించి చాలా ఎలాబొరేట్ చేయడానికి కూడా ఇది తగిన సమయం కాదు.

మ.1.50

కంప్లైంట్ ఎవరూ ఇవ్వంది, వారెట్లా పెట్టారని అన్నారు. వాస్తవం. మద్దులేటిపైన హౌసింగ్ బోర్డు డిఎమ్. కంప్లైంట్ ఇచ్చారు. అతన్ని తీసుకు వచ్చి విచారిస్తున్న సమయంలో, అతను చేసిన తప్పుతోబాటు, అతనికి ఎవరెవరితో ఏ విధమైన సంబంధం ఉందో తెలియజేశారు. ఎవరైనా ఇంటరాగేషన్ జరిగే సందర్భంలో, ఆ కనక్షన్‌లో ఇంకొకరికి సంబంధం ఉందన్నప్పుడు అతన్ని కూడా పట్టుకు వచ్చి విచారణ చేయాల్సి ఉంటుంది.

(అంతరాయం)

మీరు పూర్తి గా అర్థం చేస్తుకొన్న తరువాత.... వీరందరికి అర్థమైంది. మీరు కూడా ప్రభుత్వంలో ఉండి సమాధానాలు చెప్పారు. వాటిని గుర్తు చేసుకోండి. ఎక్కడో దొంగతనం జరిగింది అనుకొంటే, పోలీసులు దొంగని పట్టుకు వచ్చినప్పుడు ఆ దొంగతోబాటు దొంగతనానికి సహకరించారని అతను చెప్పిన ఇతరుల కూడా పట్టుకు రావాలి కదా.

శ్రీ పి. కేశవ్ : తీసుకొని వారిని వదిలేశారు.

(అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డి : ఏమీ వదల్లేదు. ఎవరినీ వదిలిపెట్టదలచుకోలేదు. వీళ్లని వాళ్లని అందర్నీ పెడతాము. నా సమాధానాన్ని పూర్తి చేయనీయండి. మద్దులేటిని తీసుకువచ్చి విచారించినప్పుడు అతను చెప్పాడు. నేను సంతకం పెట్టాను. పైన పేర్లు వారు వ్రాసుకొంటామని నన్ను కాస్త బుజ్జగించారు, రిక్వెస్ట్ చేశారు. లేదా వివిధ రకాలుగా నన్ను.... ....

శ్రీ పి. కేశవ్ ; ప్రలోభపెట్టారు.

శ్రీ కె. జానారెడ్డి : నేను ఆరోపణ చేయదలచుకోలేదు. మొత్తానికి వారు తీసుకొన్నారు. ఆ పేర్లు నేను వ్రాయలేదు. సంతకాలు మాత్రమే పెట్టాను. సంతకాలు పెట్టడం ప్రైమా ఫేసి తప్పు కాబట్టి అడ్మినిస్ట్రేషన్ వెంటనే అతన్ని సస్పెండ్ చేసింది. అతను చెప్పిన రిపోర్టు తప్పా, ఒప్పా అని తేల్చడానికి 15 రోజులు ఆగాల్సి వచ్చింది. అందుచేత విలేఖరులపై కేసు పెట్టాలంటే అదే రోజు పెట్టే వారం. ఆ విధంగా లే దు. వారిపైన దురుద్దేశ్యం లేదు. కానీ అది వాస్తవమా, కాదా తెలుసుకోడానికి అనేక కోణాల్లో పరిశీలించడం జరిగింది. ఆ తరువాత ఇతను చెప్పింది కరక్టా కాదా అనడానికి అనేక ఆధారాలు తీసుకోవడం జరిగింది. 5 గంటలకు టెలిఫోన్ చేసి, ఈ విలేఖరులు ఒకసారి మద్దులేటిని కాంటాక్ట్ చేయడం, 8 గంటలకు వర్క్ ఇన్స్పెక్టర్ని కాంటాక్ట్ చేయడం, పది గంటలకు ఇంకో ఆయనను కాంటాక్ట్ చేయడం , ఆ విధంగా సెల్ఫోన్లో కాల్ డయల్డ్ నెంబర్స్ అన్నీ తీసుకొంటే వీరు చెప్పిన ప్రకారం, మద్దులేటి చెప్పిన ప్రకారం, వారు కాంటాక్ట్ చేసినట్లు రుజువైంది. రుజువైనది కాబట్టి వీరు డబ్బు అడిగే ఉంటారనే సంబంధంతో కేసు ఇన్వెస్టిగేషన్ యొక్క మెథడ్స్ని మీరు ఒకసారి ఆలోచన చేయండి. అయినపప్పటికి, అనేక కోణాల దృష్ట్యా ఇతను నిర్ధారణ అయిన తరువాత కేసు పెట్టడం జరిగింది. కేసు పెట్టిన తరువాత మీరంతా చూపిస్తున్న ఉదారత్వంతో ఇక్కడే ఉన్న శాసనసభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారితో సహా నాదగ్గరకు వచ్చి రిప్రజంటేషన్ వచ్చింది, మీరందరూ వారికి సహాయ పడాలని అన్నారు. సహాయపడడానికి ప్రభుత్వం తయారుగా ఉంది. ఆ రోజే 5 నిమిషాల్లో మీరు బెయిల్ పిటీషన్ ఫైల్ చేయండి. ఆ తరువాత ఒకవేళ క్రింద ఆఫీసర్స్ తప్పు చేసి ఉంటే కేసులన్నీ రెడ్యూస్ చేస్తాము. యింక్వైరీ చేసి విత్డ్రా చేసుకొంటాము. కాని గంటలో మీరు బెయిల్ పిటీషన్ వేయండి, రెండు గంటల్లో మేము బెయిల్ వచ్చేట్లు మేము సహకరిస్తామని చెప్పి......

శ్రీ పి. కేశవ్ : సెలవు రోజుల్ని చూసి మీరు అరెస్ట్ చేశారు.

శ్రీ కె. జానారెడ్డి : సెలవులని చెపుతున్నారు. వారందరికి తెలుసు, సెలవు రోజున కూడా జడ్జిగారి ఇంటికి వెళ్లి బెయిల్ తీసుకు వచ్చిన ఉదంతాలు చాలా ఉన్నాయి. కావ్ల నోముల నర్శింహయ్య గార్ని అడగండి. ఇంకా నేనే స్వయంగా చెప్పాను. జడ్జి ఇంటికి వెళ్లండి, బెయిల్ పిటీషన్ ఇవ్వండి. మా పి.పి.ఓ. ని పంపించి అపోజ్ చేయకుండా వారికి పండుగ రోజు ఇంటికి తీసుకువస్తాము. ఎంక్వైరీ చేసిన తరువాత, అన్యాయం అయితే, మా ఆఫీసర్స్పై యాక్షన్ తీసుకొంటాము. న్యాయమైతే వారికి ఏవిధంగా సహాయం చేయాలో, న్యాయం చేయాలో చేస్తామని అన్ని పార్టీల వారికి చెప్పాము. సి.పి.ఐ. వారికి చెప్పాను, పయ్యావుల కేశవ్ గార్కి చెప్పాను. అయినా, వారు బెయిల్ పిటీషన్ పెట్టలేదని మా ఆఫీసర్ నాకు ఫోన్ చేస్తే నేను కేశవ్ గార్కిఫోన్ చేసి పిటీషన్ పెట్టడం లేదుట, తొందరగా పిటీషన్ పెట్టుకోండని చెప్పాను. ప్రభుత్వం చాలా కక్షగా ఉంటే ఈ పని ఎందుకు చేస్తుంది. అయినప్పటికి, ఈ విషయాన్ని ఇంకా నాలుగైదు రోజులు ఉంచాలనే ఉద్దేశ్యం లేదు. ఇంకో పర్టెనింగ్ పాయింట్ చెపుతాను. ఒక వేళ ఇటువంటి సమయంలో ప్రతిపక్షనాయకులు లేవనెత్తిన పాయింట్ని తప్పుగా కాదు, వాస్తవంగా సహకరించడానికి ప్రయత్నం చేయాలి. ఒక వేళ ఇంత తప్పు చేసిన మద్దులేటిని ఎందుకు అరెస్ట్ చేయలేదనే పాయింట్ని మీరు రెయిజ్ చేస్తే then it is correct. నేను కూడా ఇతన్ని అరెస్ట్ చేయాల్సిన అవసరం ఉందా, లేదా అని ఒకటికి రెండు సార్లు ఆలోచించాను. చేస్తే ఏ సెక్షన్ క్రింద వస్తుందనేది విషయాన్ని నేను యింక్వైరీ చేస్తున్నాను. ప్రైమా ఫేసిగా అడ్మినిస్ట్రేటివ్ మెజర్స్ క్రింద అతన్ని సస్పెండ్ చేశాము. కానీ, అత

ను ఆ విధంగా సంతకం పెట్టిన విషయాన్ని క్రిమినల్‌గా ఏ సెక్షన్ క్రింద వస్తుందో, విచారణ చేసి అతన్ని కూడా అరెస్ట్ చేయడానికి ప్రభుత్వం వెనుదీయదని మనవి చేస్తున్నాను. ఆఖరుగా నేను చెప్పేదేమంటే, జర్నలిస్ట్‌లుగా స్వేచ్ఛ న్యాయం కోసం ఉండాలి. పార్టీలను, వారి వారి నాయకులకు నేను అభ్యర్థిస్తున్నాను, ఒకవేళ కొంతమంది పైన, వారి ప్రిస్టేజీ టార్నిష్ అయ్యేట్లు, ప్రభుత్వాన్ని ఛాలెంజ్ చేసే విధంగా, కొంత మంది పేర్లు వ్రాసి, చిత్రీకరణ చేసి పత్రికల్లో వస్తుంటే మన ప్రజాస్వామ్యంలో ఈ పార్టీలకు గౌరవమేనా. ఈ వ్యక్తులకు గౌరవమేనా. జర్నలిజం యొక్క గౌరవం, జర్నలిజం కాపాడుకోవాలి, పార్టీల గౌరవం పార్టీలు కాపాడుకోవాలి. పార్టీల నాయకుల గౌరవం కూడా మనందరం పరస్పరం కాపాడుకోడానికి, లోపం జరిగితే తప్పుని గుర్తించి వారిని శిక్షించడానికి ప్రయత్నం చేయాలి. ఈ విషయంలో యదార్థాలను గమనంలో తీసుకొని మీరు ఆచరించాల్సిన అవసరం ఉంది. ఇది మొత్తం ప్రజాస్వామ్య గౌరవాన్ని, పార్టీల గౌరవాన్ని, నాయకుల గౌరవాన్ని, ప్రభుత్వ గౌరవాన్ని కాపడడం తోబాటు లోపాలు జరిగిన ప్రతివారికి తప్పనిసరిగా కఠినంగా శిక్షించడానికి ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. మీరిచ్చిన సూచనలను నేను దృష్టిలో పెట్టుకోవడమే కాదు, రేపు యింక్వైరీ రిపోర్టు వచ్చిన తరువాత తగిన విధంగా వారికి న్యాయం చేయడంలో, తగిన విధంగా శిక్షలు విధించడంలో గానీ ప్రభుత్వం వెనక్కిపోదు. అయినా మీరు ఇచ్చిన సూచనలు దృష్టిలోపెట్టుకొని, ఎంతవరకు ప్రభుత్వం నిర్ణయించాలో నిర్ణయిస్తుందని తెలియజేస్తున్నాను.

మేడం డెప్యూటీ స్పీకర్ః నర్సింహయ్యగారు.....

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, మళ్లీ మీరు అందరికి అవకాశం ఇచ్చేటట్లైతే ఈ అంశాన్ని రేపటికి వాయిదా వేయండి. మాకేమీ అభ్యంతరం లేదు. ఎంతసేపైనా చర్చిద్దాం. మళ్లీ ఒక రౌండ్ అందరితో మాట్లాడించేటట్లైతే రేపు చర్చించుకొందాం.

(అంతరాయం)

మ. 2.00

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్.

( అంతరాయం)

( ప్రతిపక్ష సభ్యులు లేచి క్లారిఫికేషన్సుకు అవకాశం ఇవ్వాలని, లేదా మరుసటి రోజుకి వాయిదా వేయాలని గట్టిగా అభ్యర్థించారు. )

MADAM DY.SPEAKER : Now the House is adjourned to meet again at 8-30 am on 14-11-2007.

The House then adjourned at 2.02 PM. to meet again at 8.30 A.M. on Wednesday, the 14th November, 2007)